Dwaraka

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

సంపుటి11 | సంచిక 79

శుక్రవారం | 12 జనవరి 2018 | హైదరాబాద్

| పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం: శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, పుష్య మాసం, బహుళ పక్ష తిథి : ఏకాదశి రా.11.08, విశాఖ ఉ.9.57, వర్జ్యం సా.4.00 నుంచి 5.44 వరకు, రాహుకాలం: ఉ.10.30 నుంచి 2.00 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు, తిరిగి మ.12.24 నుంచి 1.12 వరకు, సూర్యోదయం : ఉ.6.53 గం; సూర్యాస్తమయం: సా. 5.56 గం.

పారిశ్రామికవేత్తలకు బోనాంజా

జిల్లాల్లో పరిశ్రమలు పెడితే ప్రత్యేక రాయితీలు

- ప్రవాసులు పెట్టుబడులు పెట్టండీ అంటూ పిలుపు
- వరంగల్‌ను టూరిజం హబ్‌గా మారుస్తాం
- రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్‌ఎల్‌బీసీ) సమీక్ష
- ఖాయిలాపడ్డ పరిశ్రమల పునరుద్ధరణకు రుణాలు ఇవ్వండి
- ముద్రా రుణాల టార్గెట్‌ను అధిగమించండీ
- వరంగల్ విజన్ డాక్యుమెంట్ - 2028ను ఆవిష్కరణ
- రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో మంత్రి కేటీఆర్ పిలుపు



రాష్ట్రంలో చిన్న తరహాపరిశ్రమలకు ఊతం ఇవ్వాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణ జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని పరిశ్రమలు, ఐటి, మున్సిపల్‌శాఖ మంత్రి కె తారక రామారావు తెలిపారు. బంగారు తెలంగాణ సాధనలో వరంగల్‌ని టూరిజం హబ్‌గా చేస్తామన్నారు. నిట్ లాంటి పెద్ద విద్యా సంస్థలు వరంగల్ ఉన్నాయని అక్కడ ఏర్పాటు చేయబోయే కాకతీయ టెక్స్‌టైల్ పార్క్ దేశంలోనే పెద్దదని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే వరంగల్ లో కొన్ని ఐటీ కంపెనీలు ఏర్పాటు చేశాయన్నారు.

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ప్రవాస భారతీయులు వరంగల్ లాంటి నగరంలో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల పునరుద్ధరణకు ముందుకు రావాలని బ్యాంకులను కోరారు. సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల సమస్యల పరిష్కారానికి లీడ్ బ్యాంకు అధ్వర్యంలో ప్రతి నెల జిల్లా కేంద్రాల్లో టౌన్ హాల్ సమావేశాలు నిర్వహించాలని కోరారు. ఏమ్ యస్ ఏఈ పరిశ్రమల పునరుద్దరణకు, రుణాల వసూలుకు రెక్టిఫికేషణ్, రిస్ట్రక్చరింగ్, రికవరీ అనే త్రీ అర్ (త్రీ ఆర్) సూత్రాన్ని పాటించాలన్నారు. సూక్ష్మ , చిన్న తరహా పరిశ్రమలను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం వినూత్నమైన కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇండస్ట్రీ హెల్త్ క్లినిక్ కంపెనీలో బ్యాంకర్లు పెట్టుబడులు పెట్టి భాగస్వాములు కావాలని మ ంత్రి కోరారు. రాష్ట్రంలోని నేతన్నలకు ముద్రాలోన్లలో అవకాశం కల్పించి రుణాలివ్వాలని మంత్రి సమావేశంలో కోరారు. రుణాల మంజూరులో మహిళా పెట్టుబడిదారులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హైదారాబాద్ కోఠిలోని ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయంలో వివిధ బ్యాంకర్లు, సూక్ష్మ, చిన్న పరిశ్రమల ప్రతినిధులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు సమావేశంలో పాలొన్నారు. సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల సమస్యల పరిష్కారానికి లీడ్ భ్యాంకు అధ్యర్యంలో ప్రతి నెల జిల్లా కేంద్రాల్లో టౌన్ హాల్ సమావేశాలు ఎర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశాల ద్వారా పరిశ్రమల సమస్యలు తెలుసుకోవడం, ప్రభుత్వ పరమైన మరియు బ్యాంకుల పరమైన విషయాల్లో సహకారం అందిస్తామన్నారు. జిల్లా పారిశ్రామిక కేంద్రాలు (డియిసీ)లతో మిగతా 6లో



గురువారం నాడు తిరుమల శ్రీవారి ఆలయంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు

ఇండియన్స్‌కు ఊరట

గ్రీన్ కార్డులను ఏటా 45 శాతం పెంచే ప్రతిపాదన

- గ్రీన్ కార్డుల విషయంలో మరో చట్టం
- భారతీయ ఐటీ నిపుణులకు ఊరట
- అమెరికా ప్రతినిధుల సభలో కొత్త బిల్లు
- గ్రీన్ కార్డుల జారీ సంఖ్య పెంపు
- ప్రతిభ గల నిపుణుల రాకను 2.6 లక్షలకే పరిమితం చేయాలి
- ప్రస్తుతం ఇది ఏటా 10.05 లక్షలుగా ఉంది
- బిల్లు ఆమోదం పొంది

చట్టరూపం దాలిస్తే భారతీయులకు లబ్ధి



వాషింగ్టన్ : అమెరికాలో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్న భారతీయ ఐటీ నిపుణులకు ఊరట కలిగించే ప్రకటన వెలువడనుంది. ప్రతిభ ఆధారిత వలస విధానాన్ని ప్రోత్సహిస్తూ సంవత్సరానికి 45 శాతం గ్రీన్ కార్డులను ఇచ్చేలా అమెరికా ప్రతినిధుల సభలో ఓ చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఒకవేళ ఈ చట్టం అమలులోకి వస్తే గ్రీన్ కార్డుల సంఖ్య ప్రస్తుత సంవత్సరానికి 1,20,000 నుంచి 1,75,000 మిగతా 6లో

మొదలైన కోడి హడావుడీ

సిద్ధమైన బరులు - బిజీగా నేతలు



- పిఠాపురంలో పందేలను ప్రారంభించిన ఎంపి తోట నరసింహం
- స్వయంగా పాల్గొన్న ఎమ్మెల్యే వర్మ
- ఉభయ గోదావరి జిల్లాల్లో పందేలకు కోళ్లు సిద్ధం
- భీమవరం, వెంప, నరసాపురం ప్రాంతాలకు చేరుతున్న పందెం రాయుళ్లు

3లో

తలాక్ చెబితే కఠిన శిక్ష



ఆర్డినెన్స్ తేనున్న కేంద్ర ప్రభుత్వం

- ట్రిపుల్ తలాక్ ను నేరంగా పరిగణిస్తూ ఆర్డినెన్స్
- రాజ్యసభలో గట్టెక్కని బిల్లు
- సంయుక్త పార్లమెంటు సమావేశం నిర్వహించే అంశం పరిశీలన
- నేరంగా పరిగణించడాన్ని వ్యతిరేకిస్తున్న కొన్ని పార్టీలు, వర్గాలు

6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

హైదరాబాద్‌లో డబ్ల్యూసీఐటీ సదస్సు

- ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు సదస్సు
- సదస్సులో పాల్గొననున్న 2500 మంది విదేశీ ప్రతినిధులు
- సదస్సు నిర్వహణపై మంత్రి కేటీఆర్ సమీక్ష



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: హైదరాబాద్ మహానగరం వేదికగా ప్రతిష్ఠాత్మక డబ్ల్యూసీఐటీ(వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) సదస్సు జరగనుంది. ఫిబ్రవరి 19 నుంచి 21వ తేదీ వరకు సదస్సు నిర్వహణ. సదస్సుకు 2500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. కెనడా, యూఎస్‌ఏ, మెక్సికో, బ్రెజిల్, నైజీరియా, సౌతాఫ్రికా, తైవాన్, ఆర్మేనియా తదితర దేశాల నుంచి 500 మంది ప్రతినిధులు హాజరౌతారు. నాస్కామ్, డబ్ల్యూఐటీఎస్‌ఏ ప్రతినిధులతో రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ గురువారం నాడు సమావేశమయ్యారు. భేటీ అనంతరం కేటీఆర్ స్పందిస్తూ.. డబ్ల్యూసీఐటీ సదస్సు కోసం హైదరాబాద్‌ను ఎంపిక చేయడం గర్వకారణమన్నారు. టెక్ సమ్మిట్‌కు హైదరాబాద్‌ను ఎంపిక చేసినందుకు నాస్కామ్‌కు అదేవిధంగా డబ్ల్యూఐటీఎస్‌ఏకు కృతజ్ఞతలు తెలిపారు. ఐటీ రంగంలో హైదరాబాద్‌కు అంతర్జాతీయంగా ప్రముఖస్థానం ఉందని చెప్పారు. సదస్సుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు.. డబ్ల్యూసీఐటీ సదస్సుకు ప్రధానిని ఆహ్వానిస్తమని తెలిపారు. డబ్ల్యూసీఐటీని హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నందుకు తెలంగాణ ప్రభుత్వానికి నాస్కామ్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చంద్రశేఖర్ తెలిపారు. డబ్ల్యూసీఐటీ సదస్సు ఐటీలో ఒలింపిక్స్ లాంటిదన్నారు. డబ్ల్యూసీఐటీతో పాటు నాస్కామ్ లీడర్‌షిప్ అవార్డు కూడా నిర్వహిస్తమని ఆయన వెల్లడించారు. విస్సా ఛైర్‌పర్సన్ ఇవాంగ్ ఛూ స్పందిస్తూ డబ్ల్యూసీఐటీ సదస్సుకు హైదరాబాద్ వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. వరల్డ్ కాంగ్రెస్ ఐటీ సదస్సు వేదికగా ప్రపంచంలోని ప్రముఖ ఐటీ నిపుణులను, ప్రముఖ లీడర్లను ఒకే చోట చేరుస్తున్నమన్నారు.

'పవర్' వార్



- పాలక, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం
- విద్యుత్‌పై నేడు బహిరంగ చర్చ?!
- ఎక్కడైనా చర్చకు సిద్ధమన్న రేవంత్
- ఉత్తమ్, జానాలతో చర్చకు రె'ఢీ' అంటున్న సుమన్
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్
- విద్యుత్‌పై అసెంబ్లీలో సమగ్ర చర్చకు సిద్ధం
- విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : నిరంతర విద్యుత్ సరఫరా, విద్యుత్ కొనుగోళ్లు, ఒప్పందాలపై అధికార టీఆంఎస్, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌పార్టీనేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కాంగ్రెస్, టీఆర్ఎస్ నేతలు పరస్పరం సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటు న్నారు. శుక్రవారం మధ్యాహ్నం చర్చకు తాము సిద్ధమని వేదిక ఎక్కడో నిర్ణయించాలంటూ ఒకరికి మరొకరు సూచించుకున్నారు. కాంగ్రెస్‌పార్టీ తరుపున విద్యుత్ చర్చలో తాను ఎమ్మెల్యే సంపత్‌కుమార్, టీ–పీసీసీ ప్రధా న కార్యదర్శి దాసోజు శ్రవణ్ పాల్గొంటామని రేవంత్ చెప్పారు. ప్రగతి భవన్ అయిన మరెక్కడైనా చర్చకు తాము సిద్ధమేనని ఆయన ప్రకటించారు. అయితే మిగతా 6లో

అంతే ఇంతే!



కరవు, చంద్రబాబు కవలలు

ప్రజా సంకల్ప యాత్రలో జగన్ ధ్వజం

- బాబు వచ్చేసరికి రాష్ట్రంలో అన్ని కరవు మండలాలే
- కరవుతో రాయలసీమ అల్లాడుతోంది
- బాబేయే దళారి అవతారం ఎత్తి రైతులను అమ్మేస్తున్నాడు
- రైతులతో జగన్ ముఖాముఖీ
- టీడీపీ పాలనపై విమర్శలు
- ప్రభుత్వ షుగర్ ఫ్యాక్టరీలు లేకే చెరకు రైతులు రోడ్డున్న పడుతున్నారు
- వై.ఎస్. షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తే బాబు వచ్చి అన్నీ మూసేస్తున్నారు





(చిత్తూరు నుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : చంద్రబాబు, కరువు కవల పిల్లలు అని, చంద్రబాబు సీఎం కావడంతో ఆయనతోపాటు కరువు కూడా వచ్చిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు నాలుగేళ్ల పాలనలో రైతులు పూర్తిగా మోసపోయారని, చంద్రబాబే దళారిగా మారి రైతులను అమ్మేస్తున్నారని అన్నారు. చంద్రబాబు పాలనలో ఏ ఒక్క పంటకు కూడా గిట్టుబాటు ధర రాలేదని, రైతులు బాబు పాలనలో తీవ్ర అవస్థలు పడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లా నెమళ్లగుంటపల్లిలో గురువారం వైఎస్ జగన్ రైతులతో ముఖాముఖి నిర్వహించారు. దేవుడి దయతో రేప్పొద్దున మనందరి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు మేలు చేయడానికి ప్రత్యేక పథకాలు అమలు చేస్తామని, ప్రతి ఒక్క రైతు కుటుంబంలోనూ ఆనందాన్ని నింపుతామని వైఎస్ జగన్ తెలిపారు. మన పాలనలో అనుసరించాల్సిన విధానాలపై సూచనలు, సలహాలు ఇవ్వాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ క్లుప్తంగా ప్రసంగించారు. ఆయన ఏమన్నారంటే. "చంద్రబాబు పాలనలో రైతులు పూర్తిగా మోసపోయారు, ఎన్నికల్లో గెలువడం కోసం ఇదే మనిషి ఏం చెప్పారు, బ్యాంకుల్లో బంగారం ఇంటికి రావాలంటే బాబు సీఎం కావాలి, రూ87వేల వ్యవసాయ రుణాలు పూర్తిగా బేషరతుగా మాఫీ కావాలంటే బాబు సీఎం కావాలి, నాలుగేళ్ల మిగతా 6లో

Dwaraka

సూర్య

హైదరాబాద్
శుక్రవారం
12 జనవరి 2018

కాంగ్రెస్‌లోకి నాగం ?

- కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరం
- రాష్ట్ర పార్టీ తీరుపై తన అనుచరులకు అసంతృప్తి ఉందని స్పష్టీకరణ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: బీజేపీ కీలక నేత నాగం జనార్ధన్ రెడ్డి పార్టీ మారనున్నారని ఇటీవల పుకార్లు షికార్లు చేశాయి. గత కొన్ని రోజులుగా ఆ పార్టీ నిర్వహించే సభలు, సమావేశాలకు ఆయన దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పార్టీ మారనున్నరనే వార్తలు గుప్పు మన్నాయి. అలాగే ఆయన సన్నిహితుడు రేవంత్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరడం, రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణల నేపథ్యంలో నాగం కూడా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటారని రాజకీయ వర్గాలు భావించాయి. ఎట్టకేలకు తనపై వస్తున్న వార్తలపై నాగం జనార్దన్ రెడ్డి గురువారం స్పందించారు. పార్టీ మారడంపై త్వరలో నిర్ణయం తీసుకుంటానని, ప్రస్తుతం తాను బీజేపీలోనే ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. ఉగాది అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని అన్నారు. కార్యకర్తల అభిప్రాయం ప్రకారం నడుకుంటానని నాగం పేర్కొన్నారు. రాష్ట్ర బీజేపీ నాయకత్వం తీరుపై తన అనుచరులు, కార్యకర్తలు నిరుత్సాహంగా ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల వాగ్దానాలను కేసీఆర్ అమలు చేయాలేదని నాగం మండిపడ్డారు. ప్రపంచంలోనే అతిపెద్ద అవినీతి కుటుంబం కేసీఆర్‌దేనని ఆయన విమర్శించారు. సకాలంలో పంచాయితీ ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. కాగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని 30 ఏళ్ల పాటు ఏకఛత్రాధిపత్యంగా ఏలిన నాగం జనార్దన్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనని అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. ఆయన ప్రస్తుతం బీజేపీలో కీలకనేతగా ఉన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో ఆయన దిగుతారన్న ప్రచారం జోరందుకుంది. కాంగ్రెస్‌లో తాను చేరుతున్నట్లు వస్తున్న వార్తలను నాగం ఖండిస్తు వస్తున్న విషయం తెలిసిందే. అయితే నాగం తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇక అధికార టీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరుగుతున్న నాగం, బీజేపీపైనా అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆయన కాంగ్రెస్‌లో చేరడం ఖాయమనే సంకేతాలను తెలియజేస్తోంది.

జన్మభూమి దేశానికే స్ఫూర్తిదాయకం

- ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకం
- ప్రతికూలత అధిగమించి సానుకూలత సాధించడం గొప్ప విజయం
- పది రోజుల్లో 60 లక్షల మంది భాగస్వామ్యం-ప్రజాస్వామ్య స్ఫూర్తికి పట్టం
- మెగా గ్రౌండింగ్ మేళా దేశానికే స్ఫూర్తిదాయకం
- టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : మన జన్మభూమి దేశంలోనే వినూత్న కార్యక్రమం,ఇతర రాష్ట్రాలకు గొప్ప నమూనా వంటిది. ఇంత పెద్దఎత్తున కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యం గతంలో మరే రాష్ట్రంలోనూ జరగలేదు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గురువారం తన నివాసం నుంచి 10వరోజు జన్మభూమి నిర్వహణపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పదిరోజుల్లో చాలా నేర్చుకున్నామని, నేర్చుకున్నదంతా డాక్యుమెంటేషన్ పక్కాగా చేయాలని,ఈ సమాచారం భవిష్యత్‌కు మార్గదర్శకం కావాలని ఆకాంక్షించారు. ఏవిధమైన గొడవలు లేకుండా ప్రశాంతంగా 5వ విడత జన్మభూమి జరగడం అభినందనీయం అన్నారు. ఈ స్ఫూర్తిని తరువాత స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికార యంత్రాంగానిదే అన్నారు. గతంలో అధికారులపై,ప్రజా ప్రతినిధులపై జనంలో ప్రతికూలత ఉండేది. గ్రామసభలలో వారిని కోప్పడితే ప్రజలనుంచి చప్పట్లు మార్మోగేవి. ఇప్పుడు అధికారులపై,ప్రజా ప్రతినిధులపై సానుకూలత వచ్చింది,ఇది విప్లవాత్మక మార్పు, ఈ స్ఫూర్తిని కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రతికూల ప్రచారానికి మొదట్లో వేగం ఎక్కువగా ఉంటుంది. సానుకూల ప్రచారం మొదట్లో నెమ్మదిగా ఉన్నా చివర్లో వేగం పుంజుకుంటుంది. ప్రతికూలతలను అధిగమించి సానుకూలత సాధించడం పెద్ద విజయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. జన్మభూమి గ్రామసభలలో 10రోజుల్లో 60లక్షల మంది పాల్గొనడం నిజంగా ప్రజావిజయం, ప్రజాస్వామ్య స్ఫూర్తికి దర్పణంగా ముఖ్యమంత్రి చంద్రబాబుగా పేర్కొన్నారు. ఈ 9రోజుల్లో రేషన్ కార్డులు 1,71,447 ఇచ్చాం, పెన్షన్లు 1,00,635 మందికి కొత్తగా ఇచ్చామని గుర్తుచేశారు. 15,725 వైద్యశిబిరాలలో 12లక్షల మందికి వైద్యచికిత్సలు అందించారని తెలిపారు. 23,991 పశు వైద్యశిబిరాలలో 13,72,000 పశువులకు చికిత్స జరిపారని చెప్పారు. హెల్త్ క్యాంపులు,వెటర్నరీ క్యాంపులు విజయవంతం కావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు విజయవంతం కావడంపట్ల హర్షం వ్యక్తంచేశారు. 9రోజుల్లో 9,92,000 అర్జీలు వచ్చాయని, వాటిలో 8,51,000 అప్ లోడ్ చేశారంటూ,3,06,000 ఫిర్యాదుదారులను గుర్తించినట్లుగా ప్రకటించారు. హౌసింగ్ పై 2,60,000,సివిల్ సప్లైస్ పై 1,98,000, రెవిన్యూపై 1,45,000, పెన్షన్ల గురించి 1,45,350 అర్జీలు వచ్చాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అన్ని ఫిర్యాదులు వేగంగా పరిష్కరించాలని,అర్హులు అందరికీ న్యాయం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 9వ రోజు ప్రజాభిప్రాయ సేకరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హెల్త్ క్యాంపులపై 60శాతం బాగుందని, పశువైద్య శిబిరాల గురించి 56శాతం సంతృప్తి చెందారని, సమస్యలపై అధికారుల స్పందన బాగుందని 71శాతం, సాధికారమిత్రలు పాల్గొన్నారని 68శాతం, జన్మభూమి గ్రామాభివృద్ధికి ఉపయోగంగా ఉందని 68శాతం అభిప్రాయబడ్డారు. 9వరోజు ఏజిల్లాలు ముందంజలో ఉన్నా యో,ఏవి వెనుకబడ్డాయో, ఏయే మండలాలు,గ్రామాలు ముందున్నాయో,ఏవి వెనుకబడ్డాయో వివరించారు. చంద్రన్న బీమాపై 71శాతం ప్రజల్లో సంతృప్తి ఉందని,పెన్షన్లపై 68శాతం సంతృప్తి చెందారని తెలిపారు. సమాజ వికాసంలో భాగస్వాములు కావడం శుభసూచకం. ఈ మేళాలో 2లక్షల అసెట్స్ పంపిణి చేస్తున్నారు, ఇది దేశంలోనే స్ఫూర్తిదాయకం. అందులో 1,74,400బ్యాంకింగ్ కాగా 37,694 నాన్ బ్యాంకింగ్ ఉన్నాయి. బ్యాంకులు ఇచ్చే రుణాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని, ఇచ్చే రుణాలతో స్వయం ఉపాధి పొందాలి, రీపేమెంట్ సక్రమంగా జరపాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఆర్ధికపరమైన ఫిర్యాదుల పరిష్కారానికి ఆయా శాఖల నుంచి నిధులు కన్వర్జన్స్ చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణకు పంచాయితీరాజ్ ద్వారా ట్రాక్టర్లు సమకూర్చడం అభినందనీయం అన్నారు. స్థానిక సంస్థల ప్రతినిధులు,జన్మభూమి కమిటీ సభ్యులు,సాధికార మిత్రలు కలిసి పనిచేయాలని సూచించారు. ప్రతినెలా గ్రామాభివృద్ధిపై సమావేశమై సమీక్ష జరపాలన్నారు.

అవార్డుల సభలను విజయవంతం చేయాలి

ఐదవ విడత జన్మభూమిలో విశిష్ట సేవలు అందించివారిని గుర్తించాలి, గౌరవించాలి, రేపు వారికి అవార్డులిచ్చి సత్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. బెస్ట్ విలేజి,బెస్ట్ వార్డ్,బెస్ట్ మండల్, బెస్ట్ మున్సిపాలిటీ, బెస్ట్ డిస్ట్రిక్ట్ అవార్డులతోపాటు బెస్ట్ సాధికారమిత్ర, బెస్ట్ నోడల్ ఆఫీసర్ అవార్డులు కూడా ఇవ్వాలని ఆదేశించారు. అవార్డులను కూడా ఆన్‌లైన్ లో ప్రకటించాలన్నారు. హాజరైన వారందరినీ ప్రభుత్వ అతిథులుగా చూడాలని, భోజనం పెట్టి పంపాలని కోరారు. ఏ గ్రామంలో ప్రజా భాగస్వామ్యం బాగాలేదు, అక్కడ జరిగిన అభివృద్ధి, సంక్షేమం ఎంత,భాగస్వామ్యం లేకపోవడానికి కారణం రాజకీయ నాయకత్వ లోపమా, అధికాన యంత్రాంగం లోపమా అనేది విశ్లేషించి నివేదిక అందించాలని కోరారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, సంక్షేమ శాఖ, రియల్ టైం గవర్నెన్స్, ప్రణాళికా శాఖ అధికారులు ఎస్ ఎస్ రావత్, అహ్మద్ బాబు, సంజయ్ గుప్తా, వివిధ జిల్లాల కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్‌పై చర్చకు 'సై'

ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : విద్యుత్‌పై బహిరంగ చర్చకు శుక్రవారం మధ్యాహ్నం ప్రగతి భవన్‌కు వస్తామని కాంగ్రెస్ నేత, కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి తెలిపారు. టీఆర్ఎస్ ఎంపీ బాల్క సుమన్ విసిరిన సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామని చెప్పారు. తనతోపాటు విద్యుత్ బహిరంగచర్చలో అలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, టీ–పీసీసీ ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవణ్‌లు చర్చలో పాల్గొంటారన్నారు. జగదీశ్వర్‌రెడ్డిని టీఆర్ఎస్, అధికారులే మంత్రిగా గుర్తించడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. బహిరంగ చర్చకు సవాల్ విసిరిందే టీఆర్ఎస్ అని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. అసెంబ్లీలో చర్చ అని మంత్రి పలాయనవాదం అందుకున్నారని ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ వచ్చాక ఒక్కటే ఒప్పందం చేసుకున్నారనేది పచ్చి అబద్ధమని చెబుతున్నారన్నారు. విద్యుత్ వెలుగుల వెనుక చీకటి కోణాలు ఉన్నాయని, విద్యుత్‌లో అవినీతిని నిరూపించడానికి తాము సిద్ధమని రేవంత్‌రెడ్డి మరోమారు సవాల్ చేశారు.

సర్పంచ్ పరోక్ష ఎన్నికలు సరికాదు : బీజేపీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీఆర్ఎస్ ప్రభుత్వం పరోక్ష ఎన్నికల ద్వారా సర్పంచ్‌ను ఎన్నుకోవాలని ఆలోచించడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని, ఇది ప్రజల తీర్పును వమ్ము చేసినట్లవుతుందని బీజేపీ నేత మామిడి అంజన్ కుమార్ విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నూతన పంచాయతీరాజ్ చట్టం రూపకల్పన కోసం మంత్రి జూపల్లి అధ్యక్షతన ఏర్పాటైన మంత్రివర్గం ఉపసంఘం చేసిన ప్రతిపాదనలు, ఆలోచనలు 73 రాజ్యాంగ వసరణ స్ఫూర్తిని దెబ్బతీసేవిధంగా ఉన్నాయని చెప్పారు. చట్టంలో ఉన్న 29 అంశాలను స్థానిక సంస్థలకు పూర్తిగా బదిలీ చేసే బదులు చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి పూనుకున్నట్లు అర్ధమవుందన్నారు. పరోక్ష ఎన్నికల ద్వారా సర్పంచ్‌ను ఎన్నుకోవాలనుకోవడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని, దీంతో గ్రామాలల్లో కిడ్నాప్‌లు, క్యాంపు రాజకీయాలకు తెరలేపినట్లే అవుతుందన్నారు. ఒక వైపు ఎన్నికల ఖర్చును తగ్గించాలని ప్రతిపాదిస్తూనే మరోవైపు పరోక్ష ఎన్నికల ఆలోచన చేయడం దురాలోచనే అవుతుందని అంజన్ కుమార్ అన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయండి

ఏపీ ఐటి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి లోకేశ్



అనంతపురం, సూర్య ప్రత్యేక ప్రతినిధి: జిల్లా పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా అధికారులతో సమీక్షా సమావేశాన్ని మంత్రి నారా లోకేష్ నిర్వహించారు. రోడ్లు,తాగునీటి సమస్య పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలు,చేపడుతున్న పనులు,పెండింగ్ లో ఉన్న పనులపై చర్చ జరిగింది. ఓవర్ హెడ్ ట్యాంక్స్ మరమ్మత్తులు కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాను తక్షణమే పనులు పూర్తి చేయాలని, ఎన్టీఆర్ సుజల కార్యక్రమంలో భాగంగా హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో నిర్మించాల్సిన ఎన్టీఆర్ సుజల క్లస్టర్ల పనులు వేగవంతం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులు తక్షణమే పూర్తి చేయాలని, ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపడుతున్న పనుల్లో అన్ని నియోజకవర్గాలను సమానంగా అభివృద్ధి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా పనితీరు బాగోలేని నియోజకవర్గాల పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని లోకేష్ సూచించారు. జిల్లాలో లక్ష పంట కుంటలు తవ్వే టార్గెట్ పూర్తి చెయ్యాలన్నారు. వెర్మి కంపోస్ట్ కేంద్రాల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి ఇంటికి ఆర్‌ఎఫ్‌ఐడి కార్డ్ ఏర్పాటు ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా చెత్త సేకరించాలని, జనన ధ్రువ పత్రం దగ్గర నుండి మరణ ధ్రువ పత్రం వరకూ అన్ని రకాల సర్టిఫికెట్లు గ్రామ స్థాయిలో ఇవ్వాలని, 2019 లోపు మిగిలి ఉన్న సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం అప్పుడే ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం చేయాలని, జిల్లాలో పంచాయతీ భవనాలు లేని గ్రామాలకు 2018 డిసెంబర్ నాటికి పంచాయతీ భవనాలు నిర్మించాలన్నారు. అధికారులకు ఎలాంటి సమస్యలు ఉన్నా, ఇందుకు కావాల్సిన సహకారం అందిస్తానని, అధికారులు కష్టపడి పనిచేస్తున్నారని ప్రశంసించారు. 2019 లోపు గ్రామాల్లో మౌలిక వసతులు అన్ని కల్పించాలని, దానికి అధికారుల సహకారం మరింతగా కావాలని మంత్రి నారా లోకేష్ కోరారు.

భవిష్యత్తు టీడీపీదే

- మన పార్టీ మద్దతు లేకుండా ఏ పార్టీ గెలవదు
- నాడు 2 ఎంపీ సీట్లకే పరిమితమైన బీజేపీ డీలా పడితే
- నేడు అధికారంలోకి వచ్చేది కాదు
- నేతలు పార్టీ మారితే జరిగే నష్టమేమీ లేదు
- గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి
- ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో జరిగిన శిక్షణ తరగతులలో ఎమ్మెల్యే సండ్ర, పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల



హైదరాబాద్, మేజర్‌న్యూస్: స్వర్గీయ ఎన్టీఆర్ పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి అన్ని పార్టీలకు మార్గదర్శకం అయ్యారని టీటీడీపీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. గురువారం ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో పార్టీని నడిపించేది మీరేనని చెప్పారు. గ్రామ శాఖను యాక్టివ్ చేసుకొని పల్లె పల్లెకు తెలుగుదేశం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేయాలని సూచించారు. రెండు దేశంలో రెండు స్థానాలలో ఉన్న బీజేపీ ఆనాడు డీలాపడి ఉంటే ఈ రోజు అధికారంలోకి వచ్చి ఉండేది కాదని తెలిపారు. రాబోయే రోజుల్లో మన మద్దతు లేనిదే ఏ పార్టీ గెలువలేదని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో జరుగుతున్న ఎంపిటీసీ ఎన్నికలలో టీఆర్ఎస్ పార్టీ ఓడిపోతామనే భయంతోనే మన పార్టీ అభ్యర్థిని తుమ్మల నాగేశ్వరరావు కిడ్నాప్ చేయించారని ఆయన ఆరోపించారు. నాయకులు పోయినా.. కార్యకర్తలు మారలేదని, ప్రజల నుంచి నాయకుడు తయారు కావాలని తెలిపారు. కేసీఆర్ ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రకటనలు ఇస్తున్నారని, ప్రజా వ్యతిరేకతపై పోరాటం చేయాలని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి వచ్చే ఎన్నికల నాటికి శిక్షణ తరగతుల ద్వారా కొన్ని వేల మందిని తయారు చేసుకోవాలన్నారు. సరైన సమయంలో ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని సండ్ర తెలిపారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణ తరగతులలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో చర్చ జరిపి, పార్టీ పటిష్టతకు దొహదపడాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో 3500మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. మెదక్ జిల్లాలోనే ఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, కేసీఆర్ ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. టీఆర్ఎస్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు కావడం లేదని కేజీ టు పీజీ విద్య, దళితులకు మూడెకరాల భూ పంపిణి, డబుల్ బెడ్ రూం ఇళ్లు వంటి పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తోందని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లయ్య యాదవ్, బుచ్చిలింగం, నరోత్తం, రాజునాయక్, బిఎన్.రెడ్డి, రవీంద్రాచారి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన గెజిటెడ్ ఉద్యోగులు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబును గురువారం గెజిటెడ్ అధికారుల సంఘ నేతలు కలిశారు. గెజిటెడ్ అధికారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. జిల్లాకో గెజిటెడ్ భవనాన్ని నిర్మించాలని ముఖ్యమంత్రిని అధికారులు కోరారు. ఏప్రిల్‌లో నిర్వహించే గెజిటెడ్ అధికారుల సంఘం మహా సభలకు రావాలని ఆహ్వానించారు. వీరితో పాటు వీఆర్ఏల సంఘం ప్రతినిధులు కూడా ముఖ్యమంత్రిని కలిశారు. తమకు ప్రస్తుతం 6 వేలుగా ఉన్న జీతాన్ని 10,500కు పెంచాలని వినతిపత్రం సమర్పించారు.

రేవంత్ కాదు ... ఉత్తమ్, జానాలతో చర్చకు రె'ఢీ'

ఎంపీ బాల్కసుమన్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: విద్యుత్‌పై బహిరంగ చర్చకు సీఎల్పీనేత జానారెడ్డి, టీ–పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వస్తారని తాము సవాల్ చేస్తే దానిపై వాళ్లిద్దరు స్పందించకపోగా, కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి స్పందించడం హాస్యాస్పదంగా ఉన్నదని పెద్దపల్లి ఎంపీ బాల్కసుమన్ అన్నారు. జానా, ఉత్తమ్‌లను కాదని రేవంత్ చర్చకు సిద్ధమంటూ ప్రెస్‌నోట్ రిలీజ్ చేయడం చూస్తుంటే, చీప్ పబ్లిసిటీ కోసం దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని స్పష్టమవుతుందన్నారు. విద్యుత్‌పై చర్చకు రేవంత్‌రెడ్డి కాదని, విశ్వసనీయత ఉన్న వ్యక్తులే రావాలంటూ సుమన్ మరోమారు సవాల్ విసిరారు. గురువారం ఆయన ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, భానుప్రసాద్‌లతో కలిసి విలేకర్లలతో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఎన్ని రోజులుంటడో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి తనకు తాను అతిగా ఊహించుకుంటున్నారని విమర్శించారు. జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చర్చకు వస్తే విద్యుత్ లెక్కలు సవివరంగా తెలిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు సుమన్ తెలిపారు. శాసనసభ్యత్వానికి రాజీనామా చేశానని చెప్పి, ఆ లేఖను స్పీకర్‌కు పంపని అబద్దాల కోరు రేవంత్ అని ఆరోపించారు. అలాంటి వ్యక్తి ఏ హోదా ఉందని చర్చకు వస్తారో చెప్పాలంటూ ప్రశ్నించారు. గాంధీభవన్ కాస్త గోబెల్స్ భవన్‌గా మారిందని బాల్క సుమన్ ఎద్దేవా చేశారు. . తెలంగాణ సర్కార్‌పై బురద చల్లేందుకు కాంగ్రెస్ నేతలు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నరని ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సోలార్ విద్యుత్‌పై కోమటిరెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడన్నారు. సోలార్ విద్యుత్‌కు కర్ణాటక కంటే తక్కువ ధరే చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ భానుప్రసాద్ మాట్లాడుతూ ప్రజల్లో అనుమానాలు రేపాలన్న కాంగ్రెస్ కుట్రలు పారవన్నారు. దేశంలో 2.80 పైసలకే విద్యుత్ అందుబాటులో ఉంటే ఎన్టీపీసీ రూ. 4కు ఎందుకు అమ్ముతున్నదన్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఉండదని, కాంగ్రెస్ నేతల మాటల్లో నిజముండదని విమర్శించారు.

ఏపీ నాలా బిల్లుకు గవర్నర్ ఆమోదం

హైదరాబాద్, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ నాలా బిల్లుకు గవర్నర్ నరసింహన్ ఎట్టకేలకు ఆమోదం తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందిన ఆయన ఆర్డినెన్స్‌కు ఆమోదముద్ర వేశారు. గతంలో ఈ బిల్లును తిప్పిపంపిన గవర్నర్ బుధవారం మరోసారి వెనక్కి పంపారు. గతంలో ఆర్డినెన్సు రూపంలో తెచ్చినప్పుడు లేవనెత్తిన అభ్యంతరాలనే గవర్నరు మరోమారు వ్యక్తం చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో ఈ బిల్లుపై ప్రభుత్వం గురువారం మరోసారి గవర్నర్‌కు వివరణ ఇచ్చింది. దీనిపై సంతృప్తి చెందిన ఆయన ఎట్టకేలకు నాలా బిల్లుకు ఆమోదముద్ర వేశారు. ఇటీవల ముగిసిన రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ఏపీ వ్యవసాయ భూమి (సాగేతర అవసరాలకు భూమి మళ్లింపు – నాలా) చట్టానికి సవరణలు చేస్తూ బిల్లును ఆమోదించారు.

18న ఎన్టీఆర్ అమరజ్యోతి ర్యాలీ



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈనెల 18న హైదరాబాద్‌లో 22వ ఎన్టీఆర్ అమరజ్యోతి ర్యాలీని నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, టీడీపీ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీపతి సతీష్ తెలిపారు. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ర్యాలీ ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు. 18వ తేదీ ఉదయం 9 గంటలకు బేగంపేట, రసూల్‌పురా చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద చంద్రబాబునాయుడు ర్యాలీని ప్రారంభిస్తారనీ, వివిధ ప్రాంతాలగుండా సాగి, ఎన్టీఆర్ ఘాట్‌కు చేరుతుందన్నారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎల్.రమణ, ఏపీ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణతోపాటు పార్టీ శ్రేణులు, ఎన్టీఆర్ అభిమాన సంఘాల ప్రతినిధులు హాజరవుతారన్నారు.

సర్పంచ్‌లకు అప్పిలేట్ 'ట్రిబ్యునల్'

- కలెక్టర్ల చర్యలపై ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు
- పంచాయతీ కార్యదర్శుల సరెండర్ అధికారం పంచాయితీకి
- చట్టాన్ని ఉల్లంఘించే పౌరులకు జరిమానా
- గ్రామాల పరిశుభ్రతకు పెద్దపీట
- రహదారులు, రోడ్లు ధ్వంసంచేస్తే సొమ్ము రికవరీ ఇక అంతా ఆన్‌లైనే
- పంచాయతీల్లో కంప్యూటర్ ఆపరేటర్ నియామకం
- నాలుగో రోజు కేబినెట్ సబ్ కమిటీ చర్చ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: సర్పంచ్‌లపై కలెక్టర్ తీసుకునే క్రమ శిక్షణ చర్యలపై అప్పిలేట్ అథారిటీగా ట్రిబ్యునల్‌కు వెళ్లేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందన్న దానిపై నూతన పంచాయతీరాజ్ చట్టంపై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ చర్చించింది. పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఎంసీఆర్ హెచ్ ఆర్డీలో గురువారం వరుసగా నాలుగో రోజూ సమావేశమైంది. ఈ సందర్భంగా చట్టంలో పొందుపర్చాలనుకుంటున్న పలు కీలక అంశాలపై చర్చించారు. ఇప్పటివరకు సర్పంచ్‌లపై తీసుకునే క్రమశిక్షణా చర్యలపై అప్పిలేట్ అథారిటీగా ప్రభుత్వం తరపున పంచాయతీరాజ్ శాఖ మంత్రే వ్యవహరిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ట్రిబ్యునల్ లాంటి వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా మరింత పారదర్శకంగా వ్యవహరించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సబ్ కమిటీ చైర్మన్ జూపల్లి కృష్ణారావు సూచించారు. అలాగే చట్టానికి లోబడి ప్రజలు ఎవరైనా వ్యవహరించకపోతే వారికి జరిమానా విధించే హక్కును కూడా సర్పంచ్ నేతృత్వంలోని పాలకవర్గానికి కల్పించడంపై చర్చించారు. రోడ్డుపై చెత్త వేయడం, ఇంట్లోని నీటిని వీధుల్లోకి వదలడం, రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం సహా 22 అంశాల్లో నిబంధనలు ఉల్లంఘించే వారికి పంచాయతీ పాలకవర్గమే జరిమానా విధించే విషయంపై చర్చించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అక్రమ నిర్మాణాల్లాంటివి చేపడితే వాటిని తొలిగించేందుకు అయ్యే ఖర్చును కూడా కారకుల నుండే వసూలు చేసే అంశాన్ని కూడా సబ్ కమిటీ పరిశీలిస్తోంది. ఇప్పటివరకు పంచాయతీల్లో ఆడిటింగ్ ప్రక్రియ కొంత ఆలస్యంగా జరుగుతున్నట్లు గుర్తించిన అధికారులు, దానిని సరిచేసేలా చట్టంలో మార్పులు చేయాలని భావిస్తున్నారు. ఇప్పటివరకు ఆర్ధిక సంవత్సరం పూర్తయిన 9 నెలలోపు ఆడిటింగ్ ప్రక్రియ ముగుస్తుంది. పంచాయతీల్లో జరుగుతున్న ఆడిటింగ్ ప్రక్రియకు సంబంధించి డైరెక్టర్ వెంకటేశ్వర్ రావుసబ్ కమిటీకి వివరించారు. దీనిలో చేపట్టాల్సిన మార్పులపై చర్చించిన సబ్ కమిటీ ఆడిటింగ్ ప్రక్రియ కాలపరిమితిని తగ్గించే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించింది. పంచాయతీల్లో జరుగుతున్న నిధుల వ్యయం, పన్నుల వసూళ్లు లాంటివన్నీ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలనే నిబంధనను చట్టంలో పొందుపర్చే అంశంపైనా సబ్ కమిటీ చర్చించింది. ఇందుకోసం ప్రతి గ్రామ పంచాయతీలోను ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించుకోవాలనే అభిప్రాయాన్ని సబ్ కమిటీ వ్యక్తం చేసింది. సరిగా పనిచేయని కార్యదర్శులను సరెండర్ చేసే అధికారాన్ని పాలకవర్గానికి కట్టబెట్టే దిశగానూ సమావేశంలో చర్చ జరిగింది. ఈ సమావేశంలో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డితో పాటు సీయం కార్యాలయ ముఖ్య కార్యదర్శి నర్సింగ్ రావు, అదనపు కార్యదర్శి స్మితా సబర్వాల్, అడిషనల్ అడ్వకేట్ జనరల్ రాంచంద్రరావు, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్రాజ్, కమిషనర్ నీతూ ప్రసాద్, న్యాయ శాఖ కార్యదర్శి నిరంన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు పిల్లలుంటే పోటీకి అనర్హత నిబంధన ఎత్తివేయాలి

ముగ్గురు పిల్లలుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులుగా పేర్కొంటూ 1995లో విధించిన నిబంధనను ఎత్తివేయాలని సబ్ కమిటీ చైర్మన్, మంత్రి జూపల్లి కృష్ణారావుకు తెలంగాణా గిరిజనాభివృద్ధి సంస్థ చైర్మన్ గాంధీనాయక్ వినతి పత్రం అందజేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలకు లేని నిబంధన స్థానిక సంస్థల్లో పనిచేసే వారికి మాత్రమే విధించడం సరికాదని, దీనిని కొత్త చట్టంలో ఎత్తివేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
12 జనవరి 2018

ఏప్రిల్‌లో ఇన్నోవేషన్ సమ్మిట్

- ఆకృతులన్నీ ఐకనిక్‌గా ఉండాల్సిందే
- నిర్ణీత సమయానికి సిద్ధం చేయాలి
- అమరావతిలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధానిలో ఏర్పాటు కానున్న అమృత విశ్వవిద్యాపీఠానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్లు, డిజైన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. దేశంలోని వివిధ ప్రదేశాల్లో 5 క్యాంప్‌స్‌లు కలిగిన ఈ విశ్వవిద్యాలయాన్ని అమరావతిలోని 200 ఎకరాల్లో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ విభాగాలతో నిర్మించనున్నారు. ఈ ఏడాది ఆగస్టులో అమరావతిలో తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నట్లు అమృత ప్రతినిధులు విజయవాడలోని సీఎంక్యాంపు కార్యాలయంలో సీఆర్‌డిఏపై నిర్వహించిన సమావేశంలో తెలిపారు. వచ్చే నెల మొదటి వారంలో జరపనున్న శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా చంద్రబాబును ఆహ్వానించారు. ఇదే సమావేశంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి, ఇండో-యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, బ్రహ్మకుమారిల యూనివర్సల్ పీస్ రిట్రిట్ సెంటర్ ప్రతినిధులు అమరావతిలో నిర్మించే తమ సంస్థల డిజైన్లను సీఎంకు చూపించారు. నిర్మాణాలు ఎప్పటికి పూర్తి చేసేదీ, కార్యకలాపాలు ఎప్పుడు మొదలుపెట్టేదీ సీఎంకు వివరించారు. అనంతరం అమరావతిలో నిర్మించనున్న కళాగ్రామంపై అధికారులు రూపొందించిన ప్రజెంటేషన్‌ను చంద్రబాబు తిలకించారు. ఎన్టీఆర్ కళావేదిక (మల్టీపర్పస్ ఆడిటోరియం), అమ్యూజ్‌మెంట్ పార్కులు, ఎగ్జిబిషన్ సెంటర్, వాటర్‌ఫ్రంట్ ఆకర్షణలు తదితరాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 2వ వారంలో అమరావతిలో నిర్వహించనున్న అర్బన్ ఇన్నోవేషన్ సమ్మిట్‌ను దిగ్విజయం చేసేందుకు చేపట్టిన చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో జరిగిన ఇలాంటి 90 సదస్సులను పరిశీలించి, వాటి నుంచి గ్రహించిన అంశాల ఆధారంగా ఈ చర్యలు తీసుకోబోతున్నట్టు తెలిపారు. అర్బన్ ప్లానింగ్, టెక్నాలజీపై ఆయా రంగాల్లో నిపుణులు, అనుభవజ్ఞులు తమ అభిప్రాయాలను కలబోసుకునేందుకు ఇది వేదికని చంద్రబాబు పేర్కొన్నారు. నిష్ణాతులు, విధాన నిర్ణేతలు, సృజనశీలురు, యువ ప్రతిభాశీలురు, గణనీయమైన విజయాలు సాధించిన వారిని సదస్సుకు ఆహ్వానించాలని సీఎం ఆదేశించారు.

మేడారం జాతరను ఘనంగా నిర్వహిద్దాం

- అందుకు తగ్గ ఏర్పాట్లు చేయండీ
- కుంబమేళా తరహాలో ఏర్పాట్లు
- ఈనెల 31 నుంచి పిబ్రవరి 3 వరకు జాతర
- జాతరపై సీఎస్ ఉన్నతస్థాయి సమీక్షా



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శేఖర్‌ప్రసాద్ సింగ్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో మేడారం జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి, సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ అర్విందే కుమార్, పర్యాటక,సాంస్కృతిక, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బి.వెంకటేశం, దేవాదాయశాఖ కమీషనర్ శివశంకర్, గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ క్రిస్టినా జడ్ చొంగ్తూ, నాగిరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. జనవరి 31 నుండి ఫిబ్రవరి 3 వరకు జరిగే సమ్మక్క, సారమ్మ జాతరను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం లభించేలా చూడాలని, కుంభమేళ తరహాలో ఏర్పాట్లు చేయాలని అన్నారు. అంతర్జాతీయ టీవీ ఛానెళ్లతో పాటు బ్లాగులు, సోషల్ మీడియాను వినియోగించాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ. పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలను రూపొందించాలని అన్నారు. విదేశీయాత్రికుల కోసం అత్యున్నత సదుపాయాలతో ప్రత్యేక నివాసాలను ఏర్పాటు చేయాలన్నారు. సాంస్కృతిక శాఖలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి, జాతర కార్యక్రమాలను పర్యవేక్షించాలని అన్నారు. గతంలో వరంగల్ కలెక్టరుగా పనిచేసిన కరుణను జాతర కోసం ప్రత్యేక అధికారిణిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ జాతరకు దేశంలోని అన్ని రాష్ట్రాల గిరిజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రులను, సెక్రటరీలను, గిరిజన పార్లమెంటు సభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానించాలని సి.యస్ ఆదేశించారు. జాతర కోసం వచ్చే వివిధ ముఖ్య అతిధులను తగు ప్రోటోకాల్ లో ఆహ్వానించాలని అన్నారు. మేడారంలో పారిశుధ్యానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ శాఖ ద్వారా తగు సిబ్బందిని నియమించాలని, సరిపడ అత్యాధునిక మరుగుదొడ్లను నిర్మించాలని ఆదేశించారు. సాంస్కృతిక దేవాదాయశాఖ అధికారులు జాతర ఏర్పాట్లపై ప్రత్యేకంగా శాఖలవారిగా సమావేశాలు నిర్వహించాలని అన్నారు. టూరిజం శాఖ ద్వారా ప్రత్యేక బ్రోచర్ ను విడుదల చేయాలని అన్నారు. జాతర కోసం హెలికాప్టర్ సేవలను కూడా యాత్రికులకు కల్పించాలన్నారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

ఇటలీలో తెలంగాణ వాసి మృతి

హైదరాబాద్,మేజర్‌న్యూస్(తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లాలోని ఘణపురం మండలం మానాజీపేట్ గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్ జయప్రకాశ్ ఇటలీలో అనుమానాస్పదరీతిలో మృతిచెందాడు. జయప్రకాశ్ ఇటలీలోని అప్రిలీయా పట్టణంలో గల ఐబీఎం సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. గడిచిన కొన్ని రోజులుగా అతడు ఆఫీసుకు వెళ్లలేదు. దీంతో అతని సహచర ఉద్యోగులు ఇంటికి వెళ్లి చూడగా జయప్రకాశ్ గదిలో విగత జీవిగా కనిపించాడు. కాగా మృతికి గల కారణం తెలియరాలేదు. మృతుడికి భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మృతిపై సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు అసలు ఏం జరిగిందో తెలపాల్సిందిగా కోరుతూ సుష్మాస్వరాజ్‌కు ట్విట్టర్ ద్వారా విన్నవించారు. అదేవిధంగా మృతదేహాన్ని స్వస్థలానికి త్వరగా పంపే ఏర్పాట్లు చేయాల్సిందిగా వేడుకున్నారు.

భారీగా డ్రగ్స్ పట్టివేత

రూ300కోట్లు ఉన్నట్లు అంచనా

సంగారెడ్డి,మేజర్‌న్యూస్: సంగారెడ్డి జిల్లాలోని మునిపల్లి మండలం కంకోల్ వద్ద అక్రమంగా తరలిస్తున్న మాదకద్రవ్యాలను అధికారులు పట్టుకున్నారు. నిందితులు కర్ణాటక నుంచి చెన్నైకి మాదక ద్రవ్యాలు తరలిస్తుండగా అధికారులు గుర్తించి పట్టుకున్నారు. మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్న డైరక్టరేట్ ఆఫ్ ఇంటలిజెన్స్ అధికారులు ముగ్గుర్ని అరెస్ట్ చేశారు.కాగా పోలీసులు స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ రూ300కోట్లు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

బండ్ల గణేష్‌పై అట్రాసిటీ కేసు నమోదు

- పౌల్ట్రీ కొని బ్యాంకుకు డబ్బులు చెల్లించని వైనం
- 70 రోజుల్లో మిత్తీతో సహా చెల్లిస్తానని ఒప్పందం
- బ్యాంకుకు డబ్బులు చెల్లించాలని అడిగితే కులం పేరుతో దూషణలు
- గణేశ్‌తోపాటు సోదరుడు దౌర్జన్యానికి సిద్ధం
- కౌన్సిలర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఇటీవల వరుస వివాదాలతో హల్‌చల్ చేస్తున్న టాలీవుడ్ నటుడు, నిర్మాత బండ్లగణేష్, అతని సోదరుడు శివబాబులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ కు చెందిన డాక్టర్ దిలీప్ చంద్రకు సంబంధించిన ఫౌల్ట్రీ కొను గోలు చేసి ఏడాదిన్నరగా పౌల్ట్రీని నిర్వహించి బ్యాంకుకు డబ్బులు చెల్లించకుండా తీవ్ర ఇబ్బంది చేయడంతో ఆ డాక్టర్ కుటుంభం నరకం అనుభ వించింది. బ్యాంకు రుణంతో ఫౌల్ట్రీ ఏర్పాటు చేసుకున్న డాక్టర్ కుటుంబం తీవ్ర నష్టం రావడంతో సదరు బ్యాంకు అధికారులు ఆయన ఆస్తిని జప్తుచేసేందుకు నోటీసులు పంపారు. అయితే పౌల్ట్రీతో పాటు కొంత భూమిని కొనుగోలు ఒప్పందం కుదుర్చుకున్న బండ్ల గణేష్ డబ్బులు చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. అయితే ఏడాదిన్నరగా పౌల్ట్రీని నడిపిం చుకున్నాడు. ఒప్పందం ప్రకారం 70రోజుల్లో బ్యాంకు రుణం మొత్తంతో పాటు పెనాల్టీ, మిత్తిని సైతం చెల్లిస్తానంటూ బండ్ల గణేశ్ తెలిపారు. సినిమారంగంలో మంచి పలుకుబడి ఉందని, బడానిర్మాతల్లో ఒకరుగా ఉన్నారంటూ బండ్లగణేశ్ చెప్పిన మాటలకు డాక్టర్ కుటుంబం నమ్మితే డబ్బులు చెల్లించకుండా ఆ కుటుంబాన్ని నట్టేట ముంచెత్తారు. ఫరూఖ్ నగర్ మండలం, బూర్గుల శివారులో ఉన్న ఈ పౌల్ట్రీ ఫామ్‌లను ఒప్పందం ప్రకారం బ్యాంకు రుణాలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఎన్ని సార్లు వెళ్లి అడిగినా మీకేం ఫర్వాలేదు.. రుణంతో పాటు మిత్తిని, పెనాల్టీని సైతం చెల్లిస్తానంటూ బెబుతూ వచ్చారు. అయితే బ్యాంక్ ఇచ్చిన గడువు లోగా రుణాలను గణేష్ తిరిగి చెల్లించకపోవటంతో ఆ పౌల్ట్రీ ఫామ్‌లతో పాటు దిలీప్ చంద్రకు చెందిన ఇంటిని కూడా బ్యాంకు అధికారులు సీజ్ చేసి, వారి ద్వారానే ఆ ఆస్తులను సీజ్ చేశారు. తరువాత తమకు రావాల్సిన డబ్బుల కోసం దిలీప్ చంద్ర, ఆయన భార్య, టీఆర్‌ఎస్ కౌన్సిలర్ అయిన కృష్ణవేణితో కలిసి గణేష్ పౌల్ట్రీ ఫామ్ ఆఫీసుకు వెళ్లారు. ఆసమయంలో గణేష్, అతని సోదరుడు శివబాబు కులం పేరుతో తమను దూషిస్తూ దౌర్జన్యం చేశారంటు కౌన్సిలర్ కృష్ణవేణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారిరువురిపై పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేశారు.

కోడిపందేలు ఆడిన ఎంపీ, ఎమ్మెల్యే

పిఠాపురం,సూర్య ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో కాకినాడ ఎంపీ తోట నర్సింహం, ఎమ్మెల్యే వర్మ ఇద్దరూ కలిసి సంప్రదాయ కోడిపందేలు ఆడారు. ఒకే పార్టీలో ఉన్నా పెద్దగా కలుపుగోలుగా ఉండని వీరిద్దరూ గురువారం పందేనికి సయ్యంటూ కాలుదువ్వారు. పిఠాపురం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ముగింపు సభలో పాల్గొన్నారు. ఆ తర్వాత కోళ్లకు కత్తి కట్టకుండా కోడిపందేలు అడి కార్యకర్తల్లో ఉత్సాహాన్నినింపారు.

ఎలక్ట్రో పనుల్లో వేగం పెంచండి

ఏజెన్సీల సహకారం, సమన్వయంతో పంపులు, మోటార్లు బిగింపు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: మిషన్ భగీరథలో కీలకమైన ఎలక్ట్రోమెకానికల్ పనులను త్వరగా పూర్తిచేయడంపై గ్రామీణ తాగునీటి సరఫరా, మురుగునీటి విభాగం ప్రత్యేక దృష్టి పెట్టింది.అటు ఎలక్ట్రో పనులు చేస్తున్న కంపెనీలు, ఇటు సివిల్ పనులు చేస్తున్న ఏజెన్సీల సహకారం, సమన్వయంతో పంపులు, మోటార్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేసేందుకు కార్యచరణ రూపొందించింది. గురువారంనాడు ఉదయం చీఫ్ ఇంజనీర్లు, ఎలక్ట్రో పనులు చేస్తున్న వర్క్ ఏజెన్సీలతో గ్రామీణ తాగునీటి సరఫరా, మురుగునీటి విభాగం ఇంజనీర్-ఇన్-చీఫ్ బిజ్జుల సురేందర్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆ తర్వాత మధ్యాహ్నం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లోనూ ఇదే అంశంపై అన్ని జిల్లాల ఎస్.ఈ, ఈఈలతో మాట్లాడారు. ఎలక్ట్రో మెకానికల్ పనుల్లో అవుతున్న ఆలస్యాన్ని తగ్గించే అంశంపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. పంపు రూంల నిర్మాణం, క్రేన్ ల బిగింపునకు ఎక్కువ సమయం తీసుకోకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై ఉదయం చీఫ్ ఇంజనీర్ల సమావేశంలో ఈ.ఎన్.సి చర్చించారు. చీఫ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి పంపులు ,మోటార్లు బిగించే ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆ తర్వాత ఎలక్ట్రో మెకానికల్ పనులు చేస్తున్న కంపెనీలతో సమావేశమైన ఈ.ఎన్.సి, పనుల్లో ఆలస్యం చేసే వారిపై కఠిన చర్యలకు సిద్ధమవుతున్నామని హెచ్చరించారు. ఎలక్ట్రో పనులకు అవసరమైన అన్ని పరికరాలు వచ్చే దాకా ఆగాల్సిన అవసరం లేదని, మోటార్లు వచ్చిన వెంటనే బిగింపు ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ పనుల్లో సివిల్ పనులు చేస్తున్న ఏజెన్సీల సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్నం అన్ని జిల్లాల ఎస్.ఈ,ఈఈలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎలక్ట్రో పనుల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకున్నారు. ఏజెన్సీలు ఎక్కడైనా పనుల్లో ఆలస్యం చేస్తే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఎప్పటికప్పుడు తనకు నివేదికలు ఇవ్వాలన్నారు. ప్రతీ గ్రామానికి బల్క్ గా సాధ్యమైనంత త్వరగా తాగునీటిని అందించేందుకు పగలు,రాత్రి పనిచేయాలని కోరారు. బల్క్ గా తాగునీరు వచ్చినంక ఇంట్రా విలేజ్ పనులపైనే మొత్తం యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ప్రభుత్వ సలహాదారులు జ్ఞానేశ్వర్, చీఫ్ ఇంజనీర్లు కృపాకర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, విజయప్రకాశ్, కన్సల్టెంట్లు నర్సింగరావు,మనోహర్ బాబు, జగన్, శ్రీనివాస్ రెడ్డి, నందారావు, సురేష్ కుమార్ తో పాటు ఇతర అధికారులు ఉన్నారు.

బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఏర్పాటు

28 పార్టీలతో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక
25న నగరంలో ఐక్యవేదిక బహిరంగ సభ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ఆవిర్భవించింది. 28 పార్టీలతో బహుజన లెఫ్ట్‌ఫ్రంట్ (బీఎల్‌ఎఫ్) ఏర్పడింది. దీనికి అధ్యక్షుడిగా నల్లా సూర్యప్రకాశ్, కన్వీనర్‌గా తమ్మినేని వీరభద్రం ఎన్నికయ్యారు. జ్యోతిరావ్ పూలే, బీఆర్ అంబేడ్కర్, కారల్ మార్క్స్ ఆలోచనల మేళవింపుతో ఈ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉన్న రాజకీయాలకు ప్రత్యామ్నాయ వేదికగానే బీఎల్‌ఎఫ్ ఏర్పాటు చేసినట్టు కన్వీనర్ తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఈ నెల 25న హైదరాబాద్‌లో 28 పార్టీలతో ఐక్యవేదిక బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ సభకు సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, ప్రకాశ్ అంబేడ్కర్, మరికొందరు ప్రముఖ నేతలు వస్తారన్నారు. ఉన్న పార్టీని దించేసి, కొత్త పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఈ ఫ్రంట్ కాదని స్పష్టంచేశారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజలకు మేలు చేసేందుకు పోరాడటమే ధ్యేయంగా ఫ్రంట్ పనిచేస్తుందని చెప్పారు. అధికార పార్టీలు ధనికులకు దాసోహమవుతున్న విధానాన్ని మార్చడమే తమ లక్ష్యమన్నారు. సీపీఐ, న్యూడెమోక్రసీ, ఇతర వామపక్ష పార్టీలను కూడా ఈ ఫ్రంట్‌లోకి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో 119 స్థానాల్లో పోటీచేస్తామని బీఎల్‌ఎఫ్ కన్వీనర్ సూర్యప్రకాశ్ స్పష్టంచేశారు.

టీటీడీ ఆధ్వర్యంలో
త్వరలో ఆధునిక వైద్యపరీక్షల కేంద్రం

జెఈవో పోల భాస్కర్



(తిరుమల, సూర్య ప్రధాన ప్రతినిధి): సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా టిటిడి ఆధ్వర్యంలో త్వరలో తిరుపతిలో ఆధునిక వైద్యపరీక్షల కేంద్రం ఏర్పాటు చేయనున్నట్టు తిరుపతి జెఈవో పోల భాస్కర్ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భక్తులకు, టిటిడి ఉద్యోగులకు నాణ్యంగా వ్యాధి నిర్ధారణ వైద్యపరీక్షలు నిర్వహించాలని ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ సూచించినట్టు తెలిపారు. దీనిపై గురువారం తిరుపతిలోని శ్వేత భవనంలో పలు ప్రముఖ ల్యాబ్‌ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ భక్తులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఇప్పటికే స్విమ్స్‌కు ఆర్థికసాయం అందిస్తున్నామని, తిరుమల, తిరుపతిలో టిటిడి ఆసుపత్రుల ద్వారా భక్తులకు, ఉద్యోగులకు వైద్యం చేస్తున్నామని, ఆర్థోపెడిక్ వ్యాధుల నివారణకు బర్డ్ ఆసుపత్రిని నిర్వహిస్తున్నామని వివరించారు. అరవింద నేత్ర వైద్యశాల, టాటా క్యాన్సర్ ఆసుపత్రి తరహాలోనే తిరుపతిలో అడ్వాన్స్‌డ్ మోడల్ మెడికల్ లాబొరేటరి సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. ఇక్కడ సాధారణ ధరకు వైద్యపరీక్షలు నిర్వహిస్తారని తెలియజేశారు. సేవాభావంతో వైద్యపరీక్షలు నిర్వహించే పలు ప్రముఖ సంస్థలను ఇందుకోసం ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో టిటిడి ఎస్ఇ-1 శ్రీ రమేష్‌రెడ్డి, సిఏవో శ్రీ రవిప్రసాదు, సిఎంవో డా నాగేశ్వర్‌రావు, ఢిల్లీకి చెందిన లాల్‌పత్ ల్యాబ్స్ లిమిటెడ్, ముంబయికి చెందిన ఎస్ఆర్ఎల్ లిమిటెడ్, చెన్నైకి చెందిన మెడల్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్వీ బధిర పాఠశాలకు నూతన హంగులు : సివిఎస్‌వో

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర బదిర పాఠశాల, కళాశాలకు నూతన హంగులు చేకూర్చుతున్నట్టు టిటిడి సివిఎస్‌వో శ్రీ ఆకే రవికృష్ణ తెలిపారు. పాఠశాలలో గురువారం ఆయన అలంకరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సివిఎస్‌వో మాట్లాడుతూ బదిర పాఠశాల, కళాశాలలో 500 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. తాను దత్తత తీసుకున్న తరువాత విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పలు చర్యలు చేపట్టినట్టు చెప్పారు. విద్యార్థుల్లోని సృజనాత్మకశక్తిని వెలికితీసి ప్రోత్సహిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యార్థులకు బోధిస్తున్నారని తెలిపారు. సంక్రాంతి సందర్భంగా పాఠశాలలో పండుగ వాతావరణం కల్పించేందుకు భవనాలకు రంగులు వేస్తున్నట్టు చెప్పారు. సెలవుల తరువాత వచ్చే విద్యార్థులకు పాఠశాల ప్రాంగణం ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు సివిఎస్‌వో శివకుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నరసింహమూర్తి, ఎవిఎస్‌వో గంగరాజు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-ఆఫీస్‌పై టిటిడి అధికారులకు అవగాహన



తిరుమల, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ-ఆఫీస్ విధానంపై టీటీడీ అధికారులకు గురువారం తిరుపతిలోని శ్వేత భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీటీడీ తిరుపతి జెఈవో పోల భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విజయవాడలోని వెలగపూడి సచివాలయం నుంచి వచ్చిన ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజి అండ్ కమ్యూనికేషన్ విభాగం ప్రతినిధులు ఈ-ఆఫీస్‌పై వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టిటిడిలో మార్చి 31వ తేదీలోపు పూర్తిస్థాయిలో కాగిత రహిత పాలన అందించాలని ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ గడువు విధించినట్టు తెలిపారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి డిసెంబరు 31వ తేదీనాటికే అన్ని విభాగాల్లో ఈ-ఆఫీస్‌ను అమలుచేశామన్నారు. అయితే, జనవరి 1 నుంచి మార్చి 31వ తేదీ వరకు చిన్న చిన్న సాంకేతిక సమస్యలను అధిగమించి పూర్తిస్థాయిలో మరింత మెరుగ్గా ఈ-ఆఫీస్‌ను అమలుచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డిఎల్‌వో ఎం.వి.రమణనాయుడు, ఐటి విభాగాధిపతి శేషారెడ్డి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డీ మాఫీపై సర్కార్ నిలదీద్దాం

- ఊరూరికి ఆర్మూర్ డిక్లరేషన్
- 17న కలెక్టర్లకు వినతిపత్రాలు
- కిసాన్ కాంగ్రెస్ సమావేశంలో ఉత్తమ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టిఆర్ ఎస్ అధికారంలోకి రాగానే రైతులకు లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను మోసం చేసిందని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. లక్ష రూపాయల రుణ మాఫీని నాలుగు విడతలుగా ఇవ్వడమే కాకుండా వడ్డీని మాఫీ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. గురువారం గాంధీభవన్‌లో టిపిసిసి కిసాన్ ఖేత్ మజ్దూర్ చైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలోఉత్తమ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ వడ్డీ మాఫీపై అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట తప్పారన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన సమాచారాన్ని సమర్పించినా ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని ఆయన విమర్శించారు. ఈ విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మరోసారి స్పీకర్‌ను కలిసి ప్రభుత్వంపైన వరింత వత్తిడి తేవాలని, రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఆర్మూర్‌లో ఇటీవల జరిగిన రైతు సదస్సులో డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఆర్మూర్ డిక్లరేషన్‌కు రైతుల నుంచి మంచి ఆదరణ లభించిందని చెప్పారు. రైతుల నుంచి మంచి సలహాలు వస్తున్నాయని, దీన్ని మరింత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. దీని కోసం రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని రైతు సదస్సులు నిర్వహించి విస్తృత ప్రచారం చేయడం ద్వారా రైతులకు ఏ విధంగా న్యాయం చేయగలమో తెలపాలని సూచించారు. 2019 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు అన్ని విధాలుగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏకకాలంలో రూ.2 లక్షల రుణ మాఫీ, పంటలకు గిట్టు బాటు ధరలు, రైతులకు పంటల భీమా పథకానికి సంబంధించిన ప్రీమియం డబ్బులు ప్రభుత్వమే భరించడం లాంటి ప్రధానమైన హామీలు నెరవేర్చడానికి కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రణాళికలో పెట్టబోతుందని ఆయన వివరించారు. ఈ నెల 13వ తేదీన ఈ అంశాలపై కిసాన్ కాంగ్రెస్ కమిటీలు అన్ని జిల్లా కేంద్రాలలో పత్రికా సమావేశాలు ఏర్పాటు చేసి వివరించాలన్నారు. అలాగే ఈ నెల 17వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్లకు కలిసి రైతాంగ సమస్యల పరిష్కారానికి వినతిపత్రాలు అందజేయాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా కిసాన్ కాంగ్రెస్ కమిటీలు వేయాలని ఆయన సూచించారు. 31 జిల్లాలు, 570 మండలాలలో కమిటీలను వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎంఎల్ఏలు జీవన్ రెడ్డి, చిన్నారెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవిలు పాల్గొన్నారు.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
12 జనవరి 2018
4

సంపాదకీయం

editpage@suryaa.com

“ హెచ్1బి వీసా ఉన్నవ్యక్తి అమెరికాలో రెండు విడతలుగా మూడు సంవత్సరాలు వంతున మొత్తం ఆరు సంవత్సరాల వరకు గడపవచ్చు. కాని గ్రీన్ కార్డ్ లేదా నివాసం నిమిత్తం దరఖాస్తు పత్రాలు పరిశీలనలో ఉన్న హెచ్1బి వీసా హోల్డర్లు ఆ దేశంలో నివాసం కొనసాగించవచ్చు. అనేక మంది భారతీయ టెక్నాలజీ ఉద్యోగులు, వారి కుటుంబాలు ఆ వీసా తోడ్పాటుతో తమ జీవితాలు కొనసాగించారు. ఆ భారతీయులకు ఇల్లు, పని, జీవితం, పాఠశాల– ఇలా ప్రతిదీ అమెరికాతో ముడిపడింది. హెచ్1బి వీసా హోల్డర్ల నివాసం దరఖాస్తు పరిశీలనలో ఉన్న సమయంలో వారు తమ దేశంలో నివాసం కొనసాగించకుండా చూడాలని ట్రంప్ ప్రభుత్వం నిబంధనలో మార్పును ప్రతిపాదించింది. ఆ ప్లాన్‌నే ప్రభుత్వం ఇప్పుడు విరమించింది. భారతీయ టెక్నాలజీ ఉద్యోగులు అమెరికా టెక్నాలజీ సంస్థలు పెక్కింటికి ప్రాణవాయువుగా ఉన్నారు. వారిలో చాలా మంది అమెరికన్ పౌరులుగా మారిన భారతీయులు. కొందరికైతే గ్రీన్ కార్డ్ కూడా ఉన్నది. ఒకప్పుడు హెచ్1బి వీసా కలిగి ఉన్నవారు తగిన సంఖ్యలో ఆ రెండు తరగతులలో ఉన్నారు. అంతే కాదు. ప్రస్తుత హెచ్1బి వీసా హోల్డర్లు వేరే ఉన్నారు. ”

భారతీయ టెక్కీలకు శుభవార్త

భారతీయ టెక్కీలకు వీనుల విందు కలిగించే వార్త గురువారం అమెరికా నుంచి వచ్చింది. హెచ్1బి వ్యవస్థలో ప్రతిపాదిత మార్పుపై డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం వెనుకకు తగ్గింది. గ్రీన్ కార్డ్‌ల మంజూరు విధానాన్ని మార్చాలన్న ప్రతిపాదనపై ముందుకు సాగరాదని అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం అమెరికాలోని లక్షలాది మంది భారతీయులకు, ముఖ్యంగా టెక్నాలజీ ఉద్యోగులకు, వారి కుటుంబాలకు ఆనందం కలిగించింది. హెచ్1బి వీసా విధానంలో మార్పును ట్రంప్ ప్రభుత్వం సంకల్పించిందనే వార్త వెలువడిన తరువాత భారత ప్రభుత్వం ఆందోళన వెలిబుచ్చింది. ఇప్పుడు ఈ తాజా వార్త భారత ప్రభుత్వానికీ ఉపశమనం కలిగిస్తుంది. ట్రంప్ ప్రభుత్వం వైఖరి మార్పునకు సంకేతంగా ప్రతిభ గల వారికే ప్రవేశానికి అవకాశం, గ్రీన్ కార్డులను వార్షికంగా 45 శాతం పెంచే ప్రతిపాదనలతో కూడిన బిల్లును అక్కడి ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టారు. అమెరికాలో నివాస హోదా కల్పించే గ్రీన్ కార్డులను సొంతం చేసుకునే వారిలో సింహ భాగం భారతీయులేనన్న విషయం తెలిసిందే. ఈ కొత్త బిల్లు చట్టంగా మారితే భారతీయ ఐటి ఇంజనీర్లకు ప్రయోజనం చేకూరుతుందన్న విశ్లేషణ వినిపిస్తోంది. ట్రంప్ ప్రభుత్వం మద్దతుతో ప్రతినిధుల సభ ముందుకు చేరిన ఈ బిల్లు ఆమోదం పొంది, అధ్యక్షుడి సంతకం కూడా పూర్తయి చట్టంగా మారితే, ప్రస్తుతం ఉన్న వైవిధ్య వీసా కార్యక్రమానికి చెక్ పడుతుంది. ప్రస్తుతం అమెరికా ఏటా 10.05 లక్షల మంది నిపుణులకు ఇమిగ్రేషన్ అవకాశం కల్పిస్తుండగా, కొత్త బిల్లు చట్టంగా మారితే ఈ సంఖ్య 2.6 లక్షలకు తగ్గిపోతుంది. అంటే భారీ సంఖ్యలో నిపుణుల రాకకు అమెరికా ఈ బిల్లుతో చెక్ పెడుతుంది. ఒక విధంగా ఇది ప్రతికూలతే. మరొక పక్క, ప్రస్తుతం ఏటా లక్షా 20 వేల గ్రీన్ కార్డులను ఇస్తుండగా, ఆ సంఖ్యను 45 శాతం పెంపుతో లక్షా 75 వేలు చేయాలని ఈ బిల్లులో ప్రతిపాదించారు. భారతీయ ఐటి ఇంజనీర్లు హెచ్1బి వీసాతోనే అమెరికాలో అడుగు పెడుతున్నారు. ఆ తరువాత గ్రీన్ కార్డులకు దరఖాస్తు చేసుకుని శాశ్వత నివాస హోదా పొందుతున్నారు.

హెచ్1బి వీసా ఉన్నవ్యక్తి అమెరికాలో రెండు విడతలుగా మూడు సంవత్సరాలు వంతున మొత్తం ఆరు సంవత్సరాల వరకు గడపవచ్చు. కాని గ్రీన్ కార్డ్ లేదా నివాసం నిమిత్తం దరఖాస్తు పత్రాలు పరిశీలనలో ఉన్న హెచ్1బి వీసా హోల్డర్లు ఆ దేశంలో నివాసం కొనసాగించవచ్చు. అనేక మంది భారతీయ టెక్నాలజీ ఉద్యోగులు, వారి కుటుంబాలు ఆ వీసా తోడ్పాటుతో తమ జీవితాలు కొనసాగించారు. ఆ భారతీయులకు ఇల్లు, పని, జీవితం, పాఠశాల– ఇలా ప్రతిదీ అమెరికాతో ముడిపడింది. హెచ్1బి వీసా హోల్డర్ల నివాసం దరఖాస్తు పరిశీలనలో ఉన్న సమయంలో వారు తమ దేశంలో నివాసం కొనసాగించకుండా చూడాలని ట్రంప్ ప్రభుత్వం నిబంధనలో మార్పును ప్రతిపాదించింది. ఆ ప్లాన్‌నే ప్రభుత్వం ఇప్పుడు విరమించింది. భారతీయ టెక్నాలజీ ఉద్యోగులు అమెరికా టెక్నాలజీ సంస్థలు పెక్కింటికి ప్రాణవాయువుగా ఉన్నారు. వారిలో చాలా మంది అమెరికన్ పౌరులుగా మారిన భారతీయులు. కొందరికైతే గ్రీన్ కార్డ్ కూడా ఉన్నది. ఒకప్పుడు హెచ్1బి వీసా కలిగి ఉన్నవారు తగిన సంఖ్యలో ఆ రెండు తరగతులలో ఉన్నారు. అంతే కాదు. ప్రస్తుత హెచ్1బి వీసా హోల్డర్లు వేరే ఉన్నారు. అమెరికన్ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా టెక్నాలజీ పరిశ్రమకు అటువంటి ఉద్యోగుల సేవలు గణనీయమైనవి. భారీ భారతీయ సాఫ్ట్‌వేర్ సంస్థలలో పెక్కింటికి అమెరికాలో కస్టమర్లు ఉన్నారు. ఆ సంస్థలు ఆ దేశంలో తమ కార్యకలాపాల నిర్వహణకు హెచ్1బి వీసా హోల్డర్లను కూడా నియోగిస్తుంటాయి. అయితే, అటువంటి ఉద్యోగులపై ఆధారపడడం ఇటీవలి సంవత్సరాలలో తగ్గిపోయింది. అమెరికా ప్రభుత్వం తాను సంకల్పించిన మార్పు కోసం పట్టుబట్టినట్లయితే ఆ సంస్థలపైన, అమెరికన్ టెక్ పరిశ్రమ పోటీ తత్వంపైన, అసలు అమెరికన్ ఆర్థిక వ్యవస్థపైన ప్రభావం పడి ఉండేదే. అది కొంత మేరకు భారత ఆర్థిక వ్యవస్థకు సైతం నష్టం కలిగించి ఉండేది. హెచ్1బి వీసా వ్యవస్థ దుర్వినియోగం కొంత వరకు జరిగి ఉండవచ్చు. అయితే, మొత్తం మీద ఆ వ్యవస్థ వల్ల ఉభయులకూ మేలు జరుగుతుందని మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌లు చెబుతున్నాయి. అది టెక్నాలజీ ఉద్యోగులకు కూడా లబ్ధి చేకూర్చింది. దాని వల్ల స్థానిక (అమెరికన్) సంస్థలకు, పరిశ్రమకు, ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రయోజనం చేకూరింది. ఆత్మరక్షణాత్మక, వలస వ్యతిరేక, అమెరికన్‌లకే అమెరికన్ ఉద్యోగాలు అనే విధానం వల్ల ప్రస్తుత అమెరికన్ ప్రభుత్వం, ఇంకా చెప్పాలంటే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సాధించేదేమిటో తెలియదు. అమెరికా వైఖరిలో మార్పు పట్ల అక్కడి వారు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తుండవచ్చు. కాని హెచ్1బి వీసాపై ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న భారతీయ టెక్నాలజీ ఉద్యోగుల మనస్సులను అది తొలుస్తూ ఉండే అవకాశం ఉన్నది. వారిలో అనేక మంది ప్రత్యామ్నాయ మార్గాల గురించి ఆలోచిస్తుండవచ్చు. కొందరు కెనడాకు మారాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా, స్వదేశంలో టెక్నాలజీ పరిశ్రమ వృద్ధిని వేగిరపరచాలనే ఆత్రుతతో ఉన్న భారత ప్రభుత్వం వారిని, ఇతర టెక్నాలజీ ఉద్యోగులను ఆకర్షించే అవకాశాలు ఉన్నాయేమో అన్వేషించడం శ్రేయస్కరం. అమెరికా భవిష్యత్ భద్రత చట్టం పేరున ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన ఈ చట్టాన్ని అమెరికన్ కాంగ్రెస్ ఆమోదిస్తే గ్రీన్ కార్డుల మంజూరుకు ఒక రూపం సంతరించుకుంటుంది. దీనితో ఏటా సంవత్సరానికి వచ్చే వలసదారుల సగటు తగ్గే అవకాశం ఉంది. గ్రీన్ కార్డు కోసం ఏటా సుమారు 5 లక్షల మంది భారతీయులు తాత్కాలిక హెచ్1బి వీసాను పొడిగించుకుంటున్నారని సమాచారం. మరొక వైపు ‘ప్రతిభావంతులైన అమెరికన్ నిపుణుల కొరత కారణంగా కొన్ని కంపెనీలు తాత్కాలిక హెచ్1బి వీసాల పేరుతో విదేశీ నిపుణుల మీద ఆధారపడవలసి వస్తోంది. అమెరికన్ ప్రభుత్వం గ్రీన్ కార్డుల సక్రమంగా ఇవ్వడాన్ని ఏటా కొనసాగిస్తే ప్రతిసారీ ఈ వీసా పొడిగింపుల కోసం ఎదురుచూడవలసిన అవసరం ఉండదు. ఒకవేళ ఈ బిల్లు చట్టంగా మారితే అన్ని రకాల సమస్యలూ పరిష్కారమవుతాయి. అంతర్గతంగానూ బలోపేతం అయ్యే అవకాశం ఉంది. వలస సంబంధిత చట్టాలను ఉల్లంఘించాలనుకునే వారికి ఇకపై కఠిన నియమాలు వర్తిస్తాయి అని సెక్యూర్ అమెరికా ఫ్యూచర్ యాక్ట్ కమిటీకి చైర్‌పర్సన్ మిచెల్ మేకాల్ అభిప్రాయపడ్డారు.

ఇద్దరు సిఎంల మాటల యుద్ధం

ఎం.వి.ఎస్. సత్య– హైదరాబాద్
6333011972

- సిద్ధూ పాలనలో శాంతిభద్రతలు మృగ్యమన్న యోగి
- ముందు యుపిని చూసుకోవాలని కాంగ్రెస్ హితవు
- కన్నడ నాట పాగాకు సిద్ధమవుతున్న కమలనాథులు
- వ్యూహాత్మకంగా రంగంలోకి వచ్చిన ఆదిత్యనాథ్
- అధికారం నిలుపుకునేందుకు కాంగ్రెస్ ఎత్తులు



ముఖ్యమంత్రుల మధ్య మాటల తుటాలు పేలుతున్నాయి. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ కర్ణాటక పర్యటన నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దీనికి ఆలస్యం చేయకుండా యోగి కూడా కౌంటర్ ఇచ్చారు.మున్ముందు మాటల యుద్ధం మరింత ముదిరే అవకాశం ఉందన్నది ఖాయంగా కనిపిస్తోంది. ఈ క్రమంలో ఈ ఏడాది కర్ణాటకలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ తరఫున యూపీ ముఖ్యమంత్రి ఆదిత్యానాథ్ కీలక భూమిక పోషించేందుకు సిద్ధమవుతు న్నారన్న కథనాలు ఆసక్తికరంగా మారాయిప్పుడు.

ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో ఆకలి చావులు ఎక్కువగా ఉన్నాయని.. కర్ణాటకలోని రేషన్ షాపులను, ఇందిరా క్యాంటీన్‌లను సందర్శించి ఆదర్శంగా తీసుకోండంటూ సిద్ధరామయ్య యోగికి ఓ సలహా ఇచ్చాడు. దీనికి వెంటనే ఆదిత్యానాథ్ కూడా స్పందించారు. మీ ఆహ్వానికి కృతజ్ఞతలు.. మీ హయాంలోనే కర్ణాటకలో రైతు ల మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని విన్నాను. అంతేకాదు నిజాయితీ పరులైన అధికారుల బదిలీలు, వారి మరణాలకు కూడా మీ ప్రభుత్వమే కారణ మవుతుందంట కదా అంటూ కౌంటర్ ఇచ్చారు.

కర్ణాటక ఎన్నికల నేపథ్యంలో విజయం సాధించేందుకు, గుజరాత్‌లో విజయవంతం అయిన ఫార్ములా ను అనుసరించాలని బీజేపీ భావిస్తోంది. ఈ క్రమంలోనే యూపీ సీఎం ఆదిత్యానాథ్‌ను రంగంలోకి దించింది. కొన్ని రోజుల క్రితం జరిగిన టిప్పు జయంతి వేడుకల్లో బీఫ్ వడ్డించటం.. ఆ కార్యక్రమానికి సిద్ధ రామయ్యే హాజరు కావటంపై యోగి తీవ్ర విమర్శలు గుప్పించారు. హనుమంతుడి గడ్డపై ఇదేం చెండాలం అంటూ అసహనం వ్యక్తం చేశారు. దీంతో ముందు మీ రాష్ట్రం సంగతి చూస్కోండంటూ యోగికి కౌంటర్ ఇస్తున్న సిద్ధ రామయ్య.. బీజేపీ చీఫ్ అమిత్‌షా యంత్రాగం ఇక్కడ అస్సలు పని చేయదని.. ఈసారి కూడా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ క్రమంలోనే

సమున్నత సాంస్కృతిక వారసత్వానికి విశ్వవ్యాప్తంగా పేరు పొందిన కర్ణాటక హిందూత్వ ద్వేష భావాలు, మత సంకుచితత్వంతో అప్రతిష్ఠపాలు కాకూడదంటూ ఆదిత్యనాథ్ తన ప్రచారాన్ని ప్రారంభించారు. అయితే కర్ణాటకలో ఆయనను అనుసరించేవారి రాజకీయాలను కన్నడ ప్రజలు నిర్ద్వంద్వంగా తిరస్కరించాలంటూ సిద్ధరామయ్య ఎదురుదాడికి దిగుతుండటంతో కన్నడ నాట రాజకీయాలు ఇప్పుడు ఇద్దరు ముఖ్యమంత్రుల చుట్టూ పరిభ్రమిస్తున్నాయి.

ఈ ఏడాది శాసనసభా ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలలో కర్ణాటక ఒకటి. కాంగ్రెస్, బీజేపీలు రెండిటికీ ఈ ఎన్నికలు చాలా ముఖ్యమైనవి. కాంగ్రెస్‌కు దక్షిణాదిన ఉనికి ఉన్న రాష్ట్రం కర్ణాటకానే. ఇక్కడ కాంగ్రెస్‌ని సాగనంపి, తిరిగి పాగా వేసేందుకు బీజేపీ అమిత ప్రాధాన్యమిస్తోంది. దక్షిణాదిన బిజెపి పార్టీకి కేరళలో ఒకరు, ఆంధ్రలో నలుగురు, తెలంగాణలో ఐదుగురు ఎమ్మెల్యేలు ఉండగా తమిళనాడులో ఒక్కరు కూడా లేరు. అయితే కర్ణాటకలో నలభై మంది కి పైగా ఎమ్మెల్యేలు ఉన్నా గతంలో ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోప ణలు ఏ దశగా పరిగనిస్తుందో అర్థం కాక తలలు పట్టుకున్న బిజెపి వ్యూహాత్మ కంగానే ఉత్తర ప్రదేశ్ సిఎం యోగిని రంగంలోకి దించింది. గత ఏడాది పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి రాబోయే అసెంబ్లీ ఎన్నిక లకు ఓటర్లను సమీకరించడం ఈ యాత్ర లక్ష్యంగా బీజేపీ కర్ణాటక విభాగం ప్రారంభించిన పరివర్తన్ యాత్రకు హాజరైన ఆదిత్యనాథ్ సీఎం సిద్దరామయ్య నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం హనుమంతుడిని, విజయనగర సామ్రాజ్యాన్ని ఆరాధించడానికి బదులుగా టిప్పు సుల్తాన్‌ను పూజిస్తుందని విమర్శించారు. గొడ్డు మాంసాన్ని తినడానికి కన్నడ ప్రజలను అనుమతిస్తున్నారని, తద్వారా హిందువుల మనోభావాలను కాంగ్రెస్ ప్రభుత్వం మరింతగా గాయపరుస్తుందని ఆదిత్యనాథ్ ఆరోపించారు. ఈ క్రమంలో ఆయన చేసిన వ్యక్యలు ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రభుత్వ పాలనపై ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొట్టడానికే ఆదిత్యనాథ్ ప్రయత్నించారన్న అపప్రదనీ ఎదుర్కొంటున్నారు ఆయనిప్పుడు. పరివర్తన్ యాత్ర ప్రారంభోత్సవ సభలో బీజేపీ భావి ముఖ్యమంత్రి అభ్యర్థి బి.ఎస్, యెడ్యూరప్ప, ఆదిత్యనాద్ పక్కనే కూర్చున్నారు. మిరహా ఏమీ మాట్లాడక పోవటం విశేషం.

దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీ ప్రభావ ప్రాబల్యాలను విస్తృతం చేసే ప్రయత్నాలలో భాగంగా కేరళలో గత ఏడాది పార్టీ నిర్వహించిన యాత్రకు ఆదిత్యనాథ్ పాటు జాతీయ అధ్యక్షుడు అమిత్ షా నేతృత్వం వహించినా మలయాళీలు ు ఏమాత్రం పట్టించుకోలేదు. అయితే కర్ణాటకపై దృష్టి పెట్టిన బిజెపి నేతలు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు మళ్ళీ పర్యటించే అవకాశం ఎంతైనా ఉన్నది. ఎందుకంటే సంఘ్‌పరివార్ బలంగా ఉంది, బీజేపీలకు ఈ రాష్ట్రంలో సుస్థాపిత సంస్థాగత బలం ఉన్నది. దీంతో మరింత పుంజుకోవాలన్న ప్రయత్నం బిజెపి చేస్తోంది. ఈ ఏడాది కర్ణాటక శాసనసభా ఎన్నికలకు తుది సన్నాహాలు ఆరంభమైన నేపథ్యంలె బీజేపీ తరవున ప్రచారంలో ఆదిత్యనాథ్ ఎటువంటి పాత్ర నిర్వహిస్తారనే విషయం చాలా ఆసక్తికరమైనది. రాష్ట్ర బీజేపీలోని ఆదిత్యనాథ్లకు ఎటువంటి బాధ్యతలు అప్పగిని ్తారన్నది కూడా వేచి చూడవల్సిందే.అయితే ఎన్నికల ప్రచారంలో సొంత పార్టీ వారు మతత్వం ప్రచారంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న యడ్యూరప్పెన్నికలలో ఉద్రిక్తత పెగితే యెడ్యూరప్పే సమాధానం చెప్పవలసివున్నది. అయితే వివేకశీలురూ, శాంతిప్రియులు అయిన కర్ణాటక ప్రజలు బీజేపీ ప్రచార వ్యూహాలకు సముచితరీతిలో స్పందించాల్సిన అవసరమున్నదన్న ఇది ఇదే తరహాలో నవకల్పనా స్ఫూర్తికి, వ్యవస్థాపనా సామర్థ్యం, సమున్నత సాంస్కృతిక వారసత్వానికి, గొప్ప సాహిత్య సంపదకు ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన కర్ణాటక హిందూత్వ ద్వేష భావాలు, మత సంకుచితత్వంతో అప్రతిష్ఠ పాలుకాకుండా చూస్తాన్న భరోసా మాత్రం ఇవ్వలేక పోతున్నారు.

అయితే ఉత్తర ప్రదేశ్ సిఎం ఆదిత్యనాథ్ చేస్తున్న విమర్శలపై కాంగ్రెస ఘాటుగా స్పందిస్తోంది.కర్ణాటకలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని, అవినీతి పెరిగిపోయిందని అందుకు సిద్దరామయ్య అసమర్థ పాలనే కారణమంటూ యూపీ సీఎం యోగి చేసిన ఆరోపణలు గురివింద నలువు సామెతను గుర్తు చేస్తున్నాయ కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తోంది. దేశంలో అవినీతిలో, నేరాల్లో మొదటిస్థానంలో నిలిచే రాష్ట్రం ఏదైనా ఉందంటే అది కేవలం ఉత్తరప్రదేశ్ మాత్రమేనన్న విషయాన్ని యోగి ఆదిత్యనాథ్ విస్మరించారని పేర్కొన్నారు. ముందు యూపీలో అవినీతి, నేరాలను అదుపు చేసిన తర్వాత యోగి ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులపై విమర్శలు చేయాలంటూ హితవు పలికారు. కర్ణాటకలో రైతుల ఆత్మహత్యల గురించి బాధపడ్డ యోగికి నిజంగానే రైతులపై ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించి వెంటనే జాతీయ బ్యాంకుల్లో రాష్ట్ర రైతుల రుణాలను మాఫీ చేయించాలంటూ డిమాండ్ చేశారు.సీఎం సిద్దరామయ్య మతం, ఆహారవు అలవాట్లపై హిందూ యువతను రెచ్చగొడుతూ మతవిద్వేషాల వైపు వెళ్లే విధంగా వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని, బీజేపీ నేతల్లా తాము ప్రజల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొట్టలేదన్నారు.

చరిత్రలో ఈరోజు

జనవరి 12

జననాలు
1863: స్వామి వివేకానంద, రామకృష్ణ మిషన్ స్థాపకుడు
1895: యల్లాప్రగడ సుబ్బారావు, ప్రముఖ వైద్య శాస్త్రవేత్త
1917: మహర్షి మహేశ్ యోగి, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు
1936: ముఫ్తీ మహమ్మద్ సయ్యద్ జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి.
1940: ఎం.వీరప్ప మొయిలీ, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి.
1949: గుండప్ప విశ్వనాథ్, భారతదేశవు మాజీ క్రికెట్ ఆటగాడు.
1962: రిచీ రిచర్డ్‌సన్, వెస్టిండీస్ మాజీ క్రికెట్ క్రీడాకారుడు.
1964: జెఫ్ బెజోస్, అమెజాన్.కాం యొక్క స్థాపకుడు, అధ్యక్షుడు,
1991: ద్రోణవల్లి హారిక, ప్రముఖ చదరంగ క్రీడాకారిణి.

గుండప్ప విశ్వనాథ్




1949 జనవరి 12 న జన్మించిన గండప్ప రంగన్న విశ్వనాథ్ భారతదేశవు మాజీ క్రికెట్ ఆటగాడు. 1970 దశాబ్దవు భారత అత్యుత్తమ బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు. 1969 నుంచి 1983 వరకు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి 91 టెస్టులు ఆడి 6080 పరుగులు సాధించాడు. 1974 మరియు 1982 మధ్యలో వన్డే పోటీలను కూడా ఆడినాడు. 1975, 1979 ప్రపంచ కప్ క్రికెట్లో భారత్ రతవున పాల్గొన్నాడు. దేశవాళి క్రికెట్‌లో అతను కర్ణాటక తరవున ప్రాతినిధ్యం వహించాడు. ఇతను సునీల్ గవాస్కర్ సోదరిని వివాహం చేసుకున్నాడు. 1969లో కాన్పూర్లో ఆడిన తన తొలిమ్యాచ్‌లోనే సున్నాకే అవుటై,అదే మ్యాచ్‌లో సెంచరీ సాధించాడు. ఈ విధంగా ఒకే మ్యాచ్‌లో సెంచరీ, డకౌట్ రికార్డు చేసిన బ్యాట్స్‌మెన్లలో ఇతను మూడోవాడు మాత్రమే.

యల్లాప్రగడ సుబ్బారావు


యల్లాప్రగడ సుబ్బారావు (జనవరి 12, 1895 – ఆగష్టు 9, 1948) భారత దేశానికి చెందిన వైద్య శాస్త్రజ్ఞులలో చాలా ప్రసిద్ధి చెందిన వ్యక్తి. లెడర్లీ ప్రయోగశాలలో వైద్యబృందం నాయకులుగా ఫోలిక్ ఆమ్లం యొక్క నిజస్వరూపాన్ని కనుగొన్నాడు. అందులోని బంగారు వన్నె భస్మం స్ప్రూ వ్యాధి, మక్రోసైటిక్ అనీమియా అను రక్తహీనత వల్ల కలిగే వ్యాధి నిర్మూలనకు అసమానమైన, అద్భుతమైన మందుగా నిర్ణయింపబడింది. క్షయరోగ నివారణియగు బసోనికోటి నికాసిడ్, హైడ్రాక్సైడ్ మందులను కనుగొన్నారు. బోదకాలు, టైఫాయిడ్, పాండురోగం మున్నగు వ్యాధులకు పూర్తిగా నిర్మూలింపగల మందులను కనుగొన్నాడు. కొత్తగా కనుగొనిన ఒక శిలీంద్రము (ఫంగస్)నకు ఈయన గౌరవార్థము సుబ్బారోమైసిస్ స్ప్లెండెన్స్ అని నామకరణము చేశారు.

స్వామి వివేకానంద




స్వామీ వివేకానంద (జనవరి 12, 1863– జూలై 4, 1902), ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి. ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు. హిందూ తత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి. రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు. భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది. గురువుగారి కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మతప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశాడు. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే. తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచమత సమావేశంలో 1893లో ప్రవేశపెట్టాడు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించింది.

మందుల మహా మాంత్రికుడు మన ‘ఎల్లాప్రగడ’



పప్పు హనుమంతరావు,
విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, విశాఖపట్నం

- రామకృష్ణ మఠంలో సన్యాసిగా చేరిపోవాలని తలంపు
- ఎంబిబిఎస్ చదివినా సర్టిఫికెట్ కోర్సు ధ్రువీకరణ
- పేదలకు చౌకగా మందుల కోసం వరుస ప్రయోగాలు
- ఫోలిక్ యాసిడ్ తయారీలో విజయవంతం
- నేటి తరం యువతకు ఆదర్శమైన తెలుగువాడు



నేడు ఎల్లాప్రగడ సుబ్బారావు జయంతి సందర్భంగా

ప్రఖ్యాతి చెందిన శాస్త్రవేత్తలు ఏదో ఒక రంగంలో మాత్రమే పేరు ప్రఖ్యాతి పొంది ఉంటారు. రాంజన్ –ఎక్స్ కిరణాలు , క్యూరీ –రేడియం , రామన్– రామన్ ఎఫెక్టీవ్, మలయారీ పరిశోధనలు చేసిన రోనాల్ట్ రాసూ, ఫ్లెమింగ్ ఇతరుల పెన్సిలిన్ పరిశోధన, ఇలా ఒక పరిశోధనతో పేరు పేరొందిన వాళ్లున్నారు. రెండు పరిశోధనలు చేసిన వాళ్లలో ఆల్బర్ట్ ఐనిస్టన్ ఫోటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్ ఎఫెఫెక్టీవ్, తో జాన్ బడే ట్రాన్స్మిటర్ల, మరియు సూపర్ కండక్టవిటీ, హరగోవింద్ ఖురానా, జనటిక్ కోడ్ మరియు అసాధారణ అనేక రంగాలలో విశిష్టత చూపిన వారు ఉన్నారు. పరిశోధనలుపేరు పొందిన వుడ్ వర్డ్ .వాళ్లలో వీళ్లు చాలా అరుదు. ముఖ్యమైన పరిశోధనలు చేసి నోబెల్ బహుమతి పొందని వాళ్లు కూడా ఉన్నారు.పోలియో వాక్సిన్ కనుకొన్న సాదక్, మోడరన్ ఇమ్యునాలజీ పితామహుడు మైకేల్ ఇడేల్ బర్బర్మా, మా నవుని శరీరంలో కనుక్కన్న పోటీన్ కొలజెల్ నిర్మాణం కనుక్కుని ఇవాళ సిటి స్కాన్, ఎమ్మర్ స్కానక్కు మార్గ దర్శకుడైన జి ఎన్ ఆర్ రామచంద్రన్ సహా చాలా మంది ఉన్నారు. అరుదుగా, బహు అరుదుగా సైన్స్ రంగంలో మానవాళికి ఉపయోగించే పరిశోధనలు గావించి, తెరమరుగు న పడి నవారు చాలామంది ఉన్నారు.. అలాంటి వాళ్లలో ఒకరు ఎల్లాప్రగడ సుబ్బారావు గారు. ఆయన గురించి 100వ జన్మదినం సందర్భంగా పుష్పమిత్ర బార్గవ్ అనే శాస్త్రవేత్త చెప్పిన మాట లివి. మరి 5వేల సంవత్సరాలు వచ్చినా ఎల్లాప్రగడ సుబ్బారావుగారి సేవలు మరువలేనివన్నారు. ఇంత చక్కని మనిషి గురించి ఇవాళ మనం తెలుసుకోవాలి.

ఎల్లాప్రగడ సుబ్బారావు గారు జనవరి 12, 1888లో జన్మించారు. తండ్రి జగన్నాథం, తల్లి వెంకామయ్మ. తండ్రి రెవెన్యూ ఇన్సపెక్టర్‌గా పనిచేసారు. అన్నయ్య పురుషోత్తం. చాలా తెలివైన విద్యార్థి. ఈయన ప్రభావం చాలా సుబ్బరావు మీద ఎక్కువగా ఉండేది. అక్క అన్నపూర్ణ ఈయనను చాలా ముద్దగా చూసుకునేది. తమ్ముళ్లు కృష్ణమూర్తి, సత్యానారాయణ, తల్లి కటు వైన క్రమశిక్షణ తాళలేని సుబ్బరావు తరచూ ఇంటి నుంచి పారిపోతుండే వాళ్లు. పదే పదే పాఠశాలకు రాకపోవటంతో, టైలర్ హైస్కూల్లో, అటెండెన్స్ రిజిష్టర్ నుంచి ఈయనపేరు తీసివేయటం, ఈ క్రమంలో ఆయన కాశీ పారిపోయి, అక్కడ పళ్లు అమ్ముకుని బతికేయాలనుకున్నారు. తెలిసినవాళ్లు అక్కడ సుబ్బరావుని గమనించిన బంధువులు ఆయన్ని మళ్లీ వెనక్కు తీసుకురావటం జరిగింది. చిన్నప్పుడే తండ్రి చనిపోవటం, గోదావరిజిల్లాలోని మోడెకుర్రుకి వెళ్లిపోయారు. సుబ్బారావుగారి అన్నయ్య పురుషోత్తం చాలా కష్టపడి చదువుకుని రాజమండ్రిలోనే ఉద్యోగం సంపాదించారు. ఈ సమయంలో వచ్చిన వందేమాతరం ఉద్యమంలో పాల్గొనటం వల్ల ఆయన ఉద్యోగం పోయింది. ఈ ప్రభావం ఎక్కువగా సుబ్బారావు పై పడింది. అప్పటికే.3సార్లు మెట్రిక్ తప్పిన సుబ్బరావుగాడ సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొనటం వల్ల చదువు మానేయాలని అనుకోవటం జరిగింది. ఆపై ఇంటర్మీడియట్ చేరి మానేద్దాలమనుకొనే పరిస్థితి. ఎలాగోలా ఇంటర్ పూర్తి చేసి రామకృష్ణ మిషన్లో చేరిపోవాలను కున్నారు. మద్రాసుకు వెళ్లి. అక్కడ ఉపనిషత్తులు, ఖురాన్, బైబిల్చదువుకున్నారు. ఈ క్రమంలోనే ఆయన సన్యాసిగా మారిపోయారు. ఇందుకు రామకృష్ణ మఠం అధ్యక్షులని సంప్రదిస్తే, తల్లి అనుమతి తీసుకోవాలని అన్నారట. ఈ విషయం పై అమ్మని సంప్రదిస్తే అందుకు ఆమె అంగీకరించలేదు. దీంతో ఎలాగైనా రామకృష్ణ మఠంలో చేరుకోవాలని సేవలందించాలని తిరిగి మఠంఅధ్యక్షులని సంప్రదిస్తే, మఠంలో డాక్టర్ల కొరత ఉన్నందున ఆ చదువు పూర్తిచేసి రావాలని సూచించారు. దానికి తల్లి అనుమతి అవసరం లేదని చెప్పారు.

అయితే ఇంటర్ మీడియట్లో లెక్కలు బాగా చేసే సుబ్బారావు అయితే ఇప్పట్లా సైన్స్ గ్రూపులో ఎంపిసిలు బైపిసిలు లేక పోవటంతో ఆయన ఎంబిబిఎస్‌లో చేరారు. ఈ సమయంలోనే సహాయ నిరాకరణ ఉద్యమం వచ్చింది. ఈ సమయంలో గాంధీ పిలుపును అందుకుని విదేశీ వస్తు బహిష్కరణలో భాగంగా కళాశాలలో అందించే విదేశాలలో తయారైన తెల్లకోటుకు బదులుగా స్వదేశంలో సిద్ధం చేసిన తెల్ల ఖాదీ కోటు వేసుకుని తరగతులకు వెళ్లేవారు. ఈ సమయంలో సర్జరీ ప్రొఫెసర్ ఎమ్ సి బ్రాడ్ ఫీల్డ్ సుబ్బారావుని ఉద్దేశించి.. వెయిట్ అంటిల్డ్ గాంధీజీ బికమ్ వైశ్రాయ్ అని వ్యాఖ్యానించడంతో వెనువెంనే స్పందించిన ఆయన విల్ నాట్ బి కండెన్‌స టు బి ఎ వైశ్రాయ్ ...మీ రాజ్యంలో వైశ్రాయ్ లాంటి చిన్న స్థాయి పదవికి మా దేశంలోని గాంధీ కుంచించుకు పోరు అని ధీటైన సమాధానం చెప్పారు. దీంతో ఖంగుతిన్న ఆయన మేనేజ్‌మెంటుకు ఫిర్యాదు చేయటంతో ఎంబిబిఎస్ పూర్తయ్యాక ఇవ్వాల్సిన డాక్టర్ సర్టిఫికెట్ బదులుగా ఎల్ ఎం ఎస్ కోర్సు పూర్తి చేసినట్లు ఓ సర్టిఫికెట్ కోర్సుకు సంబంధించిన సర్టిఫికేట్ ఇచ్చిపంపేసారంటే ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో అలోచించొచ్చు.

ఈ క్రమంలోనే తన కళ్ల ముందే అన్నయ్య ఫ్లూ వ్యధితో చనిపోవటం, ఆపై తమ్ముళ్లు కూడా ఇదే వ్యధి బారిన పడటంతో ఎలాగైనా ఈ వ్యాధికి ఔషదాలు కనుక్కోవాలని నిర్ణయించుకున్నారు. ఆ తపనతో కష్టపడి ఇంగ్లాండ్ వెళ్లారు. అక్కడ స్ట్రాంగ్ అనే ప్రొఫెసర్ సుబ్బరావు తప్పన చూసి. ఇక్కడ పరిశోధనా అవకాశాలు తక్కువ. అమెరికా వెళితే అవకాశాలు మరిన్ని పొందొచ్చని సలహా ఇచ్చారు. దీంతో అమెరికాలో అడుగుబెట్టిన సుబ్బారావుగారు తనకు వచ్చిన స్కాలర్ షిప్ తక్కువే అయినా చిన్న చిన్న ఉద్యోగాలు చేసారు. ఆసుపత్రులలో వార్డుబాయ్‌గా చేరారు. రోగుల మల మూత్రాలను సైతం ఎత్తి తన సేవానిరతిని చాటుకునేవారాయన. అలాగే తన లక్ష్యాలను చేరుకునేందుకు, ప్రయోగాలకు కావలసిన రసాయనాలు కొనుగోళ్లకు కమ్మరి కొలిమి ఇనుమును కొట్టడం, కొలిమి ఊదటం తదితర పనిచేసి కొంత మొత్తాన్ని సంపాదిస్తూ, పరిశోధనలకే ఖర్చు చేసారు. శరీరంలోని కండరాల నిర్మాణం, పనిచేసే నాటిసిద్ధాంతాలను విభేదిస్తూ, తన సహచరుడు ఫిస్క్ అనే ఆయనతో కండరాలు పనిచేసేందుకు ఫాస్పేట్ (ఏటిపి) అవసరమని నిరూపించగలిగారు.

అప్పటికే మహాత్మాగాంధీ, రామకృష్ణ మఠం ప్రభావంతో పేదలు ఎదుర్కొంటున్న వ్యాధులకు ఔషదాలు తయారీకి నడుబిగించారు. ఈ క్రమంలో రక్త లేమిని ఎదుర్కొనేందుకు ఫోలిక్యాసిడ్ రూపకల్పన చేసారు. అప్పటికే ఒక గ్రాము ఫోలిరక్ యాసిడ్ కోసం జంతువు కాలేయాలు అనేక టన్నుల అవసరమైన విషయాన్ని గుర్తించారు. 2000 డాలర్లు అయ్యేది. ఈక్రమంలో తన సొంత ప్రయోగ శాలలో కెమికల్గా ఫోలిక్ యాసిడ్ కోసం అనేక ప్రయోగాలు చేసారు. 1 గ్రాము ఫోలిక్ యాసిడ్ తయారీని 15 సెంట్లుకే తయారుచేయటంతో సుబ్బారావుగారి పేరు మారుమ్రోగిపోయింది. దీనివల్ల అధికంగా కంపునీల నుంచి పొందవచ్చు. కాని ఆయన లబ్ది పొందలేదు. ఇక్కడితో ఈ పరిశోధనలు ఆపలేదు. మరికొంత ఎక్కువ పరిశోధనలు కనుక్కోవాలి అనే తపనతో పెన్సిలిన్, టెట్రోమైసన్త ప్రభావం తక్కువగా ఉంటుందని తెలుసుకుని ఏరోమైసిన్ అనే మందును కనుకోవటం జరిగింది. ఏరోమైసిన్ నుండి తయారైన టెట్రామైసన్ చారిత్రాత్మకంగా యాంటిబైటిక్. దానితో కోట్లమంది రోగాలు నయమయ్యాయి. 1948లో ఆయన చనిపోయిన తరువాత ఇది ఉపయోగంలోకి వచ్చింది. టెట్రాసైక్లిన్, ఆపై. డాక్సిసైక్లిన్ కనుక్కున్నారు. 1994లోగుజరాత్లో ప్లేగుని ఎదుర్కొనడానికి తొలగించటానికి ఉపయోగపడింది. మలేరియాకు కూడా ఇది బాగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. భావితరాలకు ఉపయుక్తమైన ఔషదాలను కనుక్కొన్న ద్రష్ట సుబ్బారావుగారు అనటంతో సందేహం లేదు.

రేపు తరువాయి భాగం

Dwaraka



ఫేస్‌బుక్ వధువు వద్దంటున్న వరుడు

న్యూఢిల్లీ: వాట్సాప్, ఫేస్బుక్లను విపరీతంగా వాడుతున్న అమ్మాయిలు కొంచెం జాగ్రత్తగా వుండాలి. ముఖ్యంగా పెళ్లి కావాల్సిన అమ్మాయిలు వాటికి కొంచెం దూరంగా ఉండండి. ఎందుకంటారా? ఇప్పుడు ట్రెండ్ మారింది. సోషల్ మీడియాను వ్యసనంగా మార్చుకున్న అమ్మాయిలను పెళ్లి చేసుకునేందుకు అబ్బాయిలు ఆసక్తి చూపించడం లేదట. ఇప్పటికే ఈ విషయాన్ని పేర్కొంటూ మ్యాట్రిమోనియల్ ప్రకటనలు కూడా వస్తున్నాయట.

పశ్చిమ బెంగాల్‌కు చెందిన అబ్బాయిలు ఈ విషయం గురించి గుచ్చి గుచ్చి అడుగుతున్నారట. ఒకవేళ అమ్మాయి ఫేస్‌బుక్, వాట్సాప్‌కు అడిక్ట్ అయి ఉంటే.. తమ వైవాహిక జీవితంలో సమస్యలు వచ్చే అవకాశముందని వారు చెబుతున్నారు. ప్రస్తుతం నిపుణులు చెబుతున్నదాని ప్రకారం ఇది అక్షరాలా నిజం. ఎక్కువగా ఫేస్‌బుక్, వాట్సాప్ వాడుతుండటం వల్ల భర్తను, పిల్లలను నిర్లక్ష్యం చేసే పరిస్థితులు వస్తాయని కొన్ని సర్వేల్లో తేలింది. ఇది దృష్టిలో పెట్టుకునే ఇలాంటి ప్రకటనలు పుట్టుకొస్తున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.



ఆర్థిక ఫలితాల్లో టీసీఎస్ నిరుత్సాహం



- 3.6 శాతం తగ్గిన నికర లాభం
- మూడో త్రైమాసికంలో రూ.6,531 కోట్లుగా నమోదు
- ఆదాయం రూ.30,904కోట్లుగా నమోదు
- గత ఏడాది ఇదే కాలానికి రూ.29,735 కోట్ల ఆదాయం
- డిసెంబర్ త్రైమాసికంలో 12,534 మంది ఉద్యోగుల నియామకం


న్యూఢిల్లీ: ప్రముఖ ఐటీ సంస్థ టీసీఎస్ తాజాగా డిసెంబర్‌తో ముగిసిన మూడవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఈ త్రైమాసికానికి నికరలాభం 3.6శాతం తగ్గి రూ.6,531 కోట్లుగా నమోదైంది. గత ఏడాది ఇదే సమయంలో రూ.6,778కోట్ల నికర లాభం వచ్చింది. ఈ విషయాన్ని కంపెనీ బీఎస్ఈకి ఇచ్చిన సమాచారంలో పేర్కొంది. సంస్థ కార్యకలాపాలతో వచ్చిన ఆదాయం రూ. 30,904 కోట్లుగా నమోదైంది. గత ఏడాది ఇదే కాలానికి రూ.29,735 కోట్ల ఆదాయం వచ్చింది. ప్రతి షేర్‌కు రూ.7 డెవిడెండ్‌ను ప్రకటించింది. భవిష్యత్తులో మరింత మెరుగ్గా వ్యాపారాన్ని నిర్వహించి బలమైన వృద్ధిరేటును నమోదు చేస్తామనే నమ్మకాన్ని ప్రకటించింది. కాగా కొత్త ఒప్పందాలు చేసుకున్నామని.. రిటైల్ రంగంలో డిమాండ్ పెరిగిందని సీవోవో ఎన్.గణపతి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈసారి టీసీఎస్ ఆదాయాన్ని పరిశీలిస్తే డిజిటల్ వ్యాపారంలో ఆదాయాల్లో 40శాతం అభి వృద్ధి కనిపించింది. కంపెనీ మొత్తం ఆదాయంలో ఈ విభాగం వాటా 22.1శాతం. డిసెంబర్ త్రైమాసికంలో 12,534 మంది ఉద్యోగులను నియమించినట్లు పేర్కొంది. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,90,880కు చేరిందని సంస్థ తెలిపింది. ఫైనాన్స్, కాస్ట్‌లకు ముందు కంపెనీ లాభాలు 2 శాతం పెరిగి రూ.8651 కోట్లుగా ఉన్నట్టు టీసీఎస్ పేర్కొంది. 50 మిలియన్ ప్లస్ డాలర్ల బ్యాండ్‌లో ముగ్గురు క్లయింట్లను, 20 మిలియన్ ప్లస్ డాలర్ల బ్యాండ్‌లో ఏడుగురిని, 10 మిలియన్ ప్లస్ డాలర్ల బ్యాండ్‌లో తొమ్మిది మందిని, 5 మిలియన్ ప్లస్ డాలర్ల బ్యాండ్‌లో 15 మంది క్లయింట్లను చేర్చుకున్నట్టు టీసీఎస్ పేర్కొంది. ఈ క్వార్టర్‌లో తాము తొలిసారి 50 మిలియన్ ప్లస్ డాలర్ల డీల్‌పై సంతకం చేసినట్టు టీసీఎస్ సీఈవో, ఎండీ రాజేష్ గోపినాథన్ తెలిపారు. డిజిటల్ టెక్నాలజీస్‌లో తాము ఎంతో కీలకమైన మైలురాయిని అధిగమించినట్టు పేర్కొన్నారు. కన్సాలిడేటెడ్ బేసిస్‌లో మొత్తం ఉద్యోగుల సంఖ్య క్యూ3లో 39,0880కి పెరిగింది. స్థూలంగా కంపెనీలోకి తీసుకున్న ఉద్యోగులు 12,534 మంది ఉండగా... నికరంగా 1,667 మంది ఉన్నారు.

11-1-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	33,630.72
గరిష్ఠం	33,850.21
కనిష్ఠం	33,621.67
ముగింపు	**34,503.49**
మార్పు (పా)	70.42
మార్పు (శా)	0.17

నిఫ్టీ	
ఆరంభం	10,469.40
గరిష్ఠం	10,513.00
కనిష్ఠం	10,441.45
ముగింపు	**10,651.20**
మార్పు (పా)	19.00
మార్పు (శా)	0.18

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,118.83	+19.55	+0.18
S&P BSE SENSEX Next 50	37,614.08	+84.28	+0.22
S&P BSE 100	11,184.38	+20.57	+0.18
S&P BSE Bharat 22 Index	3,811.90	-5.60	-0.15

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
IDFCBANK	68.55	+5.25	+8.29
PRAJIND	127.95	+8.70	+7.30
SYMPHONY	2144.60	+143.80	+7.19
EROSMEDIA	253.55	+16.75	+7.07
ABAN	267.85	+17.35	+6.93

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
FORTIS	149.00	-13.35	-8.22
VIDEOIND	24.00	-1.25	-4.95
TATASPONGE	1153.65	-44.65	-3.73
CONCOR	1427.05	-42.80	-2.91
ALKEM	2282.80	-64.90	-2.76

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
IBULHSGFIN	1228.80	179.97	1476910
INFY	1075.60	141.74	1315369
ABAN	267.85	121.55	4491189
RBLBANK	534.50	112.31	2089838
JINDALSTEL	267.50	84.09	3157883

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.4833	యూరో	76.5418
యన్	56.5500	పౌండ్	86.4071

భారత పెట్టుబడులకు వియత్నాం ఆహ్వానం
చైనా తీవ్ర ఆగ్రహం



బీజింగ్: వివాదాస్పద దక్షిణ చైనా సముద్రం అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ ప్రాంతంలోని ఆయిల్, సహజ వాయువు సెక్టార్‌లో పెట్టుబడులు పెట్టాలని భారత్‌ను వియత్నాం ఆహ్వానించగా.. చైనా అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.

భారత్‌లోని వియత్నాం రాయబారి టాన్ సిన్హ్ తాన్ ఆన్ మంగళవారం భారత న్యూస్ ఛానెల్‌తో మాట్లాడుతూ.. దక్షిణ చైనా సముద్రంలో భారత్ పెట్టుబడులు పెట్టాలని తమ దేశం ఆహ్వానిస్తోందన్నారు. దీనిపై చైనా అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దక్షిణ చైనా సముద్రంలో చైనా హక్కులను, ప్రయోజనాలను భంగం కలిగించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని ఆ దేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి లూ కాంగ్ పేర్కొన్నారు. శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీసే ఈ అంశాన్ని ఎంత మాత్రం సహించబోమని తెలిపారు. అభివృద్ధి కోసం పొరుగుదేశాలు ద్వైపాక్షిక సంబంధాలు కలిగి ఉండడాన్ని మాత్రం తాము ఏమాత్రం వ్యతిరేకించబోమని చెప్పారు.

దక్షిణ చైనా సముద్రంలో వియత్నాం పేర్కొన్న ప్రాంతాల్లో భారత్‌కు చెందిన ఓఎన్‌జీసీ చమురు కోసం అన్వేషణలు సాగించడాన్ని ఇప్పటికే చైనా వ్యతిరేకిస్తోంది. అయితే, ఇది వాణిజ్య కార్యకలాపాల్లో భాగమని, వివాదంతో తమకు సంబంధం లేదని భారత్ పేర్కొంటోంది. వ్యూహాత్మకంగా కీలకమైన దక్షిణ చైనా సముద్రంలో ఏటా లక్ష కోట్ల డాలర్ల వాణిజ్యం జరుగుతుంటుంది. పైగా ఈ ప్రాంతంలో చమురు, గ్యాస్ నిక్షేపాలు అపారంగా ఉన్నాయని భావిస్తున్నారు. అయితే, ఈ ప్రాంతం తమదే అని చైనా పేర్కొంటుండగా.. వియత్నాం, ఫిలిప్పైన్స్, మలేసియా, బ్రూనై, తైవాన్‌లు కూడా తమకు అందులో వాటా ఉందని వాదిస్తున్నాయి. దీంతో ఈ ప్రాంతంపై దీర్ఘకాలంగా వివాదం నెలకొంది.

ఫ్యాషన్ ట్రెండ్స్‌ను మోసుకొచ్చిన అమెజాన్



ముంబై: నూతన సంవత్సరం సందర్భంగా ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్ ఫ్యాషన్ ట్రెండ్స్‌ను వినియోగదారుల కోసం మోసుకొచ్చినట్లు తెలిపింది. ప్రస్తుత వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా రంగులు, ఫ్యాషన్లతో కూడిన వస్త్ర ప్రపంచాన్ని వారి ముంగిట్లో ఉంచినట్లు తెలిపింది. ఈ సందర్భంగా అమెజాన్ ఫ్యాషన్ క్రియేటివ్ డైరెక్టర్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ మహిళల అభిరుచులకు అనుగుణమైన దుస్తులను వారి స్టయిల్స్‌కు అనుగుణంగా తీర్చిదిద్దిన బ్రాండ్లను అందుబాటులోకి తీసుకువచ్చాం. వీటిలో లోగో టీస్, ట్రాక్ ప్యాంట్స్, పోలో నెక్ షర్ట్స్ లాంటివి కూడా ఉన్నాయన్నారు. అమెరికానా కల్చర్‌కు అనుగుణంగా రూపొందించిన బోల్డ్ కలర్స్, రిలాక్స్‌డ్ సిల్‌హ్యాట్టెస్ వస్త్ర శ్రేణిని అందిస్తున్నట్టు తెలిపారు.

ట్రావెల్ హ్యాకర్ గైడ్‌ను విడుదల చేసిన కయాక్



ముంబై: నూతన సంవత్సరంలో భారతీయ ప్రయాణికులు మరింత విశ్వాసంతో ప్రయాణించేందుకు ట్రావెల్ సెర్చ్ ఇంజన్ ట్రావెల్ హ్యాకర్ గైడ్‌ను విడుదల చేసింది. ఈ గైడ్‌ను 1.5 బిలియన్లకు మించిన వార్షిక ప్రయాణాలను శోధించి కాయక్ రూపొందించింది. నూతన సంవత్సరంలో తమ తదుపరి పర్యటనకు వేచి చూస్తున్న ప్రయాణికులు వినియోగించుకునేందుకు ఇది ఉపయుక్తంగా ఉంటుందని తెలిపింది. ఆధునిక గమ్యస్థానాలు, ప్రయాణ చిట్కాలు, ప్రజాదరణ పొందిన టాప్ ట్రెండింగ్ పర్యాటక కేంద్రాల గురించి ఈ గైడ్ అత్యుత్తమ సూచనలు, సలహాలను అందిస్తుంది. కయాక్ ఇండియా – మిడిల్ ఈస్ట్ ప్రాంతీయ మేనేజరు అభిజిత్ మిశ్రా మాట్లాడుతూ ట్రావెల్ హ్యాకర్ గైడ్ అనేది భారతీయ ప్రయాణికులకు పలు ప్రయోజనాలను అందించే ఉపకరణంగా మేము భావిస్తున్నాం. భారతీయ ప్రయాణికులు అత్యుత్తమ సమాచారాన్ని పొందటం ద్వారా తమ ప్రయాణాన్ని రూపొందించుకునేందుకు సహకరిస్తుందని భావిస్తున్నామని తెలిపారు.

శివకాశిలో కొనసాగుతున్న బంద్

- ఈ దీపావళికి టపాసులు కష్టమే
- ముంబై, ఢిల్లీలో టపాసుల విక్రయం నిషేధం
- నిషేధాన్ని ఎత్తివేయాలంటూ 15 రోజులుగా బంద్
- రోడ్డున పడ్డ లక్షల మంది కార్మికులు



న్యూఢిల్లీ: శివకాశి టపాసుల తయారీ ఈ ఏడాది కష్టమేనేమో! దీపావళి నాటికి శివకాశి టపాసులు ప్రజలకు అందుబాటులోకి రావడం అనుమానమే అనిపిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోకపోతే దీపావళి టపాసుల మోత పెద్దగా వినిపించేలా లేదు. శివకాశిలో టపాసుల తయారీ కేంద్రాల బంద్ ఇందుకు కారణం. గత 15 రోజులుగా ఈ బంద్ కొనసాగుతోంది. దీంతో లక్షల మంది కార్మికులు రోడ్డున పడ్డారు.

ముంబై, ఢిల్లీ నగరాల్లో టపాసుల విక్రయాన్ని నిషేధించిన సంగతి తెలిసిందే. దీంతో బాణసంచా వ్యాపారం పూర్తిగా తగ్గిపోయింది. దీంతో ఈ నిషేధాన్ని ఎత్తివేయాలంటూ దాదాపు 15 రోజులుగా శివకాశిలో బంద్ జరుగుతోంది. నిరసనలో భాగంగా 950 పరిశ్రమలు మూతపడిన కారణంగా దాదాపు 4 లక్షల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. ఇప్పటి వరకు రూ. 250 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఈ బంద్ ప్రభావంతో ఈ ఏడాది దీపావళి నాటికి టపాసుల తయారీ తగ్గే అవకాశం ఉంది. ఒకవేళ బంద్ ఇలాగే కొనసాగితే టపాసుల సరఫరా సాధ్యం కాదని వ్యాపారులు అంటున్నారు.

ఫ్లిప్‌కార్ట్ మార్క్యూ స్మార్ట్‌టీవీ, ఏసీలు



న్యూఢిల్లీ: ఒకపక్క ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా అన్ని బ్రాండ్ల ఎలక్ట్రానిక్ వస్తువులను అమ్ముతూనే, మరోవైపు సొంతంగా ఓ ప్రైవేట్ లేబుల్ ద్వారా ఎలక్ట్రానిక్ వస్తువులను ఫ్లిప్‌కార్ట్ తయారుచేస్తోంది. మార్క్యూ అనే ఈ లేబుల్తో ఇప్పటికే మైక్రోవేవ్ ఓవెన్లు, టీవీలు, వాషింగ్ మెషీన్లను ఫ్లిప్కార్ట్ అమ్ముతోంది. తాజాగా ఇదే బ్రాండ్‌తో హెచ్డీఆర్ స్మార్ట్ టీవీ, ఏసీలను అమ్మేందుకు ఫ్లిప్కార్ట్ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు కన్స్యూమర్ ఎలక్ట్రానిక్ షో 2018లో వీటిని ఆవిష్కరించింది. 32 ఇంచుల హెచ్డీఆర్ స్మార్టీవీ మే నెలలో అందుబాటులోకి వస్తుందని ఫ్లిప్కార్ట్ ప్రైవేట్ లేబుల్ హెడ్ ఆదర్శ్ మీనన్ వెల్లడించారు. అలాగే 'ఇన్నోకూల్' రేంజ్‌తో 4 రకాల వేరియంట్లలో ఏసీలను కూడా ఫ్లిప్‌కార్ట్ అందుబాటులోకి తీసుకురానుంది. ప్రత్యేకంగా భారత ప్రజల అవసరాల కోసమే ఈ ఉత్పత్తులను డిజైన్ చేసినట్లు ఆదర్శ్ మీనన్ పేర్కొన్నారు.

పతంజలిలో ఫ్రాన్స్ కంపెనీ పెట్టుబడి

న్యూఢిల్లీ: కేవలం స్వదేశీ పేరుతో అనతి కాలంలోనే వేల కోట్ల సామ్రాజ్యాన్ని విస్తరించుకున్న పతంజలి.. ఇప్పుడు గ్లోబల్ లెవల్లో హాట్ ప్రాపర్టీగా మారిపోయింది. ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ కంపెనీ లూయిస్ విటన్ లేదా ఎల్‌వీఎంహెచ్.. పతంజలి ఆయుర్వేదలో 50 కోట్ల డాలర్లు (సుమారు రూ.3250 కోట్లు) పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నది. పతంజలి అధికార ప్రతినిధి ఎస్‌కే గుప్తా తిజరావాలా ఈ విషయాన్ని ట్విట్టర్‌లో వెల్లడించారు. విదేశీ టెక్నాలజీని వాడుకుంటున్నట్లే మన దేశ లబ్ధి కోసం విదేశీ నిధులు వాడుకోవడానికి కూడా తాము ఏమాత్రం వెనుకాడబోమని సంస్థ ఎండీ ఆచార్య బాలకృష్ణ అన్నట్లు తిజరావాలా చెప్పారు. అయితే పెట్టుబడులకు ఓకేగానీ అందుకు ప్రతిగా కంపెనీలో వాటాలు మాత్రం ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు.

ప్రైస్ వాటర్ హౌస్ నెట్‌వర్క్‌పై సెబీ నిషేధం

ముంబై: సత్యం కుంభకోణం వ్యవహారం 9 ఏళ్ల తరువాత మళ్లీ తెరమీదకు వచ్చింది. ఈ స్కామ్‌కు సంబంధించి ప్రముఖ ఆడిటింగ్ సంస్థ ప్రైస్ వాటర్ హౌస్ నెట్‌వర్క్‌పై సెబీ నిషేధం విధించింది. రెండేళ్ల పాటు ఈ నిషేధం వర్తిస్తుంది.అంతేకాక ఈ కంపెనీ పదమూడు కోట్ల రూపాయల జరిమానా, వడ్డీ కింద మరో పద్నాలుగు కోట్ల రూపాయలు చెల్లించాలని కూడా ఆదేశిచింది. ఈ కంపెనీ ఆడిటర్లు గోపాటకృష్ణన్, వల్లూరి శ్రీనివాస్‌లపై మూడేళ్ల బ్యాన్ విధించింది. సత్యం కంపెనీలో ఎనిమిది వేల కోట్ల స్కామ్‌కు సంబందించి ఈ కంపెనీ బాధ్యత నేపథ్యంలో సెబీ ఈ ఆదేశాలు ఇచ్చిందని ఆంగ్ల మీడియా కథనం. ఈ సంస్థ దేశంలోని సెబీతో లిస్ట్ అయిన ఏ కంపెనీ ఆడిటింగ్ బాధ్యతలు నిర్వహించడానికి ఇకపై వీలుండదు.

న్యూక్లియర్ ఎనర్జీ భవిష్యత్తు అంశంపై పోటీ




హైదరాబాద్: అణు ఇంధన ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఉద్యమంలో భాగంగా నగరంలోని పికెట్‌లోగల డేవిడ్ మెమోరియల్ హైస్కూల్‌లో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలో చిన్నారులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏడవ తరగతికి చెందిన విద్యార్థి బి శివరాజ్ మొదటి స్థానంలో నిలవగా, 10 వ తరగతి విద్యార్థి అఖిల్ రెడ్డి రెండవస్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా స్కూలు ప్రిన్సిపల్ వసుంధరా జ్యోతి మాట్లాడుతూ ఇటువంటి పోటీలు చిన్నారులలోని సృజనాత్మకతను వెలికితీస్తాయని, న్యూక్లియర్ ఎనర్జీ గురించి చిన్నారులు తమ చిత్రాలలో చక్కగా చూపించారని అన్నారు.

దూసుకుపోతున్న ట్రంప్ టవర్స్

న్యూఢిల్లీ: ట్రంప్ టవర్స్ భారత్‌లో దూసుకుపోతుంది. లాంచైనా తొలి రోజే ట్రంప్ టవర్స్ ప్రాజెక్ట్ కింద రియాల్టీ సంస్థ ఎం3ఎం ఇండియా 20 లగ్జరీ అపార్ట్‌మెంట్లను విక్రయించింది. వీటి విలువ రూ.150 కోట్లు. ఈ ప్రాజెక్టులో భాగంగా 250 యూనిట్లను విక్రయించి రూ.2500 కోట్లను సేకరించాలని ఎం3ఎం సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. రియాల్టీ సంస్థలు ఎం3ఎం ఇండియా, ట్రిబెకా డెవలపర్స్ ద్వారా ఉత్తర భారత్‌లో గ్లోబల్ రియాల్టీ బ్రాండు ట్రంప్ టవర్స్ తన కార్యకలాపాలు సాగిస్తోంది. 'ట్రంప్ టవర్స్ ఢిల్లీ ఎన్‌సీఆర్' పేరుతో ఈ ప్రాజెక్ట్‌ను రూ.1200 కోట్లతో ఎం3ఎం ఇండియా అభివృద్ధి చేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌ను మార్కెట్ చేయడానికి ట్రిబెకా డెవలపర్స్‌కు మాత్రమే ఎక్స్‌క్లూజివ్ హక్కులు కలిగి ఉన్నాయి. లాంచ్ అయిన తొలి రోజే గుర్గావ్‌లోని ఐకానిక్ ట్రంప్ టవర్స్‌లో రూ.150 కోట్ల విక్రయాలు జరిపినట్టు ఎం3ఎం ఇండియా డైరెక్టర్ పంకజ్ బన్సాల్ తెలిపారు. మొత్తం 250 అల్ట్రా లగ్జరీ రెసిడెన్స్‌లను ట్రంప్ టవర్స్ పేరు మీదుగా ఎం3ఎం, ట్రిబెకా అభివృద్ధి చేస్తోంది. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కావడంతో ప్రస్తుతం ట్రంప్ టవర్స్‌ను డొనాల్డ్ ట్రంప్ జూనియర్ నడిపిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో అభివృద్ధి చేస్తున్న లగ్జరీ రెసిడెన్స్‌ల ధర రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల మధ్యలో ఉన్నాయి.


స్టాక్ మార్కెట్ రికార్డు ముగింపు



ముంబై: దేశీయ మార్కెట్లు గురువారం ఆసక్తిగా సాగాయి. కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఆరంభ ట్రేడింగ్‌లో మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీంతో లాభనష్టాల్లో ఊగిసలాడిన సూచీలు.. కాసేపటికి మళ్లీ లాభాల బాటపట్టింది. మధ్యాహ్నం సమయంలో మళ్లీ ఒడుదొడుకులకు లోనైన సూచీలు గరిష్ఠ స్థాయిల నుంచి వెనక్కి వచ్చాయి. అయితే చివరకు లాభాలను నిలబెట్టుకుని కొత్త రికార్డులను సాధించాయి. గురువారం ఉదయం లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్ మదుపర్ల అప్రమత్తతతో కాసేటికే నష్టాల్లోకి జారకుంది. అయితే ఆ వెంటనే కోలుకుని లాభాల బాట పట్టింది. ఒకానొక దశలో 110 పాయింట్లకు పైగా లాభంతో ట్రేడ్ అయ్యింది. కాగా.. చివరి గంటల్లో మళ్లీ ఒడుదొడుకులు ఎదురవడంతో జోరు తగ్గించింది. చివరకు 70 పాయింట్లు లాభపడి 34,509 వద్ద సరికొత్త రికార్డులో ముగిసింది. అటు నిఫ్టీ కూడా స్వల్పంగా 19 పాయింట్ల లాభంతో 10,651 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.63.68గా కొనసాగుతోంది. ఎన్ఎస్ఈలో ఇన్ఫోసిస్, ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఎయిర్‌టెల్, కొటక్‌మహీంద్రా బ్యాంకు, ఐషర్ మోటార్స్ షేర్లు లాభపడగా.. విప్రో, ఇండస్‌ఇండ్ బ్యాంకు, అంబుజా సిమెంట్, సిప్లా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టపోయాయి.

12 బ్యాంకుల మొబైల్ యాప్స్‌కు భద్రత ముప్పు
కస్టమర్లకు హెచ్చరిక సందేశాలు

- సురక్షిత విధానంలో మొబైల్ బ్యాంకింగ్ యాప్స్ వినియోగించాలి
- ఖాతాదారులకు బ్యాంకుల సూచన
- జాబితాలో యాక్సిస్, హెచ్ డీఎఫ్‌సీ, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ సహా పలు ఇతర యాప్స్



న్యూఢిల్లీ: 12 బ్యాంకుల ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ అప్లికేషన్లకు సెక్యూరిటీ ముప్పు ఉందంటూ బయటపడడంతో ఆయా బ్యాంకులు తమ కస్టమర్లకు హెచ్చరిక సందేశాలు పంపిస్తున్నాయి. మొబైల్ బ్యాంకింగ్ ను సురక్షిత విధానాల్లో నిర్వహించాలని సూచిస్తున్నాయి. 232 బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు చెందిన ఆండ్రాయిడ్ యాప్స్ ను ట్రోజన్ మాల్వేర్ లక్ష్యంగా చేసుకున్నట్టు సైబర్ భద్రతా ఉత్పత్తుల సంస్థ క్విక్ హీల్ సెక్యూరిటీ ల్యాబ్స్ గుర్తించింది. దీంతో బ్యాంకులు మాల్వేర్ పై హెచ్చరిస్తూ తమ ఖాతాదారులకు సందేశాలు పంపిస్తున్నాయి.


ఆండ్రాయిడ్ బ్యాంకర్ ఏ9480 పేరుతో పిలిచే ఈ మాల్వేర్ ను కస్టమర్ల లాగిన్ వివరాలు కొట్టేయడానికి, వారి మొబైల్ కు వచ్చే ఎస్ఎంఎస్ లను హైజాక్ చేసేందుకు, నకిలీ నోటిఫికేషన్లు పంపేందుకు వీలుగా డిజైన్ చేసినట్టు క్విక్ హీల్ గుర్తించింది. నకిలీ ఫ్లాష్ ప్లేయర్ యాప్ ద్వారా ఈ మాల్వేర్ చొరబడుతున్నట్టు తేలింది. క్విక్ హీల్ తన జాబితాలో పేర్కొన్న భారత బ్యాంకుల యాప్స్ ను చూస్తే... యాక్సిస్ మొబైల్, హెచ్ డీఎఫ్ సీ మొబైల్ బ్యాంకింగ్, ఎస్ బీఐ ఫ్రీడమ్ ప్లస్(ఎస్ బీఐ ఎనీవేర్), హెచ్ డీఎఫ్ సీ క్విక్ బ్యాంకు, ఐసీఐసీఐ బ్యాంకు ఐ మొబైల్, ఐడీబీఐ బ్యాంక్ గో మొబైల్ ప్లస్, ఐడీబీఐ బ్యాంకు అభయ్, ఐడీబీఐ బ్యాంక్ గో మొబైల్, ఐడీబీఐ ఎంపాస్ బుక్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఎం పాస్ బుక్, యూనియన్ బ్యాంకు మొబైల్ బ్యాంకింగ్, యూనియన్ బ్యాంకు కమర్షియల్ క్లయింట్స్ యాప్ ఉన్నాయి.

లార్జ్ షార్ట్ ఫిల్మ్ విజేత 'మా'



ముంబై: ప్రముఖ రాయల్ స్టేజ్ బరెల్ తాజాగా లార్జ్ షార్ట్ ఫిలిమ్స్ విభాగంగా నిరంజన్‌ల్యంగర్ రూపొందించిన చిత్రం మాను ఎంపికచేసింది. ఈ చిత్రంలో నీనా కుమార్ కులకర్ణి, డినో మారియా, వైవాన్ షహతె తదితరులు నటించారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన కొడుకు, ఆవేదనచెందే అతని తల్లికి సంబంధించిన కథతో ఈ చిత్రం నడుస్తుంది. ఈ చిత్రంలో అన్నయ్య తన తమ్ముడిని డ్రగ్స్ నుంచి విముక్తుడిని చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంటాడు. తల్లి కూడా కుమారునికి సహాయంగా ఉంటూ అతనికి తగిన చికిత్స అందిస్తుంటుంది. ఈ సందర్భంగా పెర్నాడ్ రికార్డ్ ఇండియా మార్కెటింగ్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ రాజా బెనర్జీ మాట్లాడుతూ మా ప్లాట్ ఫారం రాయల్ స్టాగ్ బారెల్‌పై లార్జ్ షార్ట్ ఫిలిమ్స్ ఎంపికచేయడం ఆనందంగా ఉందన్నారు.

పియర్‌లో పుష్కలంగా ప్రోబయాటిక్



హైదరాబాద్: మధుమేహం, రక్తపోటు నియంత్రణలో పియర్ కీలక పాత్రను పోషిస్తుందని విట్రో అధ్యయనంలో తేలింది. స్టార్కిమ్సన్ పియర్‌లను ఆహారంలో భాగంగా తీసుకోవటం ద్వారా హైపర్ గ్లెసీమియా, హైపర్‌టెన్షన్, అల్సర్ బ్యాక్టీరియాలను నియంత్రించుకునే అవకాశం ఉంటుందని నూతన విట్రో ఇంటర్నేషనల్ మార్చి నెల సంచికలో వెల్లడించింది. డకోటా స్టేట్ యూనివర్సిటీలో ప్లాంట్ సైన్స్ విభాగంలో పరిశోధనలకు సంబంధించిన వ్యాసాలను రచించే ప్రముఖ రచయిత డాక్టర్ దిపాయాన్ ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. మానవ శరీరంలో ఇన్‌ఫెక్షన్‌కు కారణమయ్యే బ్యాక్టీరియాలు జీర్ణవ్యవస్థకు సంబంధించిన వ్యాధులను కలుగజేస్తుండగా, వాటిని నియంత్రించటంలో పియర్ రకాలు సహకరిస్తాయని గుర్తించారు. దీనితో పాటు పియర్స్‌లో ప్రోబయాటిక్ సామర్థ్యం గురించి చేసిన అదనపు అధ్యయనంలో పలు కీలక విషయాలు వెల్లడయ్యాయి.

అవినీతిని నిరూపించకపోతే రాజకీయ సన్యాసం

- సోలార్ విద్యుత్ ప్రాజెక్టుల్లో అవినీతి
- నిరూపించేందుకు సిద్ధం
- చర్చకు ఎక్కడైనా ఓకే
- సీఎల్పీ ఉప నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : సోలార్ పవర్‌ప్లాంట్ల కేటాయింపులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని సీఎల్పీ ఉపనేత, మాజీమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా కమిషన్లు మాట్లాడుకుని పెద్ద, పెద్ద కంపెనీలు దాఖలు చేసిన టెండర్లను కాదని, 20 శాతం తక్కువకు టెండర్‌కు కోడ్ చేసిన బీహెచ్‌ఈఎల్ కుకాంట్రాక్టు ఇచ్చారని ఆరోపించారు. సోలార్ టెండర్లలో నాలుగు వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. సోలార్ ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని నిరూపిస్తానని ఈసందర్భంగా కోమటిరెడ్డి సవాల్ చేశారు. ఒకవేళ నిరూపించక పోతే రాజీనామా చేసి, రాజకీయాల నుంచి తప్పుకుంటా అని కోమటి రెడ్డి సవాల్ విసిరారు. సీఎం కేసీఆర్‌కు ధైర్యం ఉంటే సవాల్ కు సిద్ధం కావాలన్నారు. సోలార్ ప్రాజెక్టుల్లో అవినీతి జరగలేదని ఆయన నిరూపించుకోవాలన్నారు. అసెంబ్లీలోనైనా, ప్రగతిభవన్ అయినా తాము చర్చకు తాను సిద్ధమేనని చెప్పారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతి ప్రపంచంలో ఎక్కడా జరగడం లేదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. గురువారం అసెంబ్లీ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పోరాటం వల్లే పునర్విభజన చట్టంలో, రాష్ట్రానికి 53 శాతం విద్యుత్ వాటాను కేటాయించిందని గుర్తు చేశారు. నిరంతర విద్యుత్ సరఫరాలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రమేయం ఎంతమాత్రం లేదన్నారు. టీఆర్‌ఎస్ పార్టీ ఏ పథకం తెచ్చినా అవినీతేనని ఆయన ఆరోపించారు. విద్యుత్ పేరు చెప్పి కేసీఆర్ దోచుకుంటున్నారన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా పేరిట పెద్ద ఎత్తున ప్రచారం చేసుకునేందుకు రూ.105 కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. చత్తీస్‌ఘడ్ తో విద్యుత్ ఒప్పందాన్ని రాష్ట్రానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదని అధికారులు ఎంత చెప్పినా కేసీఆర్ వినిపించుకోలేదన్నారు. నిజాయితీ గా ఉన్న అధికారులను సీఎం బదిలీ చేస్తున్నారని ఆరోపించారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వ విద్యుత్ ఒప్పందాలు, కొనుగోళ్ల వల్ల రాష్ట్ర ప్రజలపై రూ. 4000 కోట్ల భారం పడుతుందని కోమటిరెడ్డి అన్నారు. కేసీఆర్ భద్రాద్రి, యాదాద్రి ప్రాజెక్టుల విషయంలో పారదర్శకంగా లేదని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రే చెప్పారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం భారతదేశం

- మకర సంక్రాంతి జీవితాల్లో నూతన కాంతులు నింపాలి ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు
- కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శనం
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ప్రవేశం
- ఆలయ సంప్రదాయాన్ని పాటిస్తూ శ్రీ వరాహస్వామివారికి మొదట పూజలు



తిరుమల, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రపంచానికి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా భారతదేశం విరాజిల్లుతోందని, అందుకే విశీయులు మనదేశం వైపు చూస్తున్నారని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఉద్ఘాటించారు. రానున్న మకర సంక్రాంతి తెలుగు ప్రజల అందరి జీవితాల్లో నూతన కాంతులు నింపాలని ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతి గురువారం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఉపరాష్ట్రపతిగా పదవీబాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా శ్రీవారి దర్శనానికి విచ్చేశారు. శ్రీవారి దర్శనానంతరం ఉపరాష్ట్రపతి ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ మకర సంక్రాంతి పర్వదినం ముందు తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం మహాభాగ్యమన్నారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన తరువాత మరింత పట్టుదలతో కర్తవ్యాన్ని నిర్వహించేందుకు తమ ఇలవేల్పు అయిన శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆశీస్సుల కోసం వచ్చినట్టు తెలిపారు. హిందు ఒక మతం కాదని, జీవనవిధానంగా చూడాలని రామానుజాచార్యులు, వివేకానందుడు లాంటి మహనీయుడు బోధించారని చెప్పారు. సర్వేజనా సుఖినోభవంతు అన్నట్టు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఇతరులకు ఉపయోగపడేలా జీవితం సాగించాలని పేర్కొన్నారు. భారతీయ జీవనంలో వారసత్వ సంస్కృతి, జ్ఞానం, యోగా, ఆధ్యాత్మికత ఉన్నాయని, అందుకే ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తోందని అన్నారు. సమాజంలో కులవివక్ష, అంటరానితనాన్ని రూపుమాపాలని, భారతీయులు సర్వమానవ సౌభ్రాతృత్వానికి పాటుపడి వసుధైక కుటుంబంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పురాణాల్లో చెప్పిన విధంగా ఆకలిదప్పులు లేని, అవినీతికి తావు లేని, వివక్ష లేని రామరాజ్యంగా దేశం విలసిల్లాలన్నారు. ప్రజందరూ అంకితభావంతో తమ విధులు నిర్వహిస్తే దేశం ముందుకెళుతుందన్నారు. యాత్రికుల కోసం టిటిడి చేసిన ఏర్పాట్లు బాగున్నాయన్నారు. టిటిడి నిధులను భక్తులకు సౌకర్యాల కల్పనతోపాటు హిందూ ధర్మ పరిరక్షణకు వెచ్చించాలన్నారు. భక్తులందరికీ స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రముఖులందరూ సహకరించాలని కోరారు. చిన్నప్పట్లో గ్రామమంతా కలిసి 60 మంది ఒకసారి, 120 మంది మరోసారి వచ్చామని గుర్తు చేసుకున్నారు. శ్రీవారి దర్శనంతో తన్మయత్వం పొందుతాయని, ఆ అనుభూతి మాటల్లో చెప్పలేనిదని అన్నారు. చక్కటి దర్శన ఏర్పాట్లు చేసిన టిటిడి అధికారులకు, అర్చకులకు ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి కృతజ్ఞతలు తెలియజేశారు.

సంప్రదాయబద్ధంగా ఇస్తికఫాల్ స్వాగతం : ముందుగా గౌ ఉపరాష్ట్రపతి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా శ్రీవారి ఆలయంలోకి ప్రవేశించారు. మహద్వారం వద్ద ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ అమరనాథరెడ్డి, టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జెఈవో కె.ఎస్.శ్రీనివాసరాజు కలిసి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని ఉపరాష్ట్రపతికి అందించారు.

శ్రీ వరాహస్వామివారికి మొదటగా పూజలు : తిరుమల క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ గౌ ఉపరాష్ట్రపతి మొదటగా స్వామిపుష్కరిణి వద్దగల శ్రీ వరాహస్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న, సివిఎస్‌వో ఆకే రవికృష్ణ, తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

ట్రిపుల్ తలాక్ ను నేరంగా పరిగణిస్తూ ఆర్డినెన్స్ జారీకి కేంద్రం యోచన

- రాజ్యసభలో గట్టెక్కని బిల్లు
- సంయుక్త పార్లమెంటు సమావేశం నిర్వహించే అంశం పరిశీలన
- నేరంగా పరిగణించడాన్ని వ్యతిరేకిస్తున్న కొన్ని పార్టీలు, వర్గాలు

న్యూఢిల్లీ : ముస్లిం మహిళల హక్కులను కాలరాస్తున్న ట్రిపుల్ తలాక్ (మూడు సార్లు తలాక్ చెప్పగానే విడాకులు జారీ అయినట్టు) ఆచారాన్ని నేరంగా పరిగణిస్తూ కేంద్రం ఓ ఆర్డినెన్స్ జారీకి ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. ఇందుకు సంబంధించిన బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలిపినప్పటికీ, రాజ్యసభలో మెజారిటీ లేకపోవడంతో మోడీ సర్కార్ ప్రతిపక్షాల డిమాండ్ మేరకు ఆ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపేందుకు అంగీకరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఆర్డినెన్స్‌ను తీసుకురావడమో లేదా బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని నిర్వహించడం ద్వారానో బిల్లును ఆమోదింపజేసుకోవడం అనే ఆప్షన్లను ప్రభుత్వం పరిశీలి స్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ట్రిపుల్ తలాక్ బిల్లుపై ప్రతిపక్షాలతో పాటు ఎన్డీయేలో భాగమైన టీడీపీకి సైతం కొన్ని అభ్యంతరాలు ఉన్నాయి. ముస్లింల లోనే కొన్ని మహిళా గ్రూపులు, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సైతం ట్రిపుల్ తలాక్‌ను నేరంగా పరిగణించడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ట్రిపుల్ తలాక్‌ను చెల్లుబాటు కాదనే వరకే పరిమితం చేయాలన్న డిమాండ్ ఉంది.

వెంకన్న సేవలో ఉపరాష్ట్రపతి వెంకయ్య



తిరుమల, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గురువారం ఉదయం దర్శించుకున్నారు. తిరుమల క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ శ్రీవారి పుష్కరిణిలోకి చేరుకుని పవిత్రజలాలను ప్రోక్షణం చేసుకున్నారు. అనంతరం శ్రీవరాహ స్వామివారిని దర్శించుకుని కుటుంబ సమేతంగా వైకుంఠం-1 కాంప్లెక్స్‌కు చేరుకున్నారు. సామాన్య భక్తులతో పాటు క్యూలైన్ మార్గంలో శ్రీవారి ఆలయానికి వచ్చారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం అద్దాల మండపంలో ఆయనకు పండితులు వేద ఆశీర్వచనం చేశారు. టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఏఈవో శ్రీనివాసరాజు ఆయన స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు. ఉపరాష్ట్రపతి వెంట ఏపీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, చిత్తూరు జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న ఉన్నారు. దేశ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు దేశ ప్రజలకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు చెప్పారు. ఉపరాష్ట్రపతికి ఆలయ మహద్వార ప్రవేశం ఉన్నప్పటికీ సామాన్య భక్తులతో పాటు ఆలయానికి చేరుకోవడం విశేషం.

మొదటి పేజీ తరువాయి

పారిశ్రామికవేత్తలకు బోనాంజా

సమన్వయం చేసుకుని సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల వునరుద్ధరణకు ముందుకు రావాలన్నారు. ఏమ్ యస్ ఏఈ పరిశ్రమల వునరుద్ధరణకు రెక్టీఫికేషన్, రిస్ట్రక్చరింగ్, రికవరీ అనే త్రీ అర్ సూత్రాన్ని పాటించాలన్నారు. ఖాయిలా పడిన పరిశ్రమల పునరుద్ధరణలో యూనిట్ల సమస్యను గుర్తించి, వాటికి పరిష్కారం చూపించి, రుణాలను పునరుద్ధరించి, తమ రుణాలను రికవరీ చేసుకోవాలని బ్యాంకర్లకు కోరారు. సూక్ష్మ,చిన్న తరహా పరిశ్రమలను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం వినూత్నమైన కార్యక్రమాలతో ముందుకు పోతుందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్నుమం ఏర్పాటు చేయడం ద్వారా చిన్నతరహా పరిశ్రమల సమస్యలను అర్థం చేసుకొని వాటికి సంబంధించిన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు ముందుకుపోతున్నామని తెలిపారు. ఈ హెల్త్ క్లినిక్ కు అర్బీఐ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్సింగ్ కంపెనీగా గుర్తింపుఇచ్చిందన్నారు. ఇలా సూక్ష్మ మరియు చిన్న తరహా పరిశ్రమల కోసం ప్రత్యేకంగా ఒక సంస్థను ఎర్పాటు చేసిన తొలి రాష్ట్రమన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండస్ట్రీ హెల్త్ క్లినిక్ కంపెనీలో బ్యాంకర్లు పెట్టుబడులు పెట్టి భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. సూక్ష్మ మరియు చిన్న తరహా పరిశ్రమల అభివృఎద్ధిలో బ్యాంకుల సహకారాన్ని తాము గుర్తిస్తున్నామన్న మంత్రి, సూక్ష్మ మరియు చిన్న తరహా పరిశ్రమలకు సకాలంలో లోన్లు ఇచ్చేలా, వాయిదాలను చెల్లించకుంటే వాటిని మెండి బకాయిల ఖాతాలోకి పంపకుండా, వాటిని తిరిగి అదుకునే విషయంలో నిర్వహించే టెక్నో ఎకనామిక్ వయాబిలిటి (టీఈవీ) అద్యయనంలో కొంత సానుకూలంగా ఉండాలన్నారు. సాద్యమైనంత తక్కువ సమయంలో దీన్ని పూర్తి చేయాన్నారు. అవసరం అయితే ఈ అద్యయనాన్ని తమ హెల్త్ క్లినిక్ చేసి పెడుతుందన్నారు. చిన్న మరియు సూక్ష్మ పరిశ్రమల పురురద్ధరణకు కోసం తీసుకోవలసిన చర్యలు, సూక్ష్మ పరిశ్రమలకు ముద్ర లోన్ల పంపిణీ, ఖాయిలా పడిన సూక్ష్మ చిన్న తరహా యూనిట్లకు అందించాల్సిన సహాకారం పైన ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. తక్కువ మెత్తాల్లో రుణాలను పునరుద్ధరించడం ద్వారా అనేక చిన్న తరహా పరిశ్రమలు తిరిగి తమ కార్యకలాపాలు ప్రారంభిస్తాయని, ఇలాంటి వాటికి ఖచ్చింతగా సహాకారం అందించాలని మంత్రి బ్యాంకర్లను కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్, లెదర్, వివిద వృత్తుల అధారిత పరిశ్రామిక క్లస్టర్లలో ఉన్న యూనిట్లకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు రావాలన్నారు. మహిళా పెట్టుబడిదారులకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ముద్రాలోన్లు, ప్రధాన మంత్రి ఉపాధి పథకం వంటి కార్యక్రమాల్లో రుణాల పంపణీ లక్ష్యాలను చేరుకునేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని మంత్రి బ్యాంకర్లను కోరారు. ఈ రెండు అంశాల్లో వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలోని నేతన్నలకు ముద్రాలోన్లలో అవకాశం కల్పించి రుణాలివ్వలన్నారు. ఈ సమావేశంలో పలు బ్యాంకుల ఉన్నతాధికారులు, తెలంగాణ పరిశ్రమ శాఖాధికారులు, పర్రశమ సంఘాలు, సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమ ప్రతినిధులు పాల్గోన్నారు. అనంతరం సీఐఐ ఆధ్వర్యంలో వరంగల్ విజన్ డాక్యుమెంట్ - 2028ను కేటీఆర్ ఆవిష్కరించారు. వరంగల్ గ్రామీణ, నగరాల అభివృద్ధిపై రోడ్ మ్యాప్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, సీఐఐ తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు రాజన్న, ఎస్బీఐ అధికారులు పాల్గొన్నారు.

ఇండియన్స్‌కు ఊరట



వరకు పెరిగే అవకాశం ఉంది. అమెరికా భవిష్యత్ భద్రత చట్టం పేరున ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన ఈ చట్టాన్ని అమెరికన్ కాంగ్రెస్ ఆమోదిస్తే గ్రీన్ కార్డుల మంజూరుకు ఒక రూపం సంతరించుకుంటుంది. దీనితో ఏటా సంవత్సరానికి వచ్చే వలసదారుల సగటు తగ్గే అవకాశం ఉంది. గ్రీన్ కార్డు కోసం ఏటా సుమారు 5 లక్షల మంది భారతీయులు తాత్కాలిక హెచ్1బీ వీసాను పొడిగించుకుంటున్నారని సమాచారం. మరో వైపు 'ప్రతిభావంతులైన అమెరికన్ నిపుణుల కొరత కారణంగా కొన్ని కంపెనీలు తాత్కాలిక హెచ్1బీ వీసాల పేరుతో విదేశీ నిపుణుల మీద ఆధారపడాల్సి వస్తోంది. అమెరికన్ ప్రభుత్వం గ్రీన్ కార్డుల సక్రమంగా ఇవ్వడాన్ని ఏటా కొనసాగిస్తే ప్రతిసారీ ఈ వీసా పొడిగింపుల కోసం ఎదురుచూడాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ ఈ బిల్లు చట్టంగా మారితే అన్ని రకాల సమస్యలూ పరిష్కారమవుతాయి. అంతర్గతంగానూ బలోపేతం అయ్యే అవకాశం ఉంది. వలస సంబంధిత చట్టాలను ఉల్లంఘించాలనుకునే వారికి ఇకపై కఠిన నియమాలు వర్తిస్తాయి అని మిచెల్ మేకాల్ (సెక్యూర్ అమెరికా ఫ్యూచర్ యాక్ట్ కమిటీకి చైర్‌పర్సన్) అభిప్రాయపడ్డారు. అదే విధంగా ఒకరి ద్వారా మరొకరు వలస రావడం (చైన్ మైగ్రేషన్ విధానం)పై కాస్త ప్రభావం పడుతుంది. అంటే భారత్ నుంచి వచ్చిన టెక్కీలు అమెరికాలో స్థిరపడి ఆ తరువాత తమ కుటుంబ సభ్యులను అమెరికాకు తీసుకు వస్తుంటారు. కానీ ఈ చట్టంలో వారి బంధువులకు ఇకపై గ్రీన్ కార్డ్ ఇవ్వకూడదని ప్రతిపాదించారు. కేవలం వారి పిల్లలకు, తోబుట్టువులకు ఈ సదుపాయం ఉంటుంది. ఇంకా వ్యవసాయ సంబంధిత పనులు చేసే శ్రామికుల కోసం మరో కార్యక్రమాన్ని అమెరికా ప్రతిపాదిస్తున్నది. వ్యవసాయం ద్వారా కూడా తమ ఆర్థిక వ్యవస్థను పెంచుకోవాలని వారు భావిస్తున్నారు. అన్ని రకాలుగా ఆలోచించి ప్రజా క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సరిహద్దు భద్రతను పెంచేలా శాసన వ్యవస్థ ఈ చట్టాన్ని రూపొందిస్తున్నట్లు కమిటీ సభ్యుడు తెలిపారు. అమెరికా ప్రజలకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్న ట్రంప్ విధానాలకు అనుగుణంగా ఈ చట్టం ఉంటుందని వైట్ హౌస్ ప్రకటించింది. భారతీయులకు ఉపశమనం కల్పించే పరిణామం అమెరికాలో చోటు చేసుకుంది. ప్రతిభ గల వారికే ప్రవేశానికి అవకాశం, గ్రీన్ కార్డులను వార్షికంగా 45 శాతం పెంచే ప్రతిపాదనలతో కూడిన బిల్లును అక్కడి ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టారు. అమెరికాలో నివాస హోదా కల్పించే గ్రీన్ కార్డులను సొంతం చేసుకునే వారిలో సింహ భాగం భారతీయులేనన్న విషయం తెలిసిందే. ఈ కొత్త బిల్లు చట్టంగా మారితే భారత ఐటీ ఇంజనీర్లకు ప్రయోజనం చేకూరుతుందన్న విశ్లేషణ వినిపిస్తోంది. ట్రంప్ సర్కార్ మద్దతుతో ప్రతినిధుల సభ ముందుకు చేరిన ఈ బిల్లు ఆమోదం పొంది, అధ్యక్షుడి సంతకం కూడా పూర్తయి చట్టంగా మారితే, ప్రస్తుతమున్న వైవిధ్య వీసా కార్యక్రమానికి చెక్ పడుతుంది. ప్రస్తుతం అమెరికా ఏటా 10.05 లక్షల మంది నిపుణులకు ఇమిగ్రేషన్ అవకాశం కల్పిస్తుండగా, కొత్త బిల్లు చట్టంగా మారితే ఈ సంఖ్య 2.6 లక్షలకు తగ్గిపోతుంది. అంటే భారీ సంఖ్యలో నిపుణుల రాకకు అమెరికా ఈ బిల్లుతో చెక్ పెడుతోంది. ఒక విధంగా ఇది ప్రతికూలతే. మరో పక్క, ప్రస్తుతం ఏటా 1,20,000 లక్షల గ్రీన్ కార్డులను ఇస్తుండగా, ఈ సంఖ్యను 45 శాతం పెంపుతో 1,75,000 చేయాలని ఈ బిల్లులో ప్రతిపాదిం చారు. భారత ఐటీ ఇంజనీర్లు హెచ్1బి వీసాతోనే అమెరికాలో అడుగుపెడుతు న్నారు. ఆ తరువాత గ్రీన్ కార్డులకు దరఖాస్తు చేసుకుని శాశ్వత నివాస హోదా పొందు తున్నారు. ఓ అంచనా ప్రకారం అమెరికాలో సుమారు 5 లక్షల మంది భారతీ య నిపుణులు గ్రీన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని వేచి చూస్తు న్నారు. కొత్త చట్టం వస్తే వారి కలలు నెరవేరేందుకు మార్గం సుగమం అవుతుంది.

మొదటి పేజీ తరువాయి

'పవర్' వార్

విద్యుత్‌పై చర్చ కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌తో కాదని టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్, సీఎల్పీ నేత జానారెడ్డిలతో సిద్ధమని సుమన్ గురువారం ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, భానుప్రసాద్‌లతో మాట్లాడుతూ తేల్చారు. రేవంత్ విశ్వసనీయతలేని వ్యక్తి అని, ప్రచారం కోసం దిగజారుడు రాజకీ యాలు చేస్తున్నారని మండిపడ్డారు. సుమన్ వ్యాఖ్యలతో అధికార, ప్రధానప్ర తిపక్ష పార్టీల నేతల మధ్య విద్యుత్‌పై చర్చ కొనసాగేనా? లేదా? అన్న సందిగ్ధత నెలకొంది.

విమర్శలు, ప్రతివిమర్శలు : నిరంతర విద్యుత్‌వెలుగుల వెనక చీకటి కోణం దాగి ఉందని కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆరోపించగా, రేవంత్ చెబుతున్న విద్యుత్ లెక్కలన్నీ తప్పుడేవనని నిరూపించేందుకు తాము సిద్ధమని టీఆర్‌ఎస్‌ఎల్పీలో మీడియాతో మాట్లాడిన పెద్దపల్లి ఎంపీ బాల్కసుమన్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నీటి మీద రాతలు రాయడంలో దిట్ట అని, ఆయన తన ఆర్థిక అవసరాలకు అనుగుణంగా పనిచేస్తారన్న రేవంత్ విమర్శలపై బాల్కసుమన్ ఘాటుగా స్పందించారు. రేవంత్ విశ్వసనీయతలేని వ్యక్తంటూ, కాంగ్రెస్‌పార్టీలో ఎన్నాళ్లు కొనసాగుతారో ఆయనకే తెలియదంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయడం కాంగ్రెస్‌పార్టీ నేతలకు ఇష్టం లేదని, నిరంతర విద్యుత్ సరఫరా పథకాన్ని జీర్ణించుకోలేకపోతున్నారన్నారని విమర్శించారు. విద్యుత్ సరఫరాపై బహిరంగ చర్చకు కాంగ్రెస్ నేతలు సిద్ధమేనా? అన్న ఆయన, టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ నేత జానారెడ్డిలు కలసి చర్చకు వచ్చినా తమకు అభ్యంతరం లేదని, విద్యుత్‌పై లెక్కలు సమగ్రంగా వివరిస్తామన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి చెబుతోన్న విద్యుత్ లెక్కలన్నీ తప్పుడు లెక్కలేనన్నీ తప్పుడు లెక్కలేనని బహిరంగచర్చ ద్వారా నిరూపిస్తామని చెప్పారు. తాము చెప్పే లెక్కలు తప్పయితే ప్రజలుఏ శిక్ష వేసినా తాము సిద్ధమని ప్రకటించారు.

విద్యుత్ కొనుగోళ్లలో అవినీతి : ప్రభుత్వ విద్యుత్ ఒప్పందాలపై రేవంత్ రెడ్డి అనేక అనుమానాల్ని వ్యక్తం చేశారు. విద్యుత్ ఒప్పందాలు, కొనుగోళ్లలో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుందన్నారు. యూపీఏ ప్రభుత్వం ముందుచూపు నిర్ణయాలతోనే దేశవ్యాప్తంగా మిగులు విద్యుత్ సాధ్యమైందన్న ఆయన, తక్కువ ధరకే ఏపీ ప్రభుత్వం విద్యుత్ ఇస్తానని ప్రకటిస్తున్నా, తెలంగాణ ప్రభుత్వం ఎందుకు విద్యుత్‌ను కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. రేవంత్ ఆరోపణలను తిప్పికొట్టే ప్రయత్నంలో విద్యుత్ రంగంపై చర్చకు తాము సిద్ధం అని ప్రకటించారు. తేదీ, వేదిక రేవంత్‌రెడ్డే చెప్పాలన్నారు. తాము చెప్పేవి అబద్ధాలైతే ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరిన సుమన్, రేవంత్ చెప్పేవి అబద్ధాలైతే ఆయనకు ముక్కు నేలకు రాయాలన్నారు. టీఆర్‌ఎస్ సవాల్‌కు కాంగ్రెస్ సిద్ధమని రేవంత్ ప్రకటించారు.

నిరంతర విద్యుత్ సరఫరాపై కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న విమర్శలపై. 'మా ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇస్తే కాంగ్రెసోళ్లకు మనుసున పడ్తలేదు. ఒకరేమో అన్ని గంటలు కరెంటు ఒద్దంటుండ్రు, మరొకరేమో ఈ ఘనత అంతా మాదేనంటుండ్రు. వాళ్లది వాళ్లే ఆగమాగమైతుండ్రు. ఆ పార్టీ ప్రతిపక్ష నేత జానారెడ్డి పల్లెటూరు, పట్నంకు, రైతుకు నిరంతర కరెంటిస్తే విచిత్రమే.. అట్ల జేస్తే నేనే కేసీఆర్‌కు ముందుండి కార్యకర్తగా ప్రచారం చేస్తానని చెప్పిండు. మాటమీద నిలబడతారా? మీ విజ్ఞతకే వదిలేస్తున్నా అని రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు.

24 గంటల ఉచిత విద్యుత్ తో కాంగ్రెస్ నేతల కాళ్ల కింద భూమి కదిలిపోతోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. విద్యుత్‌పై అసెంబ్లీలో సమగ్ర చర్చకు సిద్ధమన్నారు. దమ్ముంటే విపక్షాలు ముందుకు రావాలన్నారు. ఒక్కటి తప్ప మిగతా విద్యుత్ ఒప్పందాలన్నీ గతంలో జరిగినవేనని, ఒప్పందాలే లేనప్పుడు, ఇక కమీషన్లు ఎక్కడివి? అని మంత్రి ప్రశ్నించారు. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే విపక్షాలు అర్థరహిత ఆరోపణలు చేస్తున్నాయన్నారు.

కరవు, చంద్రబాబు కవలలు



తర్వాత మన పరిస్థితి ఏమిటి, బ్యాంకుల్లో పెట్టిన మీ బంగారం ఇంటికి వచ్చిందా, రాలేదు, సరికదా మన బంగారాన్ని వేలం వేస్తున్నట్టు బ్యాంకులు రైతుల ఇంటికి నోటీసులు పంపుతున్నాయి, బాబు అమలుచేస్తున్న రుణమాఫీ పథకం కనీసం రైతుల వడ్డీలకు కూడా సరిపోవడం లేదు, ఐదువేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి పెడతానని చంద్రబాబు చెప్పారు, ఇవాళ రైతులు పండించే ఏ పంటకైనా మద్దతుధర లభిస్తోందా, నాలుగేళ్ల పాలనలో ఒక్క పంటకైనా గిట్టుబాటు ధర వచ్చిందా, ఏమైంది ధరల స్థిరీకరణ నిధి ఎందుకు ఏర్పాటుచేయలేదు, చంద్రబాబు, కరువు కవలపిల్లలు, చంద్రబాబు సీఎం కాగానే ఆయనతోపాటు కరువు కూడా వచ్చింది, బాబు పాలనలో వరుసగా అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించే పరిస్థితి, కరువు మండలాల్లో ప్రభుత్వం రైతులకు ఏమాత్రం సహాయం చేయడం లేదు, ఈ నాలుగేళ్లలో ఏ రైతుకైనా ఇన్‌పుట్ సబ్సిడీ, కరువు సాయం చేయడం కనిపించిందా, ఈ సంవత్సరం రాయలసీమలో ఆగస్టు 9వ తేదీ నాటికి మైనస్ 22శాతం వర్షపాతం నమోదైంది, వర్షాల్లేక ఈ ప్రాంతం అల్లాడుతున్నా ఇప్పటికీ ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించడంలేదు, కనీసం కరువు మండలాలు ప్రకటిస్తే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ఇవ్వాల్సి వస్తుందని వెనుకాడుతున్నారు, రైతులకు ఇచ్చే సహాయం, ఇన్సూరెన్స్ అన్ని అరకొరగానే ఇస్తున్నారు, రైతులకు సహాయం చేసే ఏ పని చంద్రబాబు పాలనలో జరగడం లేదు, చిత్తూరు జిల్లాలో మనకు చెరుకు రైతులు ఎక్కువ, సహకార రంగంలోని చెరకు ఫ్యాక్టరీలు నడిస్తే రైతులకు మేలు జరుగుతుంది, అప్పుడు ప్రైవేటు ఫ్యాక్టరీలు కూడా పోటీగా రైతులకు మద్దతు ధర ఇస్తాయి, బాబు సీఎం కాగానే చిత్తూరు జిల్లాలో ఉన్న రెండు షుగర్ ఫ్యాక్టరీలు మూతబడిపోతున్నాయి, బాబు గతంలో సీఎంగా ఉన్నప్పుడు కూడా ఈ రెండు ఫ్యాక్టరీలు మూతబడ్డాయి, దివంగత నేత వైఎస్సార్ తన పరిపాలనలో ఈ షుగర్ ఫ్యాక్టరీలను మళ్లీ తెరిపించారు, కానీ, ఇప్పుడు ఆ ఫ్యాక్టరీలు మళ్లీ మూతబడటంతో గత్యంతరం లేక ప్రైవేటు ఫ్యాక్టరీలు చెప్పే రేటుకు అమ్ముకుంటున్నారు, గిట్టుబాటు ధర లేకపోవడంతో చెరకు రైతులు బెల్లం తయారీ చేసుకుంటుండగా, నల్లబెల్లం అంటూ ఆ బెల్లం తయారీపైనా చంద్రబాబు ఆంక్షలు విధిస్తున్నారు, ఒక మహిళ నా వద్దకు ఒక లీటరు పాలు, ఒక లీటరు నీళ్లు తీసుకొని వచ్చింది, బెల్లం తీసుకొచ్చి చూపించి మా జిల్లాలో పండేది ఇదే, ఇది నల్లగా ఉంటే మేం ఏం చేయాలి అని అడిగింది, లీటరు నీళ్ల బాటిల్ రూ. 20 అమ్మితే, లీటరు పాలు రూ. 22 అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది, తన హెరిటేజ్ ఫ్యాక్టరీకి లాభాలు రావాలని చంద్రబాబు పాడిరైతుల పొట్టకొట్టారు, విజయా డైరీని సీఎం చంద్రబాబు ఒక పద్ధతి ప్రకారం మూయించారు, మన ఖర్మ ఏమిటంటే చంద్రబాబు హెరిటేజ్ ఫ్రెష్ పేరిట షాపులు పెట్టి కూరగాయలు కూడా అమ్ముతున్నారు, ఆయన దగ్గరుండి దళారి వ్యవస్థను ప్రోత్సహిస్తున్నారు. చంద్రబాబే ఒక దళారి అయి, రైతులను దళారిలకు అమ్మేస్తున్నారు, చంద్రబాబు పాలనలో రైతులకు కొత్త కరెంటు కనెక్షన్లు కూడా ఇవ్వడం లేదు, బాబు పాలనలో చిత్తూరు జిల్లాలోని హంద్రీనీవా, గాలేరు ప్రాజెక్టు పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు, మన ప్రభుత్వం వచ్చాక రైతులకు అన్నివిధాలుగా ఆదుకుంటాం, రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటాం, వ్యవసాయానికి పగటిపూట ఉచితంగా నాణ్యమైన విద్యుత్ ఇస్తాం, దరఖాస్తు చేసుకున్న పదిరోజుల్లోనే రైతులకు కొత్త కరెంటు కనెక్షన్లు ఇస్తాం, జూన్‌లో సాగుకు సిద్ధమయ్యే రైతుకు మే నెలలో పెట్టుబడి భరోసా కింద రూ. 12,500 చొప్పున అందజేస్తాం, రైతన్నలకు అందించే పంటరుణాలు పూర్తిగా వడ్డీ లేకుండా అందజేస్తాం, అక్షరాల మూడువేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తాం, రైతన్న పంట వేయకముందే ఏ రేటుకు కొంటామో ముందే ప్రకటిస్తాం, పాడిరైతులను ప్రత్యేకంగా ఆదుకుంటాం, కరువు వచ్చినా, అకాల వర్షాలు వచ్చినా రైతులను ఆదుకోవడానికి రూ. 4వేల కోట్లతో కాలమిటీ ఫండ్ ఏర్పాటుచేస్తాం, ప్రతి రైతన్నకూ మా ముఖ్యమంత్రి తోడున్నారన్న ధీమా కల్పిస్తాం, ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి కాల్వల ద్వారా రైతులకు సాగునీరు అందిస్తాం." అని పేర్కొన్నారు.



సూర్య
హైదరాబాద్
శుక్రవారం
12 జనవరి 2018
7



పార్లమెంటులో బిసి బిల్లు ప్రవేశపెట్టాలి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : పార్లమెంటులో బి.సి. బిల్లు పెట్టడానికి కేంద్రంపై ఒత్తిడి పెంచేలా అఖిలపక్షాన్ని డీల్లికి తీసుకవెళ్లే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఫార్సు చేయాలని బి.సి. లేజిస్లచర్ కమిటిని బీసీ సంఘాల నేతలు కోరారు. ఈ మేరకు గురువారం అసెంబ్లీ కమిటి హాల్ లో బిసి లేజిస్లేచర్ కమిటి చైర్మన్ గంగాధర్ గౌడ్, సభ్యులు ఆర్.కృష్ణయ్య, విటల్ రెడ్డి, బాలసాని లక్ష్మి నారాయణ, ఫరూఖ్, తదితరులతో కూడిన కమిటికి బి.సి. సంక్షేమ సంఘం జాతీయ నాయకులు ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ సమావేశమై చర్చించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బి.సి లను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. పేరుకే మనది ప్రజాస్వామ్య దేశం కాని ఆచరణలో ధనస్వామ్య దేశంగా మారిపోయిందని విమర్శించారు. డబ్బున్న పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు డబ్బులతో పార్టీ టికెట్లు కొని, డబ్బులతో ఓట్లు కొని ఆ తర్వాత ఎన్నికైన పదవిని డబ్బు సంపాదనకు ఉపయో గిస్తున్నారని విమర్శించారు. పార్లమెంట్‌లో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజర్వేషన్లు పెంచాలని కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యస్. రామలింగం, కోట్ల శ్రీనివాస్, భూపేష్ సాగర్, టి.ఆర్.చందర్, సిలుముల అశోక్, సతీష్, యం. మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలు మారిన వారికి ప్రజలు షాక్ ఇవ్వనున్నారా?

- గుజరాత్‌లో జరిగింది అదే
- అభ్యర్థుల్లో అలజడి
- నిలిచేదేవరు - గెలిచేదేవరు
- సిట్టింగ్‌లకు గ్యారంటీ లేదనే సంకేతాలు








(మేజర్‌న్యూస్ బ్యూరో-ఖమ్మం) : పార్టీలు మారిన వారికి ప్రజలు షాక్ ఇవ్వనున్నారా? అంటే అవుననే అంటున్నారు రాజకీయపండితులు దీంతో అభ్యర్థుల్లో అలజడి మొదలైంది. ఇప్పటికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఐదు సర్వేలు చేయించారని అంటున్నారు. కాంగ్రెస్ ఒకటి రెండు సర్వేలు చేయించింది. ఉస్మానియా విద్యార్థులు కూడా సర్వేలు చేశారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి వెళ్లితే ఎన్నికైన పార్టీ వారు స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తే తక్షణమే చర్యలు తీసుకుని పార్టీ మారిన వారిని అనర్హులుగా ప్రకటించాలి. కానీ అది జరగటం లేదు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన స్పీకర్ అధికార పార్టీకి ఏజెంట్‌లా ఉంటున్నాడనే విమర్శలున్నాయి. ఫిరాయింపులపై సంవత్సరాలు గడుస్తున్నా చర్యలు తీసుకోకపోవటంపై స్పీకర్ వ్యవస్థపై చర్చ జరుగుతుంది. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్టీ మారిన వారి సంఖ్య అధికంగానే ఉంది. వారికి తిరిగి ఇవ్వటంపై అధినేతలు ఆలోచనలో పడ్డారని వారికి ఇస్తే తమ ఇమేజ్‌కి ఇబ్బందులు ఏర్పడతాయనే అభిప్రాయంతో ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో వారికి టిక్కెట్ల కేటాయింపుపై సందేహాలు వ్యక్తం అవుతు న్నాయి. గుజరాత్‌లో ఎన్నికలకు ముందు రాజ్యసభకు ఎన్నికల సందర్భంగా 12 మంది వరకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధికార బిజెపిలో చేరారు. ఇటీవల గుజరాత్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో వారిలో అత్యధికులకు బిజెపి టిక్కెట్లు ఇచ్చింది. అయితే ప్రజలనుంచిఅనుహ్యామైన షాక్ తగిలింది. టిక్కెట్లు ఇచ్చిన వారిలో కేవలం ఒక్కరంటే ఒక్కరే గెలుపొందటంతో తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులు ఆలోచనలో పడ్డారు. కీం కర్తవ్యం అనే దానిలో ఉన్నారు. నిజంగానే గుజరాత్ లాగా ఇక్కడ కూడా జరిగితే అసలే పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో కొత్త తలనొప్పులు ఎందుకు, అనుకుంటున్నట్లు సమాచారం. అదే జరిగితే రెండు రాష్ట్రాల్లో సుమారు 50 మంది వరకు టిక్కెట్ డౌటే. ఆయారాం... గయారాం... గతంలో హిమచల్ ప్రదేశ్‌లో పార్టీలు మారు తున్న వారి గురించి విన్నాం... ఆలోచనా పరులంతా ఇదేక్కడి ప్రజాస్వామ్యం అన్నారు. ముక్కున వేలేసుకున్నారు. ఖండనమండనలు. భూప్రపంచమంతా బిద్దలైయ్యేలా ఉద్యమాలు చేసినవారే పార్టీ ఫిరాయింపులను పోత్సహిస్తున్నారు. నేడు అది అన్ని రాష్ట్రాలకు పాకింది. పార్టీలు మారటమే తెలివైన పని అన్న చందంగా తయారైంది. ఇందుకు (వామపక్షాలు, వైకాపా మినహా) ఏ పార్టీ మినహాయింపు కాదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దగ్గర నుంచి ఇక్కడ టిఆర్‌యస్, టిడిపిల వరకు అదే దారి తెలుగురాష్ట్రాలో 2014 ఎన్నికల అనంతరం వలసలు పెరిగిపోయాయి. వేరే పార్టీల నుంచి గెలిచిన వారిని అధికారలో ఉన్న పార్టీలు ప్రోత్సహించి తమ పార్టీలో చేర్చుకోవటం వారికి మంత్రి పదువులు సైతం ఇవ్వటం వారిచేత రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి రాజ్యాంగాన్ని కాపాడాల్సిన గవర్నర్ ప్రమాణస్వీకారాలు చేయించటంపై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. దీనిపై గవర్నర్ కాని, ఆయన కార్యాలయం కాని నోరుమెదపలేదు. తమకు అధికారంలో ఉండేందుకు తగిన బలం లేక పోతే ఒక్కరు ఇద్దరు తక్కువగా ఉన్నా పడిపోయిన ప్రభుత్వాలు ఉన్నాయి. అటల్ బీహరీ వాజ్‌పాయ్ ప్రధానిగా ఉండగా ఒక్క ఓటుతో ప్రభుత్వం పడి పోయింది. అయినా ఆయన వలసలను ప్రోత్సహించలేదు. నీతిగా, నిజాయితీ గా తప్పుకున్నారు. నేడు ఆ నైతిక విలువలు కనపడటంలేదు. అధికారం కోసం అడ్డమైన దారులు వెతుక్కుంటున్నారు. అంతేకాదు ఎదుటి పార్టీని దెబ్బతీసేం దుకు సైతం వలసలను ప్రోత్సహిస్తున్నారు. ఒక పార్టీ నుంచి ఇంకొపార్టీలోకి వెళ్లిన సభ్యుడిని స్పీకర్ అనర్హుడుగా ప్రకటించాలి. అందుకు కొంత సమయం తీసుకోవటంలో తప్పు లేదు. ఆసమయం కూడా ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నట్లు మూడు నెలల్లో చర్యలు తీసుకోవాలి. కాని సంవత్సరాలు అయినా పార్టీ మారిన సభ్యుడిపై చర్యలు శూన్యం. ఇదే మంటే స్పీకర్ విచక్షణ అంటు ప్రజాస్వామ్యాన్ని స్పీకర్ వ్యవస్థను అపహస్యం చేస్తున్నారు.

ప్రత్యేకించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐదుగురు శాసనసభ్యులు ఒక ఎంపి పార్టీ మారడంపై వ్యతిరేకత ఉంది. మేము నమ్మిఓట్లేస్తే పార్టీ మారటం తగదు అంటూ మాకు ఆవకాశం వస్తుంది. అప్పుడు చూపిస్తాం మా తడఖా అంటు న్నారు. ఇప్పటికే జిల్లాలో ముగ్గురు వైకాపా నుంచి ఇద్దరు కాంగ్రెస్ నుంచి టిఆర్‌యస్ లో చేరారు. ఖమ్మం ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా వైకాపా నుంచి గెలిచి టిఆర్‌యస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో అశ్వారావుపేట నుంచి వైకాపా తరుపున గెలిచిన తాటి వెంకటేశ్వర్లు ప్రస్తుతం ఎస్టీ కార్పొరేషన్‌గా కూడా కొనసాగుతున్నారు. ఆయన నియోజకవర్గంలోని రెండుమండలాల్లో గ్రామాలు ఆంధ్రప్రదేశ్‌లో కలిశాయి. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే తప్ప ఆంధ్ర ప్రభావం ఆ నియోజక వర్గం మీద ఖచ్చితంగా ఉంటుంది. అసలే ఆయనకు మైనస్ ఉందనే అభిప్రా యాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక పినపాక మరో కీలక నియోజకవర్గం ఇక్కడ నుంచి వైకాపా అభ్యర్థిగా పోటిచేసి గెలిచిన పాయం వెంకటేశ్వర్లు ఎంపి పొంగులేటితోపాటు టిఆర్‌ఎస్‌లో చేరారు. తెలంగాణ ప్రభావం అధికంగా ఉండటం ఈయనకు కలి సొచ్చే అంశంమైనా, పార్టీ మార్పు కాంగ్రెస్ నుంచి బలమైన అభ్యర్ధి రంగం లోకి దిగనుండటంతో ఫలితం ఏ విధంగా ఉంటుందో చెప్పలేని పరిస్థితి. వైరా నుంచి వైకాపా అభ్యర్థిగా రంగంలోకి దిగిన బాణోత్ మదన్‌లాల్ ఘనవిజయం సాధించారు. తరువాత ఈయన కూడా టిఆర్‌యస్‌లో చేరిపోయారు. ఇక ఖమ్మం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటిచేసిన పువ్వాడ అజయ్‌కుమార్ మాజీమంత్రి టిడిపి నుంచి పోటిచేసిన తుమ్మలను ఓడించటం ద్వారా అసెంబ్లీ లో అడుగుపెట్టారు. అయితే ఇక్కడ అర్బన్ ఓటర్లు అధికంగా ఉండ టంలో ఎప్పుడు ఏమి జరుగుతుందో, నగర ప్రజల ఆదరణ ఏవిధంగా ఉంటుందో చెప్పటం కష్టమనే అభి ప్రాయాలున్నాయి. ఇల్లెందు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటిచేసి గెలిచిన కోరం కనకయ్య టిఆర్‌ఎస్‌లో చేరారు. ఆయన చేరికపై మిశ్రమ స్పందనలు వ్యక్తం అయ్యాయి. కాంగ్రెస్, ఎంఎల్ న్యూడెమొక్రసీ నుంచి పోటి చేసే అభ్యర్థులపై ఈయన గెలుపోటములు ఆధారపడి ఉంటాయి. ఖమ్మం ఎంపిగా వైకాపా నుంచి మొదటిసారి బరిలో నిలిచి ప్రముఖ వ్యాపారవేత్త నామా నాగేశ్వర రావు ను ఓడించటం ద్వారా పార్ల మెంట్‌లో అడుగుపెట్టిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరిగి ఖమ్మం పార్లమెంట్ నుంచే పోటిచేస్తానని అంటున్నారు. పార్టీ మారారనే అభిప్రాయం ఉంది. గత ఎన్నికల్లో రాజశేఖర్ రెడ్డి ప్రభావం కాంగ్రెస్ ఇక్కడ నుంచి పోటీ చేయకపోవటం ఆయనకు కలిసొచ్చింది. ఈసారి అధికార టిఆర్‌ఎస్ నుంచి పోటిచేస్తే ప్రభుత్వ వ్యతిరేకత, పార్టీ మార్పును అధిగమించి గెలవటం నల్లేరుమీద నడక మాత్రం కాదు.

రాజధానిలో రెచ్చిపోయినచైన్ స్నాచర్లు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ నగరంలో చైన్‌స్నాచర్లు రెచ్చిపోయారు. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పోలీస్‌స్టేషన్ పరిధిలోని వసంత్ నగర్ 9వ ఫేజ్‌లో గురువారం ఉదయం చైన్‌స్నాచింగ్‌కు పాల్ప డ్డారు. ఓ మహిళ తన భర్తతో కలిసి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ఎదురుగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఓ యువకుడు క్షణాల్లో ఆమె మెడలోంచి చైన్‌ను లాక్కెళ్లాడు. అలాగే మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోకుల్ ఫ్లాట్స్ దగ్గర కూడా మరో చైన్‌స్నాచింగ్ జరిగింది. కాగా... ఈ సంఘటనలు సమీపంలోని సీసీ కెమెరాలో నమోదు కావడంతో వాటి ద్వారా నిందితులను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

రెట్టింపు చార్జీలు వసూలు చేస్తోన్న ట్రావెల్స్ బస్సులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రైవేట్ ట్రావెల్స్ యజమాన్యం ఆర్టీసీ బస్సు చార్జీలకన్న రెట్టింపు ఛార్జీలు వసూలు చేస్తున్నాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆర్టీసీ ఎండీ రమణారావును కలిసిన ఆయన హైదరాబాద్ నుండి ఆంధ్ర, ఇతర దూర ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులను ఎక్కువగా నడపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రాన్స్‌పోర్టు ప్రిన్సిపాల్ సెక్రెటరీ సునీల్ శర్మకు కలిసి ప్రైవేట్ ట్రావెల్స్ ప్రజల వద్ద నుండి ఆర్టీసీ బస్సులకన్న అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. తెలంగాణలో లారీల నుండి మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలలో లారీలపై టైబా, తాయి బజార్ మరియు ఇతర పేర్లపై అనధికారికంగా శిస్తూ వసూలు చేస్తున్నారని, దీనిపై ట్రాన్స్‌పోర్టు, లేబర్ ఇతర శాఖల మంత్రులతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్న శ్రీనివాస్‌గౌడ్ అభ్యర్థనపై సునీల్ శర్మ సానుకూలంగా స్పందించారు.

మోడీతో చంద్రబాబు భేటీ.. అందుకేనా!



గుంటూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రయోజనాలను ఢిల్లీలో తాకట్టుపెట్టి కేవలం వ్యక్తిగత లబ్ధి కోసమే ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్ర మోడీని కలుసుకోనున్నారని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తన మూడున్నరేళ్ల పాలనలో చంద్ర బాబు ఏమి సాధించారని బొత్స ప్రశ్నించారు. బీజేపీ, టీడీపీల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించేందుకు చంద్రబాబుపై వచ్చిన అవినీతి ఆరోపణలు విచారణకు రాకుండా మోదీని ప్రసన్నం చేసుకొనేందుకు చంద్రబాబు భేటీ కాబోతున్నారని అభిప్రాయ పడ్డారు. గుంటూరులో బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లా డారు. రాష్ట్రంలో పరిపాలన ఆశ్చర్యకరంగా ఉంది. జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజల నుంచి పూర్తి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఇప్పటికే పది లక్షలు దరఖాస్తులు వచ్చాయి. ప్రభుత్వ విధానం ఎలా ఉందంటే పోలీసులను పెట్టి దౌర్జన్యం చేసి మరీ జన్మభూమిని నిర్వహిస్తున్న విషయం నిజం కాదా,. వైఎస్‌ఆర్ హయాంలో ఇల్లు లేని లక్షలమందికి ఇళ్లు కట్టించి ఇచ్చాం. గుడిసె లేని రాష్ట్రం కోసం ఎంతగానో శ్రమించాం. మూడున్నరేళ్లు గడిచినా ఒక్క ఇళ్లయినా కట్టించి ఇచ్చారా అని చంద్రబాబు పాలనపై మండిపడ్డారు. కల్తీకి కేంద్రంగా గుంటూరు తయారు అయ్యిందని, ఆ కల్తీలో ఏపీ మంత్రులు, అధికారులకు ప్రమేయం ఉందని బొత్స ఆరోపించారు. అధికారాన్ని అడ్డుపెట్టు కొని పలు అక్రమాలకు పాల్పడుతున్నారని, కిడ్నీ రాకెట్‌కు కూడా గుంటూరు కేంద్రంగా మారిందన్నారు. పేదరికాన్ని ఆసరాగా చేసుకుని ప్రభుత్వ పెద్దల అండదండలతో కిడ్నీ రాకెట్ నడస్తుండటం కన్నా దారుణం మరొకటి ఉండ దన్నారు. కిడ్నీ రాకెట్‌పై సమగ్రమైన విచారణ చేసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. టీడీపీ ప్రభుత్వానికి ఆఖరి రోజులు వచ్చాయని, మంత్రులు, నేతల అవినీతే అందుకు నిదర్శనంగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. మార్చి మొదటివారంలో వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కొనసాగిస్తోన్న ప్రజాసంకల్పయాత్ర గుంటూరు జిల్లాలో ప్రవేశించనుందని వివరించారు.

నాకొద్దు.. మా ఆవిడకే



- కు.ని. ఆపరేషన్‌పై పురుషుల విముఖత
- భార్యలనే ప్రోత్సహిస్తున్న భర్తలు
- వేసెక్టమిపై పలు అనుమానాలు
- లైంగిక పటుత్వం దెబ్బతింటుందని అపోహ
- అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం

కరీంనగర్ -సూర్యప్రధానప్రతినిధి : కుటుంబ నియంత్రణ ఆపరేషన్ అంటేనే పురుషులు జడుసుకుంటున్నారు. ఆ భాధ్యత ఆడవాళ్లదే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత వైద్య విధానంలో ఆడవారికి ట్యూవెక్టమీ, మగవారికి వెసేక్టమి ఆపరేషన్లు అందుబాటులోఉన్నప్పటికి, ఈ విషయంలో పురుషులు నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో నూటికి నూరు శాతం మహిళలే ట్యూబెక్టమీ ఆపరేషన్లు చేయించుకుంటూ మధ్య వయసులోనే అనారోగ్యం పాలవుతున్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే వైద్యశాఖాధికారులు స్పందించి పురుషులకు వెసెక్టమీ ఆపరేషన్లపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. రోజు రోజుకు పెరిగిపోతున్న జనాభా వృద్ధిరేటును ఆరికట్టెందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అనేక కార్యక్రమాలను చేపడుతున్నాయి. ఇందుకోసం సామాజిక చైతన్యాన్ని కలిగించేందుకు చిన్న కుటుంబం చింత లేని కుటుంబం ఒకరు ముద్దు ఇద్దరు హద్దు అనే నినాదాలతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నాయి. అయితే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు అనుకున్న మేరకు జరుగుతున్నప్పటికి మగవాళ్లు ముందుకు రాక పోవడంతో విధి లేని పరిస్థితుల్లో ఎక్కువశాతం ఆడవాళ్లు మాత్రమే చేసుకుంటున్నారు. వాస్తవానికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ఆడవాళ్ల కంటే మగవాళ్లకే సులువుగా ఉంటుందని వైద్యశాఖ పదే పదే సూచిస్తున్న మగవాళ్లు మాత్రం కు.ని ఆపరేషన్‌కు దూరం ఉంటూ ఆడవాళ్లనే చేయించుకోవాల్సిందిగా ఒత్తిళ్లు చేస్తుండడం ప్రస్తుతం సాధారణం అయి పోయింది.

వెస్టెమీ చేసుకోవడమే శ్రేయస్కరం

వాస్తవానికి కుటుంబ నియంత్రణలో భాగంగా మహిళలు ట్యూబెక్టమీ ఆపరేషన్ చేసుకోవడం కంటే పురుషులు వెసెక్టమీ చేసుకోవడం సులువైన పద్ధతిగా వైద్యాధికారులు పేర్కొంటున్నారు.

మహిళల్లో ట్యూబెక్టమీ ఆపరేషన్ చేసుకుంటే మధ్య వయసులో గర్భాశాయ సమస్యలు వచ్చే అవకాశం ఉందని, అదే పురుషుల్లోనైతే ఎటువంటి సమస్య ఉండదని ఘంటాపథంగా పేర్కొం టున్నారు.

అవాగహన కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం

కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల విషయంలో పురుషులకు అవగాహన కల్పించడంలో వైద్యశా అధికారులు విఫలం అవుతున్నారు. పల్స్ పోలియెను విజయవంతం చేసేందుకు ఏ మేరకు కృషి చేస్తున్నారో అదే తరహాలో వ్యాసెక్టమీ ఆపరేషన్లపై కూడా అవగాహన కల్పిస్తే చాలా వరకు లక్ష్యం నెరవేరే అవకాశాలు ఉన్నాయి. వ్యాసెక్టమీ ఆపరేషన్లపై పురుషుల్లో ఉన్న అపోహాలను తొలగించేందుకు కరపత్రాలతో విస్తృత ప్రచారం చేస్తే కొంత మేరకైనా ఆశించిన ఫలితాలు వచ్చే అవకాశాలుంటాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పురుషుల్లో అపోహాలెన్నో

వెసెక్టమీ ఆపరేషన్‌పై పురుషుల్లో నెలకొన్న అనేక రకాల ఆపోహాలు వారిని అటువైపు వెళ్లకుండా అడ్డుకుంటున్నాయి. వెసెక్టమి ఆపరేషన్ చేయించుకుంటే శారీరకంగా ఎబలహీనపడుతారని, తమలో లైంగిక పటుత్వం దెబ్బ తింటుందని అనుమానాలు ఉన్నాయి. కాని వాస్తవానికి మహిళలకంటే పురుషుల్లోనే సులువుగా కుని. ఆపరేషన్ పూర్తవుతుందని ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని వైద్యాశాఖ సుస్పష్టం చేస్తోంఇ. ట్యుబెక్టమీ చేయించుకున్న మహిళలకు ప్రభుత్వం రూ.880 ప్రోత్సాహకం అందిస్తుండగా, పురుషులకు మాత్రం రూ.1400 అందచేస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులైతే అదనంగా ఇంక్రిమెంట్‌ను కూడా కలుపుతుంది.

ఆత్మవంచన చేసుకున్న టీడీపీ

వైసీపీ ఎమ్మెల్సీ ఉమారెడ్డి విమర్శలు



గుంటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అవినీతిని చట్టపరమైన కార్యక్రమంగా చేశారని ఎమ్మెల్సీ వైసీపీ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు విమర్శించారు. జన్మభూమి వినతులు కట్టలు కట్టి పక్కన పారేస్తున్నారని చెప్పారు. కల్తీతో రైతులు నష్టపోయినా చంద్ర బాబు సర్కార్ తమ వైఖరి ఏంటో చెప్పటం లేదన్నారు. గత మూడేళ్ల కాలంలో రైతాంగం ఆదాయం 8.5శాతం తగ్గిందని గుర్తుచేశారు. ఇంకా రైతులను మోసగించి, తప్పుదోవ పట్టిస్తున్న టీడీపీ సర్కార్ ఆత్మవంచన చేసుకొని పాలన సాగించవద్దని ఉమ్మా రెడ్డి హితవు పలికారు.

15నే మకర సంక్రాంతి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సంక్రాంతి 14నా లేక 15నా అనే సందిగ్ధతకు తెర పడింది. మకర సక్రాంతి ఈనెల 15న జరుపుకోవాలని తెలంగాణ విద్వత్సభ స్పష్టం చేసింది. జనవరి 14 న బోగి, 15న మకర సంక్రాంతి, 16న కనుమ పండుగలను జరుపుకోవాలని తెలం గాణ విద్వత్సభ అధ్యక్షులు చంద్రశేఖర శర్మ సిద్ధాంతి వెల్లడించారు. 14న రాత్రి 7.15కు సూర్యుడు మకర రాశిలో ప్రవేశిస్తాడని.. మరుసటి రోజును సంక్రాంతిగా జరుపుకోవాలని విద్వత్సభ స్పష్టం చేసింది. ఇదివరకు జరిగిన జ్యోతిష సమ్మేళనంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు కేవీ రమణాచారిని విద్వత్సభ ప్రతినిధి బృందం కలిసి సంక్రాంతి సెలవులకు సంబంధించిన పత్రాన్ని అందజేసింది. కాగా..సోషల్ మీడియాలో పండుగపై పుకార్లు వచ్చిన సందర్భంగా వాటిలో ఎటువంటి వాస్తవం లేదని విద్వత్సభ స్పష్టం చేసింది. పంచాంగం ప్రకారమే తాము ఈ తేదీలను ఇదివరకే ప్రకటించామని.. వాటి ఆధారంగానే ప్రభుత్వం కూడా సెలవులను ప్రకటించిం దని సిద్ధాంతి గుర్తు చేశారు.

కావ్యహిత కోసం ఫిబ్రవరి 10 తుది గడువు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కావ్యహిత పథకం క్రింద బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన రచయితలు, రచయితలు, కవులు, కవయిత్రులు తమ రచనలను ముద్రించుకోవడానికి వీలుగా తెలంగాణా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు గరిష్ఠంగా యాభైవేల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ పథకం కింద దరఖాస్తు చేయువారు నివాస, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలతో కూడిన తమ దరఖాస్తుతోపాటు రచనల రెండు ప్రతుల్ని మెయిల్ ఐడికి గాని, తెలంగాణా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు కార్యాలయం, తిలక్ రోడ్, బొగ్గులకుంట, హైదరాబాద్ కు గానీ ఈ సంవత్సరం ఫిబ్రవరి 10వ తేదీలోగా పంపవచ్చు. గడువు తేదీలోగా వచ్చిన రచనలను నిపుణుల కమీటి పరిశీలించి నియమ నిబంధనల మేరకు అర్హమైన వాటిని ఎంపిక చేసి, ఆర్థిక సహాయం కోసం సిఫారసు చేస్తుంది. ఆధ్యాత్మిక, చారిత్రక, పౌరాణిక, సామాజిక అంశాలకు సంబంధించిన కవిత్వం, విమర్శ, వ్యాసం, వ్యాఖ్యానం, కథ, నవల, పరిశీలనాత్మక వ్యాసాలు, సిద్ధాంత వ్యాసాలు మున్నగు రచనలను ఈ పథకం క్రింద పరిగణనలోకి తీసుకుంటారు. పేద బ్రాహ్మణ రచయితలకు, రచయితలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. గ్రంథ ముద్రణకు తగు అనుమతి ఇవ్వబడిన తర్వాత తగు నిధులు విడుదల కావడానికి ముద్రించబడిన గ్రంథంయొక్క పది (10) ప్రతులను పంపించాలి.


నగరంలో అంతర్జాతీయ పతంగుల పండగ

- 13 నుంచి 15 వరకు పరేడ్‌గ్రౌండ్‌లో ఉత్సవాలు
- కైట్ ఫెస్టివల్‌తోపాటు స్వీట్ ఫెస్టివల్
- ఒకే వేదికపై 1000 రకాల స్వీట్లు
- పోటీలో పాల్గొనే వారికి ఉచిత ప్రవేశం
- సచివాలయంలో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌కు సంబంధించి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి చందూలాల్




హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణలో రేపటినుంచి అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆజ్మీరా చందూలాల్ వెల్లడించారు. గురువారం సచివాలయంలో పర్యాటక కార్యదర్శి బుర్రా వెంకటేశం తో కలిసి ఇంటర్ నేషనల్ కైట్ అండ్ స్వీట్ పెస్టివల్ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి చందూలాల్ మాట్లాడుతూ సికింద్రాబాద్ లోని పరెడ్ గ్రౌండ్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 13 నుండి 15 వరకు తెలంగాణ పర్యాటక శాఖ మూడో సారి ఇంటర్ నేషనల్ కైట్ పెస్టివల్ తో పాటు స్వీట్ పెస్టివల్ ను కలిపి నిర్వహిస్తున్నామన్నారు. ఈ స్వీట్ పెస్టివల్ లో 1000 రకాల స్వీట్లు ను ఒకే వేదికపైన ప్రధర్శించటం ప్రపంచంలో ఇదే మొదటిసారి అన్నారు. హైదరాబాద్ లో నివసిస్తూన్న వివిధ రాష్ట్రాల, దేశాల ప్రజలు స్వయంగా తయారు చేసిన ఈ స్వీట్లును ప్రదర్శించటంతో పా టు అమ్మకాలను జరుపుకునేం దుకు కౌంటర్లను ఏర్పాటు చేసామన్నారు. అనంతరం బుర్రా వెంకటేశం మాట్లాడు తూ హైదరాబాద్‌కి అంతర్జా తీయ నగరంగా పేరుం దని, ఆ స్థాయిలో స్వీట్ పెస్టివల్ ను నిర్వహిస్తున్నామన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళ లు ఒకే కౌంటర్ వద్ద స్వీట్లు ను తయారు చేయ టం ద్వారా మిని ఇండియా ను తలపించే విధంగా ఉంటుంద న్నారు. వివిధ సంస్కృతులు , సాంప్రదాయాలు ప్రకారం తయారు చేస్తున్న స్వీట్లు బిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిక నిలు స్తుందన్నారు. 15 దేశాలతో పాటు 25 రాష్ట్రాల నుంచి మహి ళలు స్వయంగా తయారు చేసిన 1000 రకాల స్వీట్లు అందరికి అందుబాటు ధరలలో ఉంటా యన్నారు. హైదరాబాద్ నగరా నికి అంతర్జాతీయ ఖ్యాతి లబించేలా ఏర్పాట్లు చేసామన్నారు. ప్రతిరోజు లక్ష మందికి పైగా సందర్శకులు వస్తున్నట్లు వెల్లడించారు. కైట్ అండ్ స్వీట్ పెస్టివల్ లో పాల్గొనే వారికి ఉచిత ప్రవేశాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు.

త్యాగరాయ గానసభలో ఎన్టీఆర్ వర్ధంతి సభ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఈ నెల 18న నగరంలోని త్యాగరాయ గాన సభలో ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి సభను నిర్వహించనున్నట్లు టీటీడీపీ నేత పి. సాయిబాబా తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్టీఆర్ 22వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్‌కు నివాళి అర్పించేందుకు ఆయన అభిమానులు పెద్దఎత్తున దివ్యాంగులకు దుస్తుల పంపిణి, సహపంక్తి భోజనాలు, వసతి గృహంలో విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలు కల్పించడం వంటి సామాజక సేవా కార్యక్రమాలను చేపడతామని ఆయన పేర్కొన్నారు.

చంద్రబాబు ప్లాన్ బాగానే ఉంది



అమరావతి, మేజర్‌న్యూస్ : అమరావతి నిర్మాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్లాన్ బాగానే ఉందని సీపీఐ జాతీయ నాయకుడు కె. నారాయణ పేర్కొ న్నారు. గురువారం ఆయన మరో ఇద్దరు సీపీఐ నేతలతో కలిసి సైకిల్‌పై సచివాలయం చూసేందుకు వచ్చారు. ఈ సందర్భంగా విలేక రులతో మాట్లాడుతూ చంద్రబాబు ప్లాన్ అయితే బాగుంది, రోడ్లు దీర్ఘకా లికంగా ఉండేలా వేస్తున్నారు, ఆయన ఆలోచనలు బాగానే ఉన్నప్పటికీ ఆచర ణలో మాత్రం సాధ్యం కాకపోవచ్చు అన్నారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పైకి చిరునవ్వు చిందిస్తూ మొండి చెయ్యి చూపిస్తున్నాడు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి కాపిటల్ నిర్మించాల్సిన బాధ్యత కేంద్రం మీద ఉంది అని ఆయన అన్నారు. అలాగే మట్టి, నీరు ఇస్తే రాజధాని అయిపోతుందా, రెండు ఏళ్ళుగా ముఖ్యమంత్రికి అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం ఏంటి, అమరావతి, పోలవరం నిర్మించాల్సిన బాధ్యత కేంద్రానికి ఉంది అని నారాయణ వ్యాఖ్యానిం చారు. చంద్రబాబు, జగన్ కేసులకు భయపడి మోదీని ఏమి అనలేకపోతున్నా రని భయపడి, బతిమలాడితే నిధులు రావని పోరాడితే లాలూ ప్రసాద్ యాదవ్ లాగా జైల్లో పెడతారేమో అని భయపడుతున్నారని, జైలుకి వెళితే ఏం అవుతుంది, తర్వాత హీరోలు అవుతారు అని నారాయణ పేర్కొన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్‌ని జైల్లో పెట్టారు., 2019లో బీహార్‌లో ఆయన సత్తా ఏంటో చూపిస్తాడు, దక్షిణాది రాష్ట్రాల్లో మోడీ సత్తా ఏ పాటిదో మొన్న తమిళనాడు ఆర్కే నగర్ ఎన్నికల్లోనే తేలిపోయిందన్నారు. నోటా కంటే తక్కువ ఓట్లు బీజేపీకి రావడంతో మోడీ మళ్ళీ ఆలోచనలో పడ్డారని, మొన్నటివరకు వెళదామని అనుకున్నారు.

పేదరిక నిర్మూలనే సీఎం చంద్రబాబు ధ్యేయం

ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్



కర్నూలు, సూర్య ప్రతినిధి : రాష్ట్రంలో ప్రతి మహిళ స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెంది పేదరికాన్ని నిర్మూలించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ అన్నారు. నోడల్ అధికారి వెంకటరమణ, తహశీల్దార్ అంజనా దేవి ఆధ్వర్యంలో బేతంచర్ల గ్రామంలో జరిగిన జన్మభూమి-మావూరు కార్య క్రమానికి ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్, జడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ ముఖ్యఅతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు విడతల వారీగా రుణమాఫీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కింద న్నారు. చంద్రన్న బీమా ద్వారా ఎంతోమంది పేదల జీవితాల్లో వెలుగునింపడం జరుగు తుందని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్క రించాలన్న ఉద్దేశంతో జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పొదుపు మహిళలకు పొదుపు రుణాల చెక్కులను, రైతు పథం కింద 2 ట్రాక్టర్లను అందజేశారు.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
12 జనవరి 2018



నెల్లూరు మేయర్‌పై చీటింగ్ కేసు

నెల్లూరు, మేజర్‌న్యూస్: నెల్లూరు మేయర్ అబ్దుల్ అజీజ్‌కు షాక్ తగిలింది. స్టార్ ఆగ్రో పేరుతో మోసాలకు పాల్పడ్డారనే ఆరోపణలతో మేయర్ తో పాటు అతిని సోదరుడు జలీల్, ఆ సంస్థ డైరెక్టర్ అనిల్‌పై మద్రాస్ పోలీస్ కమిషనరేట్‌లో చీటింగ్ కేసు నమోదైంది. ప్రసాద్ జెంపెక్స్ అనే కంపెనీ స్టార్ ఆగ్రోలో వాటా కోసం ఇచ్చిన రూ. 42 కోట్లు తమ ఖాతాల్లోకి మళ్లించు కున్నా రంటూ గత ఏడాది డిసెంబర్‌లో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదును పరిశీలించిన అనంతరం మద్రాస్ సీసీబీ (సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్) అండర్ సెక్షన్ 406,420, 506, రెడ్ విత్ 120-బి కేసులు నమోదు చేసింది. మరోవైపు మేయర్ అజీజ్ సోదరులు ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు. కాగా అబ్దుల్ అజీజ్‌పై చీటింగ్ కేసు వ్యవహారంలో అధికార టీడీపీలో కలకలం రేపుతోంది.

అది నా అదృష్టం : వైసీపీ ఎమ్మెల్యే రోజా

తిరుమల, మేజర్‌న్యూస్ : వైసీపీ ఎమ్మెల్యే రోజా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి తిరుమలకు వచ్చిన రోజా వీఐపీ విరామ సమయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అధికారులు రోజాకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలంతా తమ తమ బంధువులను పిలుచుకుని సంక్రాంతి సంబరాలు చేసుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఎందుకంటే చిత్తూరు జిల్లాలో జగన్ ప్రజాసంకల్ప యాత్ర చేస్తున్నారని, తమ నాయకుడు పండుగలో తమతో పాలుపంచుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని రోజా పేర్కొన్నారు



పరిశ్రమల హబ్‌గా దొనకొండ

- పరిశ్రమల స్థాపనతోనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి
- రహదారులు, నీరు, విద్యుత్ మౌలిక వసతులు ఏర్పాటు చేస్తాం
- పశ్చిమ ప్రాంతంలో వలసల నివారణకు చర్యలు తీసుకుంటాం
- మూడున్నరేళ్లలో దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం
- 'జన్మభూమి - మావూరు' సభలో పెన్షన్లు, రేషన్ కార్డులు, రైతు రథాలు పంపిణీ : మంత్రి శిద్ధా రాఘవరావు

దొనకొండ, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ప్రతీ ఒక్కరు ఆనందంగా జీవితం గడపాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధేశం అని రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. గురువారం 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా దొనకొండ రైల్వే మైదానంలో జరిగిన జన్మభూమిలో మంత్రి శిద్ధా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలను ఉద్ధేశించి మాట్లాడారు. ఈనెల 2న దర్శిలో ముఖ్యమంత్రి పాల్గొన్న జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి 70 వేల మంది ప్రజానీకం అంకిత భావంతో తరలివచ్చి చరిత్ర సృష్టించారన్నారు. ప్రజల సమస్యలను వారి వద్దనే నేరుగా వచ్చి తెలుసుకోని పరిష్కరించడానికే జన్మభూమి కార్యక్రమం ఉద్ధేశించబడిందని అన్నారు. ప్రజాస్వామ్యంలో అనేక సమస్యలు ఉంటాయని ముఖ్యంగా పింఛన్లు, రేషన్ కార్డులు అవసరంతో పాటు రెవెన్యూ, పోలీసుల



సమస్యలు ఉంటాయని అన్నారు. వాటిని జన్మభూమి కార్యక్రమంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో గత పది రోజులగా జన్మ భూమి-మా ఊరు కార్యక్రమం ప్రతీ గ్రామంలో బ్రహ్మాండంగా జరిగింది. ఇందుకోసం కృషిచేసిన జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగాన్ని అభినంది స్తున్నానన్నారు. ప్రజల సమస్యలు తీర్చి వారి జీవితం ఆనందంగా ఉంచాలనే ఎంతో కృషి చేస్తుందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం విడిపోయిన తర్వాత ఆర్ధిక లోటులోనూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలో వలసలు నివారించడానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి దొనకొండలో పారిశ్రామిక నడవను ఏర్పాటు చేస్తామని ప్రకటింప పచేశామన్నారు. త్వరలో ఇక్కడ పరిశ్రమలు రానున్నాయని, రహదారులు, నీరు, విద్యుత్ తదితర సౌకర్యాలపై చర్చలు జరగుతున్నాయని పెద్ద పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. త్వరలో తప్పకుండా పరిశ్రమలు వస్తాయని, వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.

షెడ్యూల్ కులాలకు 102 రకాల వ్యాపారాలు చేసుకొనేందుకు వీలుగా సబ్సిడీతో రుణాలు అందిస్తున్నామన్నారు. అమరావతి నుంచి అనంతపూర్ దొనకొండ మీదగా 45 వేల కోట్ల రూపాయల వ్యయంతో 8 వరుసల రహదారిని నిర్మిస్తున్నామన్నారు. దీని వలన మన ఈ ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

దర్శి నియోజకవర్గంలో 1800 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. గ్రామాల్లో త్రాగు నీటి అవసరాలు తీర్చేందుకు కోసం తన సొంత నిధులతో 70 ఆర్వోలు ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. ముండ్లమూరు మండలం కెల్లంపల్లి గ్రాస్తులు 70 ఏళ్ల చిరకాల వాంఛను నెర వేర్చామని ఇచ్చిన మాట ప్రకారం 321 మందికి 624 ఎకరాలు పట్టాలు ఇచ్చి చరిత్ర సృష్టించామన్నారు. దొనకొండలో ఇంకా సిసి రోడ్ల నిర్మాణానికి 25 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామని మంత్రి ప్రకటించారు. ప్రతీ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషిచేస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టే అభి వృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు సహకారం అందించాలన్నారు. తొలుత గా మంత్రి లక్ష రూపాయల ఎస్సీ కార్పొరేషన్ నిధులతో వీరాంజనేయులుకు మంజూరైన ఐస్‌క్రీం బండి ని మంత్రి పంపణీ చేశారు. అలాగే 6.24 లక్షల రూపాయల చొప్పున మంజూరైన రైతు రథాలను మంత్రి లబ్ధిదారులైన అయివోలు వెంకటేశ్వర్లు, తాడి కోటి రెడ్డిలకు పంపణీ చేశారు. తదుపరి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరై మైక్ సెట్, కిరాణా షాపు, బట్టల షాపు, డిటిపి జిరాక్స్ షాపు, టెంటు హౌస్, తైవాన్ ట్రేయర్ తదితర యూనిట్లు, సైలేజీ, సమీకృత ఆహారం, వైద్య శిబిరం తదితర ప్రదర్శన శాలలను మంత్రి




సందర్శించారు. వైద్య శిబిరంలో మంత్రి ఆరోగ్యపరీక్షలు చేయించుకున్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన సమంతం కార్యక్రమంలో మంత్రి పాల్గొని గర్భిణీ స్త్రీలకు చీర, రవిక, గాజులు, పూలు, పండ్లు, పసుపు, కుంకుమ అందజేసి దీవించారు. చిన్నారులకు అన్న ప్రాసన చేసి మంత్రి ఆశీర్వదించారు. తదనంతరం గ్రామ సభలో కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థి నులు కోలాట ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. తదుపరి జన్మభూమి ప్రతిజ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

అనంతరం లబ్ధిదారులకు రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఇంటి పట్టాలు, మహిళా సంఘాలకు 50 లక్షల బ్యాంకు రుణాలు, డిగ్రీ కళాశాల విద్యార్దులకు ఉపకార వేతనాలు మంత్రి పంపిణీ చేశారు. 5 కె రన్‌లో విజేతలైన విద్యార్ధులకు మంత్రి బహుమానాలు అందజేశారు. రూ 1.50 కోట్లతో బ్యాంకు చెక్కును స్త్రీ నిధి క్రింద రైతు సంఘాల సభ్యులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి జన్మభూమి ప్రత్యేక అధికారి ఎకెజా, కాపు కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఏఎంసీ ఛైర్మన్ సూరె చిన సుబ్బారావు, దర్శి నియోజకవర్గ ప్రత్యేక అధికారి డా బి రవి, డిఎఫ్ఓ మహబూబ్ బాష, ఎంఎస్‌వో రమేష్, తహశీల్ధార్ కె వెంకటేశ్వర్లు, సర్పంచ్, ఆవులపల్లి వెంకటలక్ష్మీ, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు, మక్భూల్, ముండ్లమూరు, దర్శి ఎంపీపీ మందలపు వెంకటరావు, సంజీవయ్య, కనీస వేతనాల సంఘం డైరెక్ర్ శోభారాణి తదితరులు అధికారులు, అనధికారులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

13న తిరుపతి, చిత్తూరులో సీఎం పర్యటన

సొంత ఊరు సంక్రాంతికి నారావారిపల్లి సీఎం



చిత్తూరు,సూర్యబ్యూరో: ముఖ్యమంత్రి చంద్ర బాబు సంక్రాంతి పండగ కోసం నారావారి పల్లికి విచ్చేయనున్నారు. ఈ విడత పర్యటనలో సీఎం మూడు రోజుల పాటు జిల్లాలోనే ఉంటారు. ఇప్పటి వరకు ఆయన పర్యటనకు సంబంధించి అందిన సమాచారం మేరకు పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. సీఎం 13న చిత్తూరుకు చేరుకుంటారు. చిత్తూరులో 1వ పట్టణ మోడల్ పోలీసుస్టేషన్‌ను ప్రారంభిస్తారు. అనంతరం పురపాలక బస్టాండు (పాత బస్టాండు)వద్ద కాంప్లెక్స్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఆపై చిత్తూరు అపోలో ఆసుపత్రిలో నిర్వహించే కార్యక్రమంలోనూ పాల్గొననున్నట్లు విశ్వస నీయంగా తెలిసింది. చిత్తూరులో కార్యక్రమాలు ముగించుకుని సీఎం నేరుగా స్వగ్రామం నారావారిపల్లికి చేరుకుంటారు. అక్కడ కుటుంబ సభ్యులతో కలసి సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. మరోవైపున 13న తిరుపతిలో 9ఐటీ కంపెనీల ప్రారంభోత్సవాలు పూర్తిచేసుకుని రేణిగుంట వద్ద జోహో కంపెనీ ప్రారంభించనున్నట్లు తెలిసింది.

మంత్రి దేవినేని నుంచి నా కుటుంబానికి ప్రాణహాని



పోలీసులను ఆశ్రయించిన యువతి ప్రవిజ

హైదరాబాద్, సూర్యబ్యూరో: ఏపీ భారీ నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, ఆయన అనుచరుల నుంచి తనకు, తన భర్తకు ప్రాణహాని ఉందని, రక్షణ కావాలని ఓ యువతి హైదరాబాద్ పోలీసులను ఆశ్రయిం చింది. అట్లూరి ప్రవిజ అనే యువతి గతంలో విజయవాడలో నివాసం ఉంది. ఓ భూమి వివాదం కేసులో లోకాయుక్తలో కేసు వేసింది. విజయవాడ నుంచి హైదరాబాద్ వచ్చి యూసుఫ్‌గూడలో ఉంటోంది. అయితే అపరిచిత వ్యక్తులు తమ ఇంటికి వస్తున్నారని, మంత్రికి అక్కడి పోలీసులు సహకరిస్తున్నారని ఆమె ఫిర్యాదులో వివరించింది. అయితే కేసు నడుస్తున్న సమయంలో రక్షణ ఇవ్వలేమని, హైదరాబాద్‌లో ఏమైన ఇబ్బంది ఉంటే 100 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని బంజారాహిల్స్ పోలీసులు ఆమెకు సూచించారు.

నేటి నుంచి పీపీఆర్ కబడ్డీ లీగ్



విజయవాడ, సూర్య బ్యూరో : మేఘా ఇంజనీరింగ్ అండ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి మూడు రోజులపాటు రాష్ట్ర స్థాయి పీపీఆర్ కబడ్డీ లీగ్ పోటీలు దోకిపర్రులో జరగనున్నాయి. మహిళలు, పురుషుల కేటగిరీలో జరిగే పోటీలను శుక్రవారం కృష్ణా జిల్లా గుడ్ల వల్లేరు మండలం దోకిపర్రు గ్రామంలో ఎంఈఐఎల్ ఛైర్మన్ పీపీ.రెడ్డి ప్రారంభిస్తారు. ఆదివారం సాయత్రం కబడ్డీ పోటీల్లో విజేతలైన జట్లకు మేఘా ఛైర్మన్, ఎండీలు పీపీ.రెడ్డి, పీవీ.కృష్ణారెడ్డి బహుమతి ప్రధానం చేయనున్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. పోటీల్లో తొలి మూడు స్థానాలు పొందిన మహిళ, పురుష జట్లకు విడివిడిగా నగదు బహుమతులను అందచేయనున్నారు. ప్రతి ఆటలో ఉత్తమ ఆటగాడిని ఎంపిక చేసిన నగదు బహుమతిని అందచేస్తారు.

ఏపీసీఆర్‌డీఏ కార్యాలయంలో ప్రాజెక్టులపై సమీక్ష



విజయవాడ, సూర్య బ్యూరో : అమరావతి రాజధాని నగరంలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులపై విజయవాడ ఏపీసీఆర్‌డీఏ కార్యాలయంలో గురువారం ఏపీసీ ఆర్‌డీఏ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీసీఆర్‌డీఏ సీఈలు టి.ఆంజనేయులు, కె. రాజేంద్ర ప్రసాద్, జక్కా శ్రీనివాసరావు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అడిషనల్ డైరెక్టర్ ఎన్.వి.ఆర్.కె.ప్రసాద్, ప్రాజెక్ట్ మేనేజర్ సీహెచ్.దొరబాబు, ఏపీసీఆర్‌డీఏ ఇంజనీరింగ్ అధికారులు, ఏడీసీ అధికారులు, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతోపాటు జోన్ 1, 2, 3 ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీల ప్రతినిధులు, ఆర్వీ అసోసియేట్స్, సీహెచ్ టు ఎం ప్రతినిధులు సమావేశ:లో పాల్గొన్నారు. ఎల్పీఎస్ జోన్ 1, 2, 3 డిజైన్లలను వెంటనే సమర్పించాలని, వాటిని పరిశీలించి ఆమోదించడం జరుగుతుందని సంబంధిత కాంట్రాక్టు సంస్థలను అధికారులు ఆదేశించారు. ఇంటిగ్రేషన్, డిజైన్, ఫీల్డ్‌కు సంబంధిత అంశాలపై చర్చించారు. ఏవైనా సమస్యలుంటే సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరిస్తారని, సమన్వయంతో నిర్ణీత షెడ్యూలు ప్రకారం పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది.

ఘనంగా తిరుమలనంబి 'తన్నీరు అముదు' ఉత్సవం

శ్రీవారి ఆలయంలో ముగిసిన అధ్యయనోత్సవాలు

తిరుమల, మేజర్‌న్యూస్ : శ్రీ వైష్ణవ భక్తాగ్రేసరుడు, శ్రీ వేంకటేశ్వరుని సేవలోనే తన జీవితాన్ని అర్పించిన మహనీయుడైన శ్రీ తిరుమలనంబి సేవల స్మృత్యర్థం ప్రతి ఏడాది నిర్వహించే తిరుమలనంబి "తన్నీరముదు" ఉత్సవాన్ని తిరుమలలో గురువారంనాడు అత్యంత ఘనంగా నిర్వహించారు. అధ్యయనోత్సవాలు గత ఏడాది డిసెంబరు 18న ప్రారంభమై గురువారం వరకు 25 రోజుల పాటు జరిగాయి. ఈ ఉత్సవాన్ని సాధారణంగా అధ్యయనోత్సవాల చివరి రోజున నిర్వహించడం ఆనవాయితి. గురువారం సాయంత్రం సహస్ర దీపాలంకార సేవ అనంతరం శ్రీమలయప్పస్వామివారు తిరుమాడ వీధి ఆలయ ప్రదక్షిణంగా వాహనమండపానికి వేంచేపు చేశారు. తిరుమలనంబి ఆలయమునకు వీధి ప్రదక్షిణముగా ఆలయ మర్యాదలతో తిరుమలనంబి వంశీకులు శిరస్సుమీద ఆకాశగంగ తీర్థాన్ని బిందెలలో వాహనమండపానికి మోసుకు వచ్చిన అనంతరం వేదమంత్రోచ్ఛారణ నడుమ జీయర్ స్వాములు, ఆచార్య పురుషులు, ప్రబంధ గాయకులు, వైష్ణవులు, దేవస్థాన అధికారులు ఆలయంలోనికి పవిత్ర తీర్థజలంతో వేంచేపు చేశారు. అనంతరం తిరుమలనంబి వంశీకులు స్వామివారి మూలవిరాట్టు పాదాలపై అమరిఉన్న బంగారు తొడుగునకు పవిత్ర ఆకాశగంగ జలంతో అభిషేకించారు. ఈ సందర్భంగా వైదికులు తిరుమల నంబి రచించిన "తిరుమొళి పాశురాలను" పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో జీయర్‌స్వాములు, తోళప్పచార్యుల వంశీకులు ఆలయ



అర్చకులు మరియు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

చారిత్రక ప్రాశస్త్యం

చారిత్రక ప్రాశస్త్యం మేరకు శ్రీ తిరుమలనంబి క్రీ.శ. 973వ సంవత్సరంలో పవిత్ర పురట్టాసి మాసంలో అనూరాధ నక్షత్రమందు జన్మించారు. వీరు సాక్షాత్తు శ్రీ భవగవత్ రామానుజాచార్యులవారికి మేనమామ కూడా. ఈయన రోజూ పాపవినాశ తీర్థమునుండి కుండలో నీరు తీసుకొనివచ్చి శ్రీవారి ఆలయంలో స్వామివారికి దైనందిన పాదపూజ నిర్వహించేవారు. ఒకరోజు తిరుమలనంబి యధాప్రకారం స్వామివారి సేవకై పాపవినాశనం నుండి జలాన్ని కుండలో మోసుకొని వస్తుండగా సాక్షాత్తు శ్రీవేంకటేశ్వర స్వామి వేటగాని రూపంలో వచ్చి నంబిని "తాతా" (అయ్యా) అని పిలుస్తూ దాహం తీర్చుకోవడానికి ఆ బిందెలోని నీటిని కోరాడు. అయితే స్వామి సేవకు వినియోగించే నీరుకావడంతో తిరుమల నంబి ఇవ్వననడంతో, బిందెను రంధ్రంచేసి అందు నుండి వచ్చిన నీటిని త్రాగి వేటగాని రూపంలోఉన్న స్వామి సంతృప్తిని పొందాడు. అయితే ఈ చర్యతో ఖిన్నుడైన తిరుమలనంబిని చూసి స్వామి ఓదార్చుతూ సమీపంలో ఉన్న కొండపై బాణం వేసి అందులోనుండి తీయని పానీయం వచ్చేలాగా చేసాడు. నంబిని ఉద్ధ్యేశించి స్వామి మాట్లాడుతూ "ఇకపై ఈ తీర్థ జలాన్నే నాసేవకు ఉపయోగించాలని పలికి" అంతర్థానమైనారు. అప్పుడు తనకు ప్రత్యక్షమైన వ్యక్తి మరెవరోకాదు తాను నిత్యం ఆరాధించే సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామియేనని తిరుమలనంబి గ్రహించి ఎంతో ఆనందం చెందాడు. అప్పటి నుండి ఈ తీర్థానికి ఆకాశగంగ అనే నామం కల్గినది. ఈ తీర్థంయొక్క నీళ్ళు తీపిగా, అమృాఎతమయంగా ఉండడంతో దీనినే "తన్నీరముదు" అని కూడా వ్యవహరించడం జరిగింది. భగవత్ శ్రీ రామానుజాచార్యులవారు సుమారు 1000 సంవత్సరాల క్రిందట శ్రీవారి ఆలయంలో తన్నీరముదు ఉత్సవాన్ని తిరుమలనంబి స్వామివారికి అందించిన విశేషసేవల జ్ఞాపకార్థం ప్రవేశపెట్టారు. అప్పటినుండి తిరుమలనంబి వంశీకులు "తాతాచార్య" వంశస్థులు ప్రతి ఏడాది తిరుమలలో ఈ ఉత్సవాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తున్నారు.

'ప్రజల సంతోషానికి సీఎం కృషి చేస్తున్నారు'



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల మంది ప్రజలు సంతోషంగా ఉండటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అనునిత్యం పని చేస్తున్నారని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ చెప్పారు. గురువారం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 4 జన్మభూమి కార్యక్రమాలలో వచ్చిన సమస్యలను పరిష్కరించి 5వ విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద న్నారు. ప్రజల విజయవాడలో మాజీ సీఎం స్వర్గీయ ఎన్.టి.రామారావు ఇచ్చిన ఇంటి స్థలాలకు త్వరలోనే రిజిస్ట్రేషన్లు చేస్తామని, త్వరలోనే ఆ కలసాకారం అవుతుందన్నారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు దుర్గాఫ్లైఓవర్, బెంజిసర్కిల్ ఫ్లైఓవర్‌ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడు సంతోషంగా ఉండటానికి రేషన్ కార్డులు, పెన్షన్లు, అభయ హస్తం స్కాలర్‌షిప్స్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. నగర మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ అభయహస్తం స్కాలర్‌షిప్స్, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం అందిస్తున్నారన్నారు. స్త్రీ శిశు సంక్షేమ కార్యదర్శి కె.సునీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు, పిల్లలకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారం అందిస్తుందన్నారు. పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ నాగుల్ మీరా మాట్లాడుతూ ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ కార్యక్రమా లను నిరుపేదలు ఉపయోగించుకుని ఆర్థికంగా నిలదొక్కు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ గోగుల వెంకటరమణారావు, కార్పొరేటర్ నెలిబండ్ల బాల స్వామి, నోడల్ అధికారి శ్రీనివాస్, సిడిపివో ఎస్.సువర్ణ, ఎ.ఎల్.వో కిషోర్ కుమార్, స్థానిక నేతలు తదితరులు హాజరయ్యారు.

సీఎం సభలో మాజీ టీడీపీ నేత దీపక్‌రెడ్డి హాజరు

అనంతపురం,సూర్యప్రతినిధి: ధర్మవరంలో సీఎం చంద్రబాబు పర్యటనలో వివాదం నెలకొంది. క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న దీపక్‌రెడ్డి ముఖ్యమంత్రి సభకు హాజరుకావడం వివాదానికి దారి తీసింది. జన్మభూమి- మాఊరు ముగింపు సభలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ధర్మవరం వచ్చారు. తన మామ జేసీ దివాకర్‌రెడ్డితో కలిసి దీపక్‌రెడ్డి సభకు హాజరయ్యారు. టీడీపీ నుంచి సస్పెండ్ అయిన నాయకుడు సీఎం సభకు రావడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి అల్లుడైన దీపక్‌రెడ్డిని భూకబ్జా కేసుల్లో హైదరాబాద్ పోలీసులు గతేడాది జూన్‌లో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని అన్నివైపుల నుంచి ఒత్తిడి వచ్చింది. పార్టీ పరువు కాపాడుకునేందుకు దీపక్‌రెడ్డిని టీడీపీ నుంచి చంద్రబాబు సస్పెండ్ చేశారు. దీపక్‌రెడ్డిపై గతంలో పలు కేసులు నమోదయ్యాయి.

నాడు పెనుగొండలో అరాచక శక్తులు రాజ్యమేలుతుండగా టీడీపీ రవిని రంగంలోకి..

సినిమా డైలాగులతో ఉర్రూతలూగించిన హిందుపురం ఎమ్మెల్యే బాలయ్య



అనంతపురం, సూర్యప్రతినిధి: నాడు పెనుగొండ ఏరియాలో అరాచక శక్తులు రాజ్యమేలుతుండగా తెలుగుదేశం పార్టీ పరిటాల రవిని రంగంలోకి దింపి ఆటకట్టించిందని సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. గురువారం పెనుగొండలోని మడకశిర కూడలి వద్ద ఏర్పాటుచేసిన స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని బాలకృష్ణ ఆవిష్కరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ నాడు అరాచక శక్తులకు అడ్డాగాఉన్న పెనుగొండలో నేడు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన ఎన్టీ రామారావు విగ్రహాన్ని నేనే ఆవిష్కరించడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. రాయలసీమలో పలు పరిశ్రమలు నెలకొల్పడంలో సీఎం చంద్రబాబునాయుడు విశేష కృషి చేస్తున్నారని బాలకృష్ణ తెలిపారు. సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సినిమా డైలాగులతో ప్రేక్షకులను ఉర్రూత లూగించారు. స్వర్గీయ ఎన్టీఆర్ టీడీపీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికా రం చేపట్టి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. తెలుగు గంగ, హంద్రీనీవా, సుజల స్రవంతి పథకాల ద్వారా రాయలసీమకు నీళ్లందించాలని ఆనాడే కలలు కన్నారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ కలలను నిజం చేసి కృష్ణా జలాలను గొల్లపల్లికి తీసుకొచ్చార న్నారు. అలాగే అలాగే కియ మోటార్స్, బెల్ నాసన్ తదితర పరిశ్రమలను ఏర్పాటు చేసి ఈ ప్రాంతం అభివద్ధికి పాటుపడుతున్నారన్నారు. కాగా పెనుగొండకు వచ్చిన బాలయ్య తన సినిమా డైలాగులతో అక్కడికి వచ్చినవారిని ఉర్రూతలూగించారు.

పర్యాటక శాఖ వంటల పోటీలకు విశేష స్పందన



విజయవాడ, సూర్య బ్యూరో : జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పర్యాటక శాఖ నిర్వహించిన మా పంటలు-మా వంటలు ప్రత్యేక కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. జన్మభూమి కార్యక్రమం చివరి రోజైన గురువారం అయా ఎంపిడిఓల ఆధ్వర్యంలో మండల స్థాయిలో పర్యాటక, సాంస్కృతిక శాఖ వంటల పోటీలను నిర్వహించగా, సరికొత్త రుచు లను పరిచయం చేసేందుకు మహిళలు పోటీ పడ్డారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చాలన్న సీఎం నారా చంద్రబాబు నాయుడి ఆలోచనల మేరకు మహిళలను భాగస్వాములను చేస్తూ ఈ కార్యక్రమానికి రూపకల్పన చేయగా, విజేతలకు ప్రతి విభాగంలో ప్రధమ, ద్వితీయ, తతీయ బహుమతులను అందిం చారు. అల్పాహారం, మధ్యాహ్న భోజనం, తీపి వంటకాల విభాగాలలో ఉత్సాహవంతులు పోటీ పడగా, ఎక్కువమంది తీపి వంటకాల విభాగంలో తమ ప్రతిభను కనబరిచేందుకు ఉత్సాహం చూపారు. పోటీలకు వినియోగించే వంట సామాగ్రిని వారే సమకూర్చుకోగా, ప్రదర్శనకు అవసమైన ఏర్పాట్లను ఎంపిడిఓ లు చేపట్టారు. ఎంపిడిఓ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల బృందం ఈ పోటలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించగా, వీరిలో స్థానిక ప్రజా ప్రతినిధితోపాటు, ఐసిడిఎస్ లేదా డిఆర్‌డిఏ అధికారి సభ్యులుగా ఉన్నారు. మండల స్థాయి విజేతలకు ఏపి టూరిజం అథారిటీ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ఉత్తమ ఇంటి ఛెఫ్ పోటీలకు ఆహ్వానం అందిస్తుందని ఈ సందరేంగా పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా వివరించారు. వీరికి సీఎం చేతుల మీదుగా బహుమ తులు అందచేస్తామని వివరించారు. ఏపి టూరిజం అథారిటీ ఆరోగ్యకరమైన వంటలకు మెటీరియల్‌ను సమకూర్చగా, వాటిని జన్మభూమి-మాఊరు కార్య క్రమంలో ప్రదర్శనగా ఉంచారు.


కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంటు చేయాలి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఆర్టీసీలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం యూనియన్ కార్యాలయంలో జరిగిన కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమావేశానికి బీసీ నేత ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీతో సహా వివిధ ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేసే 2 లక్షల 20 వేలమంది కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మనేంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తూ ప్రభుత్వం జీవో లు జారీ చేస్తే హై కోర్టు స్టేలు ఇస్తుంది. న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు రాకుండా వీరిని రెగ్యులరైజ్ చేయడానికి అసెంబ్లీలో చట్టం చేయా లని ఆయన ప్రభుత్వాన్ని కోంరు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతోపాటు డేలివేజ్, పార్ట్ టైం, కంటిన్ జేన్సి ఉద్యోగులందరిని పర్మనెంటు చేయాలని కోరారు.

ఈ సమావేశంలో పలువురు ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

అనవసరపు వ్యాఖ్యలు తగవు



విజయవాడ, సూర్య బ్యూరో : బిజెపి వారంతా దేశద్రోహులని సిపిఐ జాతీయ మహా సమితి ముగింపుసభలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి వ్యాఖ్యలని బిజెపి మీడియా విభాగం తీవ్రంగా ఖండించింది. బిజెపి అధికారంలోకి వచ్చాక దళితులు, మైనారిటీ లు ప్రశాంతంగా జీవిస్తున్నారు. అన్ని పార్టీల కన్నా ఎక్కువ మంది దళిత, మైనార్టీలకు చెందిన ఎం.పిలు, ఎం.ఎల్.ఎలు ఎక్కువ మంది దళిత నాయకులు ఉండేది బిజెపిలో అన్న విషయాన్ని సిపిఐ నాయకులు గుర్తు పెట్టుకోవాలని, అవినీతి, ఆరాచకాలు మతోన్మాద శక్తులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా మూడున్నర సంవత్సరాల పాటు నరేంద్ర మోదీ దేశాన్ని పరిపాలిస్తున్నారన్నారు. కాలం చెల్లిన కమ్మునిస్టులని ప్రపంచ దేశాలు తీరస్కరించాయి అనే సత్యాన్ని ఇప్పటికైన సురవరం తెలుసుకోవాలన్నారు. నల్ల కబేరులని నడ్డివిరిచిన బి.జె.పి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమ్మునిస్టులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని, పేరుకు ప్రజల పార్టీ అని చెబుతూ కుబేరులకు కొమ్ముకాస్తున్న వారు కమ్యునిస్టులని విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

సీఎంకి రఘువీరా బహిరంగ లేఖ



విజయవాడ, సూర్య బ్యూరో : పోలవరం బహుళార్ధక సాధక ప్రాజెక్టును సత్వరం పూర్తిచేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనవరి 7, 8, 9 తేదీల్లో చేపట్టిన 'మహా పాదయాత్ర', 10న జరిపిన 'సామూహిక సత్యాగ్రహం' సందర్భంగా కాంగ్రెస్ పార్టీపైన మీరు, మీ పార్టీకి చెందిన ప్రతి నిధులు చేసిన విమర్శలు, దుష్ప్రచారం, అనైతిక మని తెలియజేస్తూ సీఎం చంద్రబాబుకు ఈ బహి రంగ లేఖ రాస్తున్నానని ఎపిసిసి అధ్యక్షులు ఎన్. రఘువీరారెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. 2018-19 నాటికి పోలవరం ప్రాజెక్టు పనులన్నీ పూర్తిచే యాలి, రాష్ట్రానికి ఆర్థిక భారం లేకుండా కేంద్రమే పోలవరాన్ని పూర్తిచేయాలి. నిర్వాశితులకు పూర్తి న్యాయం చేయాలి, పోలవరం ప్రాజెక్టు పనుల్లో నాణ్యత పాటించాలని నాలుగు ప్రధాన డిమాండ్లను తెలిపారు. ఈ నేపథ్యంలోనే మీ అబద్దాలను, కువిమర్శలను సవాలు చేస్తూ ఈ బహిరంగ లేఖ రాస్తున్నాను. ఈ అంశాలపైన బహిరంగ చర్యకు రావాలని కూడా మీకు సవాలు విసురుతు న్నాను. ప్రజలనుంచి ఎన్నికైన ప్రభుత్వ ప్రతినిధిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీరు మా సవాలును స్వీకరించి బహిరంగ చర్చకు మీ ప్రభుత్వం సిద్ధం కావా లని కోరుతున్నాను. లేనిపక్షంలో సీఎం హోదాలో కాంగ్రెస్‌పైన మీరు చెబు తున్న అబద్దాలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నానని తెలి పారు. ఎప్పుడు ఎక్కడ బహిరంగ చర్చకు మీరు సిద్ధపడినా మేము సిద్ధంగా ఉన్నామని రఘువీరారెడ్డి తెలిపారు.

సెల్ ఫోన్‌తో సంతానం నిల్

ఇప్పుడు ఈ సమస్య చాలా మంది దంపతులను వేధిస్తోంది. పెళ్లయి మూడు నాలుగేళ్లయినా ఇంకా పిల్లలు పుట్టలేదా అంటూ అందరూ అడుగుతుంటే చెప్పుకోవడానికి చాలా ఇబ్బందిగానే ఉంటుంది. అంతేకాదు సమస్య నీదా? అమ్మాయిదా? అంటూ గుచ్చి గుచ్చి అడిగే మహానుభావులూ ఉంటారు. పిల్లలు లేనిదానికంటే ఇటువంటి మాటలు విన్నప్పుడు కలిగే వేదన మాటల్లో చెప్పలేనిది. అయితే ఇందుకు నేటి యువతరం ఎక్కువ సమయం సెల్‌ఫోన్లలో మాట్లాడుతున్నారని, ఈ మొబైల్ ఫోన్స్ నుంచి వచ్చే రేడియేషన్ వల్ల శరీరం అనారోగ్యాలకు గురవుతుందని వైద్య రంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కారణం ఏదయినా.. పెళ్ళై అయిదేళ్లు దాటినా ఇంకా పిల్లలేరని ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్న వారి సంఖ్య ఇటీవల బాగా పెరిగిందని ఓ




అధ్యయనం వెల్లడించింది. ఇదే సమయంలో కృతిమ గర్భాధారణ, అద్దె గర్భం లాంటి అవకాశాలు వుట్టుకొచ్చాయి. అమ్మ కావాలనే కోరిక ప్రతి స్త్రీకి తప్పనిసరిగా ఉంటుంది. పిల్లల్ని కనాలని, తమ చేతులతో ఆడించాలని ఏ తల్లి కోరుకోదు చెప్పండి. ఎందరో స్త్రీలకు అమ్మ తనాన్ని దూరం చేస్తున్న ఈ సమస్య గురించి కాస్త లోతుగా చర్చించుకుందాం.

మొబైల్ ఫోన్ అనేది ఇప్పుడు అందరి జీవితాల్లో ఒక భాగమైంది. ఉదయం నిద్ర లేచింది మొదలు మళ్లీ రాత్రంతా పడుకునే వరకు, ఇంకా చెబితే బెడ్ పక్కనే ఎప్పటికీ అందుబాటులో స్మార్ట్‌ఫోన్ ఉంచి పడుకోవడం ఇప్పుడు అందరికీ అలవాటైపోయింది. అలవాటు అనేకంటే వ్యసనంగా మారింది. ఈ క్రమంలో మొబైల్ ఫోన్స్ నుంచి వచ్చే రేడియేషన్ వల్ల శరీరం అనారోగ్యాలకు గురవుతుందని ఎప్పటి నుంచో వైద్యులు హెచ్చరిస్తూనే ఉన్నారు.

అయితే కొందరు సైంటిస్టులు చేసిన తాజా పరిశోధనల్లో తెలిసింది ఏమిటంటే, రాత్ర్ పూట ఫోన్ను అతిగా (ఓవర్ నైట్ కూడా విడవకుండా) వాడడం, లేదా పక్కనే పెట్టుకుని నిద్రించడం వంటి పనులు చేస్తే అలాంటి వారికి సంతానం కలిగేందుకు చాలా తక్కువగా అవకాశం ఉంటుందని తెలిసింది.

అవును, మీరు విన్నది నిజమే. కాలిఫోర్నియా యూనివర్సిటీ, ఒకాసా యూనివర్సిటీ, జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజన్సీ వంటి యూనివర్సిటీలు, వాటి అనుబంధ సంస్థలు రాత్రివూట సెల్ఫోన్ వాడకం, దాని వల్ల కలిగే ప్రభావాలపై ఇటీవల పరిశోధనలు చేశారు. ఇందులో భాగంగా వారు కొన్ని ఎలుకలను తమ పరిశోధనకు ఎంచుకున్నారు. వాటిలో కొన్నింటిని అలాగే వదిలేయగా, మరికొన్నింటిపై సెల్‌ఫోన్ డిస్ప్లేనుంచి వచ్చే కాంతిని ప్రసారం చేశారు. ఈ క్రమంలో చివరకు తేలిందేమిటంటే సాధారణ ఎలుకలు రుతుక్రమం వచ్చే సరికి 71 శాతం సంతానోత్పత్తికి అనుకూలంగా ఉన్నాయని, అదే కాంతి ప్రసారం చేయబడ్డ ఎలుకల సంతానోత్పత్తి 10 శాతానికి పడిపోయిందని గుర్తించారు.



అంటే సెల్‌ఫోన్ డిస్ప్లే నుంచి వచ్చే కాంతి వల్ల ఎలుకల్లో సంతానోత్పత్తి అవకాశం 60 శాతానికి పైగా పడిపోయిందని తేల్చారు. అయితే ప్రయోగాలు ఎలుకలపై చేసినా, మనుషులకు కూడా ఇది వర్తిస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. రాత్రివూట సెల్‌ఫోన్ వాడకం వల్ల, ఫోన్ను పక్కనే పెట్టుకుని నిద్రించడం వల్ల సంతానోత్పత్తిపై ప్రభావం పడడమే కాదు, ఇంకా ఎన్నో ఇతర అనారోగ్య సమస్యలు కూడా వస్తాయట. మన శరీరంలో జరిగే జీవక్రియలకు ఆటంకం కలుగుతుందట. హార్మోన్లు అసమతుల్యంగా మారుతాయట. నిద్ర సరిగ్గా పట్టదట. శరీరానికి ముఖ్యంగా కావల్సిన మెలటోనిన్ అనే హార్మోన్ ఉత్పత్తి తగ్గుతుందట.

నీరసం, గుండె పోటు, గుండె సంబంధ వ్యాధులు, ఊబకాయం, మధుమేహం వంటి అనారోగ్యాలు వచ్చేందుకు అవకాశం ఉంటుందట. అంతే కాదు చర్మం త్వరగా ప్రభావితమై వృద్ధాప్య సంకేతాలు కనబడతాయట. కనుక, సెల్ఫోన్ను రాత్ర్ పూట మితంగా మాత్రమే వాడండి. పడుకొనే ముందు దాన్ని ఎంత దూరంగా ఉంచితే అంత మంచిది.

మీ పిల్లల్ని ఇబ్బంది పెట్టే

దంత క్షయం



మీ పిల్లలకు మంచి దంత సంరక్షణను బోధించడం వలన రాబోయే కాలంలో వారి దంతాలు సురక్షితంగా ఉంటాయి. మీరు కింది దశలను అనుసరించడం ద్వారా మీ పిల్లల్లో దంత క్షయాన్ని నివారించవచ్చు మరియు అతని/ఆమె అందమైన నవ్వును కొనసాగించవచ్చు.

చెకప్ చేయించండి :
మీ పిల్లలను వారి మొదటి పుట్టిన రోజు తర్వాత ఒక దంత వైద్యుని వద్దకు తీసుకుని వెళ్లి, వారి దంతాలను పరీక్ష చేయించాలి. ముందుగానే నివారణ చర్యలను చేపట్టడం వలన మీ సమయం మరియు డబ్బు ఆదా చేయవచ్చు మరియు మీ పిల్లల దంతాల ఆరోగ్యం చాలా ముఖ్యం. కనుక మీ పిల్లలను తప్పక దంత వైద్యుని వద్దకు తీసుకుని వెళ్లాలి.



ఆరోగ్యకరమైన అలవాట్లు :
పుట్టిన తర్వాత కొన్ని రోజుల వరకు, శుభ్రమైన గుడ్డతో లేదా తేమ గల గాజుగుడ్డ ప్యాడ్‌తో వారి పంటి చిగుళ్లను శుభ్రం చేయడం ద్వారా మీ బిడ్డ యొక్క నోటిని శుభ్రంగా ఉంచాలి. దంతాలు వచ్చిన తర్వాత, పిల్లల టూత్ బ్రష్‌తో మరియు ఫ్లోరైడ్ గల టూత్ పేస్ట్‌తోనో రోజుకు రెండుసార్లు బ్రష్ చేయాలి.

నోటిలో పాల సీసా ఉంచవద్దు :
మీ పసిబిడ్డ నిద్రపోయే సమయంలో వారి నోటిలో పండ్ల రసాలు, ఫార్ములా లేదా పాలు సీసాను ఉంచవద్దు.
చక్కెర గల ద్రవాల వలన మీ బిడ్డ దంతాలపై ఒక పొర ఏర్పడి, అది బ్యాక్టీరియాను పెంచుతుంది, దీని వలన మీ బిడ్డ దంతాలు పాడు కావచ్చు.

పాసిఫైయర్ :
6-12 నెలల వయస్సులో పాసిఫైయర్ (కృత్రిమ చనుమొనలు)ను ఉపయోగించడం ఆపివేయాలని సిఫార్సు చేస్తున్నారు డాక్టర్లు. ఎందుకంటే దీని వలన మాలోక్లుసిన్ సంభవిస్తుందని అనంతరం పరిణామాలకు దారి తీసే ఆస్కారం ఉందని హెచ్చరించారు.

పండ్ల రసాలను మితంగా ఇవ్వాలి :
మీ పిల్లలకు రోజుకు 100-120 మిల్లీలీటర్ల 100% పండ్ల రసాన్ని మాత్రమే ఇవ్వండి ఎందుకంటే పండ్ల రసాలను ఎక్కువగా తాగడం వలన ఎనామిల్ (దంతాల పైపూత) క్షీణత సంభవిస్తుంది. భోజన సమయాల్లో మాత్రమే చక్కెర గల పానీయాలు మరియు పదార్థాలను ఇవ్వండి, పండ్ల రసాలను అదనపు ఆహారం వలె మాత్రమే ఉపయోగించండి.

మందులు:
యాంటీబయాటిక్స్ మరియు కొన్ని ఆస్తమా మందుల వలన నోటిలో ఫంగల్ ఇన్ఫెక్షన్ ఏర్పడుతుంది, దీనిని ఓరల్ థ్రష్ అంటారు. ఫంగల్ ఇన్ఫెక్షన్ల యొక్క సంకేతాల్లో నాలికపై లేదా నోటి లోపల తెల్లని, పెరుగు వంటి మాసికలు కనిపిస్తాయి. మీ పసిబిడ్డకు ఎక్కువ మందులను ఉపయోగిస్తున్నట్లయితే ఎంత తరచుగా వారి బ్రష్ చేయాలో తెలుసుకోవడానికి మీ దంత వైద్యులను సంప్రదించండి.

అన్నీ ఫ్రిడ్జిలో పెడుతున్నారా?

క్యారెట్ తింటే కంటికి మంచిది.. ఆకుకూరలు తింటే శరీరానికి మేలు. ఇలా ఆరోగ్య నియమాలు పాటిస్తూ.. పోషకాహారంపై దృష్టి పెట్టడం మంచిదే. అంతకంటే ముఖ్యంగా వాటి పోషకాల పరిరక్షణపైన.. తాజాదనంపైనా దృష్టిపెట్టాలి. లేకపోతే వాటి వల్ల మంచి కంటే చెడే ఎక్కు వ జరిగే ప్రమాదం ఉందంటుంది. పాలు.. పండ్లు, కాయగూరలు తాజాగా ఎప్పటికప్పుడు కొనితెచ్చుకొని పోషకాలు చెడిపోకుండా తినడం ఆరోగ్యానికెంతో మేలు.

ప్రతిరోజూ బజారుకెళ్లడానికి సమయంలేకనో.. బద్ధకించో ఒకేసారి కొని రిఫ్రిజిరేటర్లలో నిల్వ చేస్తుంటారు చాలామంది. ఇలా చేయాల్సిన దాని కంటే అధిక కాలం నిల్వ చేయడం వల్ల పోషకాలు కోల్పోయే ప్రమాదంతో పాటు కొన్ని రకాల హానికారక బ్యాక్టీరియా, వైరస్లు వృద్ధి చెందే అవకాశం ఉంది.

ఫ్రిజ్ లో ఇలా నిల్వ చేయాలి :
కాబట్టి ఏయే ఆహారాలు ఎన్ని రోజులు నిల్వ ఉంటాయో తెలుసుకొంటే సరి.

తాజాదనంతోనే ఆరోగ్యం :
★పోషకాలు పుష్కలంగా ఉండే కోడిగుడ్లు.. గది సాధారణ ఉష్ణోగ్రత వద్ద కన్నా రిఫ్రిజిరేటర్లోనే సురక్షితంగా ఉంటాయి. కొన్న తర్వాత అవి రెండు వారాలపాటు తాజాగా ఉంటాయి. ఉడికించినవయితే రెండు రోజుల పాటు నిల్వ ఉంటాయి.
★ పసుపు సొనను నీటిలో ఉంచి రెండు రోజులు పాటు నిల్వ చేయొచ్చు. గుడ్డు సన్నగా కోలగా ఉండే భాగాన్ని కిందికి పెట్టి భద్రపరచడం వల్ల అవి త్వరగా పగలవు.. వండటానికి అరగంట ముందు ఫ్రిజ్ నుంచి తీస్తే సరి. గిన్నెడు నీళ్లల్లో గుడ్డును వేసినప్పుడు అది మునిగితే తాజాగానే ఉన్నట్టు లెక్క.
★ రసాయనాలకు దూరంగా.. ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే వాటి శుభ్రత..నిల్వల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.



★ పాలకూర, తోటకూర, కొత్తిమీర వంటి వాటిని నేరుగా వండి తినేయడం కాకుండా ముందుగా వాటిపై చల్లిన కీటకనాశన రసాయనాలను ఉప్పు కలిపిన నీటిలో శుభ్రం చేసుకోవాలి.
★ ఇక నిల్వ విషయానికి వస్తే రిఫ్రిజిరేటర్లలో ఇవి రెండు రోజులకు మించి నిల్వ ఉండవు. పాలకూర వంటివి త్వరగా కుళ్లిపోతాయి. చల్లని నీటిలో కడిగి నీరు మొత్తం పోయిన తర్వాత గాలిచొరని డబ్బాలో పెట్టి, ప్రత్యేకంగా ఇచ్చిన అరలో పెట్టాలి. పాలు..
★ పెరుగు భద్రం పాలు, పాల ఉత్పత్తులను నిల్వచేసే విషయంలో పరిశుభ్రత.. పాశ్చురైజేషన్ అంశాలను దృష్టిలో పెట్టుకోవాలి. ఇంట్లోనే కొందరు ఐస్‌క్రీంలు తయారుచేస్తుంటారు. అటువంటి వారు పాశ్చరైజేషన్ చేయని పాలు, గుడ్డువంటిని వాటిని వీటి తయారీలో ఉప యోగించకపోవడమే మేలు.
★ మరికొన్ని సార్లు ఐస్ క్రీం తయారీకి వాడే మూసలు శుభ్రంగా లేకపోవడం వల్ల సాల్మోనెల్లా వంటి ప్రమాదకర బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. పాశ్చరైజేషన్ చేసిన పాలను మూడు రోజుల పాటు వాడు కోవచ్చు. దాంతో పాటు ప్యాకెట్‌పై ముద్రించిన కాలపరిమితిని పరిశీలిం చడం తప్పనిసరి.
★ పెరుగు, చీజ్ వంటివి నాలుగు రోజులు నిల్వ ఉంటాయి. పోషకాల పండ్లు.. కాయగూరల కోసం వండిన కూరలని.. పండ్లని ఫ్రిజ్‌లో ఉంచితే ఎన్ని రోజులయినా నిల్వ ఉంటాయి అనుకొంటారు చాలా మంది గృహిణులు. కానీ ఇది పొరపాటు. వాటికీ ఒక పరిమితి ఉంది. వండిన కూరలు రెండు రోజులకు మించితే తినడం ఆరోగ్యానికి మంచిది కాదు.
★ అలాగే పండిన నిమ్మ జాతి పండ్లు ఫ్రిజ్‌లోపదిరోజుల వరకు ఉంటే యాపిల్, పియర్స్ పండ్లు మూడు నెల్ల వరకు నిల్వ ఉంటాయి. టమాటా పండ్లని ఎక్కువ రోజులు నిల్వ ఉంచితే సాల్మోనెల్లా అనే బ్యాక్టీరియా టమాటాలు పగిలిన చోట వృద్ధి చెందుతాయి. అందుకే వాటిని శుభ్రంగా కడిగి



వంటకు ఉపక్రమించడం మేలు.
★ నిల్వతో సమస్య.. మాంసాన్ని నిల్వ ఉంచే కొద్దీ అంటే ప్రతి ఇరవై నిమిషాలకు బ్యాక్టీరియా రెట్టింపు వేగంతో వృద్ధి చెందుతుంది. ఇక చేపలు, రొయ్యలు వంటివి డీప్ఫ్రిజ్లో చిల్లర్లో భద్రపరచడం వల్ల కొన్ని వారాలు పాటు నిల్వ ఉంటాయి. రొయ్యలనయితే పొట్టు తీసి ప్రత్యేక పాలిథీన్ బ్యాగుల్లో ఉంచాలి. చేపలను కూడా పొలుసు తీసి శుభ్రం చేసి చిల్లర్లో ఉంచితే రెండు మూడు రోజులు నిల్వ ఉన్నా కొన్ని రకాల టాక్సిన్లు విడుదలయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి ఎక్కువ నిల్వ పనికిరాదు.

ఇక్కడ సురక్షితం..
★ చీజ్, కేక్, గుడ్లు వంటి వాటిని ఐదు నుంచి ఎనిమిది డిగ్రీల వద్ద ఉంచాలి. పాల ఉత్పత్తులను నాలుగు డిగ్రీల వద్ద ఉంచితే సరి.
★ కాయగూరలు, ఆకుకూరలు, క్యాలీఫ్లవర్, యాపిల్, వంటి వాటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అరలో ఎనిమిది నుంచి పది డిగ్రీల మధ్యలో ఉంచాలి. శీతల పానీయాలను పది నుంచి పదిహేను డిగ్రీల మధ్య ఫ్రిజ్ తలుపులో ఉంచాలి.

మీ రక్తం శుభ్రపరచుకోండిలా







వాహనాన్ని నడిచేందుకు ఇంధనం ఎంత ముఖ్యమో.. శరీరానికి రక్తం అంతే ముఖ్యం. శరీరంలోని అవయవాలు సక్రమంగా పని చేయాలంటే రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరు బాగా ఉండాలి. ఈ ప్రసరణ వ్యవస్థలో ఏమాత్రం తేడా వచ్చిన ఏదో సమస్యకు లోనయ్యే అవకాశాలు లేకపోలేదు. మన శరీరంలోని రక్తాన్ని మనమే శుభ్రం చేసుకోవచ్చు. అదెలా అంటే..

ప్రతి రోజూ ఎనిమిది గ్లాసుల నీటిని తాగితే మంచిదట. వారానికి రెండు, మూడు సార్లు బీట్రూట్ ఆహారంగా తీసుకుంటే శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి అవుతుంది. త్రాగునీటిలో కాస్త సోంపు కలిపి తాగినట్టయితే శరీరము లోని అధిక బరువును తగ్గిస్తుందట. అలాగే, రాత్రివూట నిద్రకు ఉపక్రమించేందుకు కనీసం రెండు, మూడు గంటలకు ముందు ఆహారాన్ని తీసుకున్నట్టయితే రక్త ప్రసరణ వ్యవస్థ మెరుగుపడుతుంది.

అలాగే, మునగాకుతో కాస్త కందిపప్పు, మరియు ఒక కోడిగుడ్డు, కొంచెం నెయ్యి చేర్చి తయారు చేసిన వంటను 41 రోజులు తీసుకున్నట్టయితే శరీరములోని రక్తము శుభ్రపడుతుందని నాటు వైద్యులు చెవుతున్నారు. అలాగే, అల్లంరసంతో కాస్త తేనె కలిపి తిన్నట్టయితే రక్తము ను శుభ్రపరచును. తినే ఆహారంలో కాస్త ఎక్కువ ఉల్లి పాయలు మరియు వెల్లుల్లి కలిపి తిన్నట్టయితే శరీరము లోని క్రొవ్వును తగ్గించి ఉత్సాహము ను పెంచుతుంది. మరి ప్రయత్నించండి. మరెందుకు ఆలస్యం..







'అల్లం'తో అద్భుత ఆరోగ్యం

అల్లంలో మనకు తెలియని ఔషధీయ గుణాలు ఎన్నో పుష్కలంగా ఉన్నాయి. ఇది అనేక ఆరోగ్య సమస్యలకు చక్కటి మందులా పనిచేస్తుంది. కొందరు అల్లాన్ని అన్నింటిలో వాడితే మరి కొంత మంది మాత్రం అల్లాన్ని చూస్తే ఆమడ దూరంలో ఉంటారు. అటు వంటి వారు తెలుసుకోవలసింది ఏమిటంటే అల్లానికీ మన ఆరోగ్యానికి చాలా దగ్గరి సం బంధం ఉన్నది. అల్లాన్ని దూరం చేసుకుంటే మన ఆరోగ్యాన్ని దూరం చేసుకున్నట్టే.



గ్యాస్ట్రో ఇంటెస్టినల్ డిస్ట్రెస్ అంటే జీర్ణ సంబంధమైన ఇబ్బందులన్నిటికీ అల్లం రామ బాణంలా పనిచేస్తుంది. గర్భిణీ స్త్రీలలో రెండవ నెల ఆరంభంతోనే వాంతులు అవడం, తలతిరుగుడు, నడుం బాధలు లాంటివి వస్తుంటాయి. అరుగుదల లేకపోవడం వంటి వాటిని మార్నింగ్ సిక్నెస్ అంటారు. దీనిని అల్లం బాగా తగ్గిస్తుంది. మోషన్ సిక్నెస్, సీసిక్నెలనును తగ్గిస్తుంది. కడువులో వాయువును అల్లం హరించి వేస్తుంది. జలుబు, ఫ్లూను నివారించేందుకు చికిత్స చేయటానికి కూడా అనాదిగా వైద్యులు, ఆయుర్వేద శాస్త్రకారులు అల్లాన్ని ఉపయోగించారు.

★గుండెలో మంట వచ్చినప్పుడు అల్లం తీసుకుంటే వెంటనే ఉపశమనం లభిస్తుంది.

★ కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. కేన్సర్ ట్యూమర్స్ పెరగనీయదు.

★మైగ్రేన్ తలనొప్పిని వెంటనే తగ్గిస్తుంది.

★అల్లం పెయిన్ కిల్లర్. అలానే మంట ఎక్కడ ఉన్నా తగ్గిస్తుంది.

★కఫం, దగ్గుకు అల్లం తేనె కలిపి ఇచ్చిన వెంటనే ఉపశమనం కలుగుతుంది.

★నీరసంగా ఉన్నప్పుడు అల్లం టీ త్రాగాలి. నూతనోత్సహం వస్తుంది.

★అల్లం త్వరగా పాడవకుండా ఉండాలంటే ఇసుక కుండీలో గానీ, పెరటిలో గానీ పాతిపెడితే చాలా కాలం నిల్వ ఉంటుంది.

★కాల్చిన అల్లాన్ని శొంఠి అంటారు. శొంఠిని పొడిగా చేసి అర స్పూన్ పొడి, అర స్పూన్ పంచదార కలువుకొని పరకడువున తీసుకోవాలి. లేదా మొదటి ముద్దలో శొంటిపొడిని తీసుకుంటే తిన్నది జీర్ణం బాగా అవుతుంది.

★రక్త క్యాన్సర్‌ను నిరోధించ డంలో బాగా పని చేస్తుంది. కనుక అల్లాన్ని ఆహారంలో వాడడం ఎంతో మంచిది. అల్లం టీ త్రాగడం, రోజు ఉదయం ఓ చిన్న అల్లం ముక్క నమిలి తినడం ద్వారా అజీర్తి, గ్యాస్ట్రిక్ సమస్యలకు దూరంగా ఉండవచ్చు.

★అందుకే పూర్వకాలం వంటిళ్ళల్లో అల్లం తప్పనిసరిగా కనిపించేది. అల్లాన్ని

★నిమ్మరసంలో ఊరబెట్టి అజీర్ణం అనిపించినప్పుడు తింటుంటే ఆ మందం తగ్గుతుంది. అల్లం సర్వరోగ నివారిణిగా పనిచేస్తుంది.

Dwaraka

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
12 జనవరి 2018

cinema@suryaa.com
సూర్య సినిమా

శీఘ్రమేవ కళ్యాణ ప్రాప్తిరస్తు!



మెగా ఫ్యామిలీలో హీరోలు చాలామందే ఉన్నా హీరోయిన్ అయి కెమెరా ముందుకొచ్చింది నీహారిక మాత్రమే. మెగా బ్రదర్ నాగబాబు కుమార్తె అయిన నిహారిక తన ఫస్ట్ సినిమా యంగ్ హీరో నాగశౌర్యతో చేసింది. 'ఒక మనసు' పేరిట వచ్చిన ఆ మూవీ మరీ స్లోగా ఉండటంతో పాటు విషాదాంతం కావడంతో బాక్సాఫీసును అంతగా ఆకట్టుకోలేక పోయింది. ఇందులో నీహారిక నటనకు ప్రశంసలు వచ్చాయే తప్ప కలెక్షన్లు పెద్దగా రాలేదు. మొదటి సినిమా చేదు అనుభవం నుంచి బయటపడిన నీహారిక ఇప్పుడు కొత్తగా ఓ సినిమా చేస్తోంది. ఈసారి ఆమె యంగ్ హీరో సుమంత్ అశ్విన్‌తో జత కడుతోంది. 'హ్యాపీ వెడ్డింగ్' పేరుతో వస్తున్న ఈ సినిమాలో ఈ మెగా హీరోయిన్ కాస్త గ్లామర్ రోల్ చేసినట్టే కనిపిస్తోంది. దీనికితోడు టాలీవుడ్‌కు బాగా కలిసొచ్చిన పల్లెటూరు... ప్రేమ.. పెళ్లి హడావుడి కాన్సెప్ట్‌తో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో సీనియర్ క్యారెక్టర్ ఆర్టిస్టులు బోలెడుమంది పెళ్లి పెద్దలుగా కనిపించనున్నారు. లక్ష్మణ్ కర్య ఈ సినిమాతో డైరెక్టర్‌గా తెలుగు తెరకు పరిచయం అవుతున్నాడు. యువీ క్రియేషన్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేశానని.. మంచి టీంతో పనిచేయడం ఆనందంగా ఉందని నీహారిక తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లో పేర్కొంది!!

నీహారిక ఫస్ట్ ఫిలిం ఒక మనసులో మొత్తం ట్రెడిషనల్‌గానే కనిపించింది. ఒక్క సీన్‌లో కూడా మోడ్రన్ డ్రస్సులో కనిపించదు. ఆసాంతం అదే గెటప్‌లో కొనసాగడంతో ఆమెలోని గ్లామర్ కంటెంట్ ఏ కొంచెం వెలుగులోకి రాలేదు. హ్యాపీ వెడ్డింగ్ సినిమా తన లుక్‌ను.. లక్‌ను మారుస్తుందని నీహారిక ఆశపడుతోంది.

నన్ను నేను గిల్లుకున్నాను.. నన్ను చూసి నేనే కుళ్లుకున్నాను..

తెలుగులో తెరంగేట్రం చేస్తూనే బాలయ్య వంటి అగ్ర కథానాయకుడితో ఆడిపాడే అరుదైన అవకాశం దక్కించుకోవడం పట్ల ఆనందంతో తబ్బిబ్బు అవుతున్న నటాషా!

తల్లి మలయాళీ, తండ్రి గుజరాతీ. చిన్నప్పటినుంచి హీరోయిన్ కావాలని కలలు కంటూనే.. ఒకవేళ అలా కాని పక్షంలో ఇబ్బంది లేకుండా ఉండడం కోసం చదువుపై దృష్టి సారించి డాక్టర్ చదువుతూ సినిమా రంగంలో మెల్లగా అడుగులు వేస్తున్న ఈ భామ పేరు నటాషా దోషి. బి.డి.యస్. (బ్యాచిలర్ ఆఫ్ డెంటిస్ట్రీ) పూర్తి చేసి, మలయాళంలో ముచ్చటగా మూడు సినిమాలు చేసిన ఈ చిన్నది బెంగాలీలోనూ సినిమా చేస్తుండడం విశేషం. తెలుగులో నందమూరి బాలకృష్ణ వంటి టాప్ హీరోకి జంటగా నటిస్తూ తెలుగులో ఎంట్రీ ఇస్తుండడం ఇప్పటికీ నమ్మశక్యంగా అనిపించడం లేదని చెబుతున్న ఈ కేరళ కుట్టి.. 'జైసింహా' విడుదలను పురస్కరించుకొని మీడియాతో మరిన్ని విషయాలు మురిపెంగా ముచ్చటించింది. ఆ విషయాలు ఆమె మాటల్లోనే.

నేను స్వతహా మంచి డ్యాన్సర్‌ని. మూడేళ్ల వయసు నుంచి డ్యాన్స్ నేర్చుకుంటున్నాను. అయితే బాలాసార్‌తో డ్యాన్స్ చేయడానికి మాత్రం చాలా కష్టపడాల్సి వచ్చింది. ఇక నయనతారకు నేను చాలా పెద్ద ఫ్యాన్‌ని. మలయాళంలో ఆమె నటించిన 'బాడీగార్డ్' నా ఆల్‌టైమ్ ఫేవరెట్ మూవీ. అటువంటి నయనతారతో స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా థ్రిల్లింగ్‌గా అనిపించింది. అలాగే కె.యస్.రవికుమార్ వంటి గ్రేట్ డైరెక్టర్‌తో వర్క్ చేయడం చాలా హ్యాపీగా ఉంది. ఇక ప్రొడ్యూసర్ సి.కళ్యాణ్ సార్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఎవరికీ చిన్న అసౌకర్యం కూడా కలగకుండా ఇంత పెద్ద బడ్జెట్ చిత్రాన్ని ఆయన హ్యాండిల్ చేసిన పద్ధతికి నిజంగా హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. 'జైసింహా' చిత్రాన్ని ప్రేక్షకుల మధ్య చూసి నా తొలి సినిమాను, తొలి సక్సెస్‌ను మనసారా ఆస్వాదించాలనుకుంటున్నాను!!



నిఖిలాండేశ్వరి!

డా. మోహన్ బాబు ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'గాయత్రి'. మదన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 9న విడుదల కానుంది. కాగా చిత్రంలోని ప్రధాన తారాగణం పరిచయ పోస్టర్లు ఒక దాని తర్వాత ఒకటి విడుదల చేస్తున్నారు. క్రిస్మస్‌కు విడుదల చేసిన మోహన్‌బాబు ఇంటెన్స్ లుక్‌కు విశేష స్పందన వచ్చింది. గాయత్రిలో విష్ణు మంచు ఓ పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. శ్రీయ ఆయన సరసన నటిస్తోంది. విష్ణు, శ్రీయ ఆదర్శ దంపతులుగా కనిపించే పోస్టర్‌కు కూడా మంచి స్పందనే వచ్చింది. తాజాగా చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న నిఖిల విమల్ పోస్టర్‌ను విడుదల చేసారు. "నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం మా నాన్న" అని పోస్టర్‌పై ఉన్న కాప్షన్ బట్టి ఆమెది కథలో ప్రాధాన్యత ఉన్న పాత్ర అని తెలుస్తోంది. బ్రహ్మానందం, అనసూయ చిత్రంలో ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.



తరుణ్ భాస్కర్‌కి ఏమయ్యింది?



పెళ్లి చూపులు సినిమా తరువాత దర్శకుడు తరుణ్ భాస్కర్ సురేష్ ప్రొడక్షన్‌లో సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. 'వెళ్లిపోమాకే' హీరో విశ్వక్ సేన్, అనీషా ఆంబ్రోస్ హీరో హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. 45 రోజుల్లో సినిమా చిత్రీకరణ పూర్తి చేసుకోబోతున్న ఈ సినిమాకు టైటిల్ ఖరారు అయినట్లు సమాచారం.

ఫ్రెండ్‌షిప్ నేపథ్యంలో సాగే ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాకు 'ఈ నగరానికి ఏమయ్యింది?' అనే టైటిల్ ఖరారు చేసారు. త్వరలో ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని విషయాలు మీడియాతో చెప్పనున్నారు. తరుణ్ భాస్కర్‌కు పెళ్లి చూపులు తరువాత పెద్ద హీరోలతో అవకాశాలు వస్తోన్నప్పటికీ యంగ్ టీంతో పనిచెయ్యడం విశేషం.



ఆర్జీవీ తాజా సంచలనం జీఎస్టీ

ఎప్పుడూ ఏదో ఒక సంచలనానికి తెర తీస్తుండే ప్రముఖ దర్శకులు రామ్‌గోపాల్‌వర్మ తాజాగా మరో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాడు. నాగార్జునతో ఓ మూవీ డైరెక్ట్ చేస్తున్న ఆర్జీవీ.. పోర్న్ స్టార్ మియా మిల్కోవాతో 'జీఎస్టీ' అనే సినిమా అనౌన్స్ చేశారు. అయితే ఇక్కడ జీఎస్టీ అంటే 'గూడ్స్ సర్వీస్ ట్యాక్స్' కాదు.. 'గాడ్ సెక్స్ ట్రూత్' అని. రాంగోపాల్‌వర్మ దర్శకత్వంలో సినిమా చేయబోతున్నందుకు మియా తెగ సంబరపడిపోతోంది. సోషల్ మీడియా హాట్ హాట్ ఫోటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని విపరీతంగా ఆకర్షిస్తోంది.



అమేజింగ్ ఆర్ట్స్ ఇండియా పతాకంపై శ్రీనివాసరావు పొట్లూరితో కలిసి స్వీయ దర్శకత్వంలో ప్రదీప్ కె.కె. నిర్మిస్తున్న చిత్రం 'చల్తే.. చల్తే'. 'పిట్టగోడ' ఫేమ్ విశ్వదేవ్ రాచకొండ–ప్రియాంక జైన్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో సీనియర్ నరేష్, రావు రమేష్, షాయాజీ షిండే, రాజశ్రీ నాయర్, ప్రగతి, అజయ్ బలుసు ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ఫస్ట్ లుక్ విడుదల చేశారు. దీనికి మంచి స్పందన వస్తోంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ జరుపుకుంటోంది.

శిష్యుడి సినిమా ట్రైలర్ రిలీజ్ చేసిన వినాయక్



నందు హీరోగా సౌమ్య వేణుగోపాల్ నాయికగా పూజ రామచంద్రన్ కీలక పాత్రలతో వస్తున్న చిత్రం 'ఇంతలో ఎన్నెన్ని వింతలో' ఈ చిత్రం థియేటరికల్ ట్రైలర్‌ని టాలీవుడ్ టాప్ డైరెక్టర్ వి.వి.వినాయక్ తన మూవీ ఇంటిలిజెంట్ క్లైమాక్స్‌లో బిజీ షూటింగ్ జరుగుతున్నా, ఆ సెట్‌లో 'ఇంతలో ఎన్నెన్ని వింతలో' మూవీ థియేటరికల్ ట్రైలర్‌ని విడుదల చేసారు, ఈ సందర్భంగా వి.వి.వినాయక్ మాట్లాడుతూ నేను సాయి ధరమ్ మూవీ ఇంటిలిజెంట్ క్లైమాక్స్ షూట్‌లో బిజీగా ఉన్నా ఈ మూవీకి టైమ్ ఇవ్వడానికి ముఖ్య కారణం ఈ చిత్ర దర్శకుడు నా శిష్యుడు కావడం. వర ప్రసాద్ దర్శకుడిగా మారి ఓ చిత్రం చేస్తున్నాడని తెలిసినప్పుడు చాలా హ్యాపీగా ఫీల్ అయ్యాను. వర ప్రసాద్ మూవీ "ఇంతలో ఎన్నెన్ని వింతలో" మూవీ టాక్ కూడా తెలిసింది. చాలా బాగుంది అని విన్నాను. ఇప్పుడు థియేటరికల్ ట్రైలర్ చూశాను చాలా బాగుంది నా శిష్యుడు వరప్రసాద్‌కి మంచి హిట్ వచ్చి పెద్ద హీరోలతో తీసేంతగా ఎదగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను' అన్నారు

నిర్మాత ఇప్పిలి రామమోహన రావు మాట్లాడుతూ... మా 'ఇంతలో ఎన్నెన్ని వింతలో' చిత్ర థియేటరికల్ ట్రైలర్‌ను వి.వి.వినాయక్ గారు మేం అడగ్గానే విడుదల చేయడం సంతోషంగా ఉంది. సినిమా ఉత్కంఠభరితమైన కథనంతో విభిన్నంగా ఉంటుంది. ఫిబ్రవరిలో సినిమాను తెరపైకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాము అన్నారు.

సిన్సియర్ లవ్

సుష్మా ఎంటర్‌టైన్‌మెంట్స్ మీడియా బ్యానర్‌పై ఆర్.కె.డి దర్శకత్వంలో ధరిమిశెట్టి సత్యేశ్వరి నిర్మిస్తున్న విభిన్న ప్రేమకథాచిత్రం 'శ్రీనుగాడి ప్రేమ'. 'సిన్సియర్ రా మామా' అన్నది ట్యాగ్‌లైన్. శ్రీనివాసరావు, ప్రణవి, చాందిని, కావేరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకొని పోస్ట్ ప్రొడక్షన్ జరుపుకుంటోంది. రమణ సంగీత సారథ్యం వహిస్తున్న ఈ చిత్రం ఇటీవల రీరికార్డింగ్ కూడా కంప్లీట్ చేసుకొంది. ఈ సందర్భంగా నిర్మాత ధరిమిశెట్టి సత్యేశ్వరి మాట్లాడుతూ.. వినోదానికి పెద్ద పీట వేస్తూ కాస్తంత సందేశాన్ని మిళితం చేసి మేము రూపొందిస్తున్న 'శ్రీనుగాడి ప్రేమ' చాలా బాగా వస్తోంది. ఇప్పుడొస్తున్న ప్రేమకథల్లో చాలా విభిన్నంగా, వైవిధ్యంగా ఉండే సినిమా ఇది. ఇందులో నటించే ప్రతి ఒక్కరికీ, పని చేసిన ప్రతి ఒక్కరికీ చాలా మంచి పేరు తీసుకొచ్చి, వారికి కెరీర్స్ ఏర్పరస్తుందనే నమ్మకం మాకుంది' అన్నారు.





అనసూయ అదరహో!

అనసూయ భరద్వాజ్ ఇద్దరు పిల్లల తల్లైనా ఇంకా గ్లామర్ డోస్‌ని ఏ మాత్రం తగ్గించలేదు. రియాలిటీ షో ద్వారానే కాకుండా సినిమాల్లో కూడా నటిస్తోంది. జబర్దస్త్‌తో పాపులారిటీని సంపాదించుకున్న అనసూయ సినిమాల్లో కూడా తనదైన శైలిలో నటిస్తూ అందరిని ఆకట్టుకుంటోంది. అంతే కాకుండా ప్రస్తుతం టాప్‌లో ఉన్న శ్రీముఖి – రష్మీ లాంటి సెక్సీ భామలకు గట్టి పోటీని ఇస్తోంది. మధ్య మధ్యలో ఫొటో షూట్స్ ఇస్తూ కుర్రకారును కలవరపెడుతోంది. అనసూయ రీసెంట్‌గా ఇచ్చిన ఒక ఫొటో షూట్ కూడా నెటిజన్స్‌ని చాలా ఆకట్టుకుంటోంది. సింపుల్‌గా చీరలో హోమ్లీగా కనిపిస్తున్నట్లే కనిపిస్తూనే ఈ అమ్మడు తనదైన శైలిలో దానికి గ్లామర్ టచ్ ఇచ్చేసింది!

సూర్య
హైదరాబాద్ శుక్రవారం 12 జనవరి 2018



వేధింపుల కేసు: బీజేపీ చీఫ్ కుమారుడికి బెయిల్

చండీగఢ్ : యువతిపై వేధింపుల కేసులో హర్యానా బీజేపీ అధ్యక్షుడు సుభాష్ బరాలా కుమారుడు వికాస్ బరాలాకు బెయిల్ మంజూరైంది. గతంలో కింది కోర్టులో నాలుగు సార్లు వికాస్ బెయిల్ పిటీషన్ కొట్టివేయగా, ఐదో ప్రయత్నంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టును ఆశ్రయించగా ఎట్టకేలకు బెయిల్ లభించింది. యువతి కారు అడ్డగింత, వేధింపులు, కిడ్నాప్ యత్నం కేసులో గత ఏడాది ఆగస్టు 9న వికాస్‌ను, అతడి స్నేహితుడు ఆశిష్ కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. మంగళవారం బాధితురాలు వర్ణికా కుందును బరాలా కౌన్సెల్ దాదాపు ఐదు గంటల పాటు కొన్ని వందల ప్రశ్నలు అడిగారు. అనంతరం రెండు రోజులకు గురువారం నిందితుడు వికాస్ బరాలాకు పంజాబ్, హర్యానాల ఉమ్మడి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గత ఏడాది ఆగస్టు 4న చండీగఢ్‌లోని సెక్టార్ 8లో వర్ణికా కుందు తన కారులో వెళుతుండగా మద్యం మత్తులో ఉన్న వికాస్ తన స్నేహితుడు ఆశిష్‌తో కలిసి తమ ఎస్‌యూవీ వాహనంతో 8 కిలో మీటర్లు అనుసరిస్తూ వెంబడించి వేధించారు. పోలీస్ హెల్ప్ లైన్‌కు కాల్ చేయగా వారు అక్కడికి చేరుకుంటుండగా వికాస్, ఆశిష్ తమ వాహనంలో అక్కడి నుంచి పరారయ్యారు. కాగా, ఆ మరుసటి రోజు రాత్రి జరిగిన వేధింపులు, కిడ్నాప్ యత్నం ఘటనను ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేయగా వైరల్ కావడంతో పోలీసులు రంగంలోకి దిగారు. నిందితులపై 354డీతో పాటు మోటారు వెహికల్ యాక్ట్‌లోని ఐపీసీ 185 సెక్షన్ కింద కేసులు నమోదు చేసి విచారణ చేపట్టి నిందితులను అరెస్ట్ చేశారు.

శుభలేఖపై ప్రభుత్వ లోగో

- 'పెళ్లన్నాక కాస్త వెరైటీ ఉండాలి తమ్ముడూ' అంటున్న ఎమ్మెల్యే పెళ్లి కొడుకు
- జ్వాలాపూర్ బీజేపీ ఎమ్మెల్యే వెరైటీ వెడ్డింగ్ కార్డ్
- ప్రభుత్వ లోగో ముద్రించి విమర్శలపాలవుతున్న శాసనసభ్యుడు
- తాను కూడా గవర్నమెంటేనన్న వైనం



హరిద్వార్ : 'పెళ్లంటే పందిళ్లు సందళ్లు తప్పెట్లు.. తాళాలు తలంబ్రాలూ' అన్నాడో కవి. పెళ్లంటే.. మూడు ముళ్లు.. ఏడు అడుగులు మాత్రమే కాదు, అంతకు మించి! అందుకనే జీవితంలో మరచిపోలేని విధంగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరు ఉవ్విళ్లూరుతారు. అయితే, అంతకు మించి ఘనంగా, వెరైటీగా చేసుకోవాలనుకున్నాడో శాసన సభ్యుడు. అందుకే తన పెళ్లి చిరకాలం గుర్తుండిపోయేలా పెళ్లి పత్రికపై ఏకంగా రాష్ట్ర ప్రభుత్వ లోగోనే ముద్రించేసి అధికారికం చేసుకున్నారు. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ జిల్లా జ్వాలాపూర్ నియోజవర్గ బీజేపీ ఎమ్మెల్యే సురేశ్ రాథోడ్‌కు పెళ్లి కుదిరింది. ఎమ్మెల్యే పెళ్లి అంటే మాటలా! వివాహ ఆహ్వాన పత్రికను బ్రహ్మాండంగా తయారు చేయించారు. అంతేనా? శుభలేఖ ఎడమ వైపు పైభాగంలో ఉత్తరాఖండ్ ప్రభుత్వ లోగోను ముద్రించారు. కింద తన పేరు వేయించుకున్నారు. ప్రభుత్వ లోగోను శుభలేఖపై వాడుకోవడంపై రాథోడ్ స్పందిస్తూ, తాను చేసింది నేరమేమీ కాదని సమర్థించుకున్నారు. ప్రభుత్వంలో తాను కూడా భాగమేనని పేర్కొన్న ఆయన, గతంలోనూ ఎంతో మంది ఇలా ప్రభుత్వ లోగోను అచ్చు వేయించుకున్నారని పేర్కొన్నారు. తనను విమర్శిస్తున్న వారు తానో పేద ఇంటి అమ్మాయిని పెళ్లి చేసుకోబోతున్న విషయాన్ని గుర్తెరగాలని హితవు పలికారు. నిజానికి ప్రభుత్వ చిహ్నాలను వ్యక్తిగతంగా ఉపయోగించుకోవడం నేరం. ఉపయోగించుకోవాలని ముచ్చటపడితే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అయితే, ఎమ్మెల్యే మాత్రం ప్రభుత్వ అనుమతి తీసుకోకుండానే ఇలా లోగోను అచ్చు వేయించడంతో విమర్శల పాలవుతున్నారు.

ఆర్మీ డే రిహార్సల్స్‌లో అపశ్రుతి



న్యూఢిల్లీ : ఆర్మీ డే ప్రదర్శనల కోసం జవాన్లు చేస్తున్న రిహార్సల్స్‌లో అపశ్రుతి చోటు చేసుకుంది. ఎఎల్‌హెచ్ ధ్రువ్ హెలికాప్టర్ మీది నుంచి తాడు సహాయంతో కిందకి దిగుతుండగా ఈ ప్రమాదం జరిగింది. తాడు ఒక్కసారిగా పట్టు కోల్పోవడంతో ముగ్గురు సైనికులు అదుపు తప్పి కిందపడ్డారు. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వారి ప్రాణాలకు ఎలాంటి ప్రమాదమూ లేదని, స్వల్పంగా గాయాలు అయ్యాయని డాక్టర్లు తెలిపారు. అయితే, ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో ఒకటి ఇంటర్నెట్‌లో ప్రత్యక్షమైంది. హెలికాప్టర్ మీది నుంచి సైనికులు కింద పడడం, మూడో సైనికుడు చాలా ఎత్తు నుంచి కిందపడడం ఈ వీడియోలో చూడవచ్చు. ఈ సంఘటన కారణాలపై విచారణ ప్రారంభించినట్లు తెలుస్తోంది. భారత ఆర్మీ మొదటి భారతీయ కమాండర్ ఇన్ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ కెఎం కరియప్ప బాధ్యతలు తీసుకున్న జ్ఞాపకంగా ప్రతి ఏడాది జనవరి 15న ఈ ఆర్మీ డే నిర్వహిస్తారు.

సంచలనం
పోర్న్ స్టార్‌తో వర్మ వీడియో




ముంబయి : విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరో సంచలనానికి సిద్ధమయ్యాడు. పోర్న్ స్టార్‌ను డైరెక్ట్ చేయాలన్న తన కలను ఎట్టకేలకు నెరవేర్చుకున్నాడు. ఓ ప్రముఖ పోర్న్ స్టార్‌తో ప్రత్యేక వీడియో చిత్రీకరించాడు. ఈ విషయాన్ని ట్విటర్ ద్వారా వర్మ తెలియజేశాడు. అడల్ట్ చిత్రాల్లో నటించే మియా మల్కోవా అనే నటిని పెట్టి గాడ్, సెక్స్ అండ్ ట్రూత్ పేరిట వర్మ వీడియోను తీశాడట. 'సన్నీ లియోన్‌తో చేసే అవకాశం దక్కకపోయినప్పటికీ మీతో చేసిన ఈ అనుభవాన్ని మాత్రం మరువలేను. మీకు కృతజ్ఞతలు' అని మియాను ఉద్దేశించి వర్మ వరుస ట్వీట్లు చేశాడు. 'నువ్వో అందమైన పెయింటింగ్. నేనో ఫ్రేమ్ మేకర్' అని వర్మ పేర్కొన్నాడు. ఇక వర్మ డైరెక్షన్‌లో యూరప్‌లో 'గాడ్ సెక్స్ అండ్ ట్రూత్' షూటింగ్ జరిగిందని నటి మియా మల్కోవా కూడా ట్వీట్ చేశారు. ఇండియన్ తెరపై సన్నీ లియోన్ తరువాత కనిపించబోయే శృంగార తారను తానేనని ఆమె పేర్కొంటూ వీడియోకు సంబంధించిన కొన్ని నగ్న ఫోటోలను పోస్టు చేశారు. ఈ చిత్రం ట్రైలర్‌ను ఈ నెల 16న విడుదల చేయబోతున్నట్లు వర్మ ప్రకటించడంతో అది ఎంత సెన్సేషన్ అవుతుందోనన్న చర్చ అప్పుడే మొదలైపోయింది.

కూతురిని ఒడిలో కూర్చోబెట్టుకుని లైవ్‌లో వార్తలు



ఇస్లామాబాద్ : టివి చానెల్‌లో న్యూస్ రీడర్‌గా పని చేస్తున్న ఓ యువతి తన కూతురిని ఒడిలో కూర్చోబెట్టుకుని లైవ్‌లో వార్తలు చదివిన ఘటన పాకిస్తాన్‌లోని సామా టీవీ స్టూడియోలో చోటు చేసుకుంది. ఇటీవల ఓ బాలికపై దుండగులు అత్యాచారం చేసి, దారుణంగా హత్య చేశారు. అనంతరం ఆమె మృతదేహాన్ని వీధుల్లో పడేశారు. అందుకు ఓ తల్లిగా నిరసన తెలుపుతూ న్యూస్ రీడర్ కిరణ్ నాజ్ లైవ్‌లో వార్తలు చదువుతూ బాలిక కిడ్నాప్ గురించి వివరించింది. ఈ రోజు తాను ఓ న్యూస్ రీడర్‌గా రాలేదని, ఓ బిడ్డకు తల్లిగా వచ్చానని వ్యాఖ్యానించింది. బాలికపై ఇంతటి క్రూరంగా ప్రవర్తించడంతో మానవత్వానికి అంతిమ సంస్కారాలు జరిగాయని చెబుతూ, ఇటువంటి కేసులను పోలీసులు ఎటువంటి పక్షపాతం లేకుండా దర్యాప్తు చేయాలని కోరింది.

డిస్టింక్షన్‌లో పాసైన అఫ్జల్ గురు కొడుకు



శ్రీనగర్ : పార్లమెంట్‌పై దాడి కేసులో మరణశిక్షకు గురైన అఫ్జల్ గురు తనయుడు గాలిబ్ గురు హైయర్ సెకండరీ స్కూల్ పరీక్షల్లో డిస్టింక్షన్‌లో పాసయ్యాడు. 2001లో పార్లమెంట్‌పై దాడి చేసిన కేసులో దోషిగా తేలిన అఫ్జల్ గురుకు 2013లో ఉరిశిక్ష విధించిన విషయం తెలిసిందే. కాగా అతని కుమారుడు 12వ తరగతి పరీక్షల్లో 88 శాతంతో ఉత్తీర్ణుడయ్యాడు. గాలిబ్ గురు పదో తరగతిలో కూడా 95 శాతం మార్కులు సాధించాడు. సోషల్ మీడియాలో గాలిబ్ గురుపై ప్రశంసల వర్షం కురుస్తున్నది. బారాముల్లా జిల్లాలోని సోపూర్ పట్టణంలో గల వారి నివాసాన్ని స్నేహితులు, కుటుంబ సభ్యులు సందర్శించి అభినందనలు తెలిపారు. జమ్ము కాశ్మీర్ బోర్డ్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, గడచిన నవంబర్‌లో జరిగిన పరీక్షలకు మొత్తం 55,163 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 33,893 మంది విద్యార్థులు పాసయ్యారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 61.44గా ఉంది. కాగా ఫలితాల్లో బాలుర కంటే బాలికలు పైచేయి సాధించారు. బాలిక ఉత్తీర్ణత శాతం 64.31 కాగా బాలుర ఉత్తీర్ణత 58.92 శాతంగా ఉంది.

ట్రాఫిక్ పోలీసును తోసేసి మహిళ వీరంగం!
సీసీ కెమెరాలో రికార్డు

లక్నో : ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో ఓ మహిళ వీరంగం సృష్టించింది. నో పార్కింగ్ ప్రాంతంలో కారును నిలిపి ఉంచడమే కాకుండా, ట్రాఫిక్ పోలీసులపై అనుచితంగా ప్రవర్తించింది. ఆ మహిళ నో పార్కింగ్ ప్రాంతంలో కారు ఉంచిందంటూ పోలీసులు ఆ కారును ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించాలనుకున్నారు. అయితే, కారుకు అడ్డంగా నిలబడ్డ ట్రాఫిక్ పోలీసును తోసేసి మరీ తన వెంట ఉన్న ఓ వ్యక్తి సాయంతో ఆ కారును తీసుకువెళ్లింది. పోలీసులపై దుర్భాషలాడింది. ఈ ఘటన అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డ్ అయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

రాజ్యాంగాన్ని నమ్మకపోతే మరి దేన్ని నమ్ముతారు?

- జమ్మూ కాశ్మీర్ ప్రజలకు సీఎం మెహబూబా ప్రశ్న
- రాజ్యాంగాన్ని విశ్వసించకపోతే రాష్ట్రాభివృద్ధికి ఆటంకం
- ఎన్నో అధికారాలు కలిగిన అసెంబ్లీ మనది
- ఆయుధాలు పట్టవద్దని యువతకు సీఎం హితవు



శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్ ప్రజలకు అర్థమయ్యే భాషలో, పాకిస్తాన్‌పై ఉన్న భ్రమలను తొలగించే విధంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ హితవు పలికారు. ఆయుధాలు పట్టవద్దని జమ్మూ కాశ్మీర్ యువతకు ఆమె పిలుపు ఇచ్చారు. జమ్మూ కాశ్మీర్ ప్రజలు ఏదైనా పొందాలంటే అది భారతదేశం నుంచి మాత్రమే సాధ్యమని, మరెక్కడి నుంచో రాదని అన్నారు. భారత రాజ్యాంగం పట్ల విశ్వాసం లేకపోతే రాష్ట్రాభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని వివరించే ప్రయత్నం చేశారు. జమ్మూ కాశ్మీర్ రాజ్యాంగాన్ని విశ్వసించకపోతే, భారత రాజ్యాంగాన్ని నమ్మకపోతే మరి దేన్ని నమ్ముతారు? అప్పుడు మీరు పొందేది ఏముంటుంది? ఏదైనా కావాలంటే ఎక్కడి నుంచి పొందుతారు? అని ఆమె ప్రశ్నలు కురిపించారు. 'దేశంలోనే ఎన్నో అధికారాలు కలిగిన అసెంబ్లీ మనది. ఇఎస్‌టి జమ్మూ కాశ్మీర్ మినహా దేశవ్యాప్తంగా ఒకేసారి అమలులోకి వచ్చింది. కానీ, ఇక్కడ మాత్రం అసెంబ్లీలో తగినంత అర్థవంతమైన చర్చ తరువాతే అమలు చేయడం జరిగింది' అని మెహబూబా చెప్పారు.

లాలూకు న్యాయమూర్తి మరో పంచ్!



పాట్నా : దాణా కుంభకోణం కేసులో బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు మూడున్నరేళ్ల జైలు శిక్ష పడిన సంగతి తెలిసిందే. కాగా, లాలూను కలవడానికి వారానికి కేవలం ముగ్గురే రావాలని సీబీఐ న్యాయమూర్తి శివపాల్ సింగ్ ఆదేశించారు. ఈ విషయం గురించి పునరాలోచించాల్సిందిగా బుధవారం లాలూ న్యాయమూర్తిని కోరారు. 'సంక్రాంతి పండుగ వస్తోంది. మా ఇంటిలో దహీ చుర్రా (స్వీట్)తో చాలా అట్టహాసంగా పండుగ జరుపుకుంటాం. నన్ను కలవడానికి వారంలో కేవలం ముగ్గురికే అనుమతిస్తున్నారు. ఈ విషయం గురించి మరోసారి ఆలోచించండి. ఆ అధికారం మీకు ఉంది' అని లాలూ న్యాయమూర్తితో అన్నారు. ఇందుకు న్యాయమూర్తి దీటుగా సమాధానమిస్తూ, 'ఆ దహీ చుర్రా నీకు అందేలా చూస్తాను. కానీ ముగ్గురు విజిటర్లకు మించి లోనికి అనుమతించేది లేదు' అని స్పష్టం చేశారు. ఇందుకు లాలూ 'నేను న్యాయవాదిని. సుప్రీం, హైకోర్టులలో న్యాయవాదిగా నా పేరు నమోదై ఉంది. నా ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని శిక్ష వేస్తానని చెప్పారు. కానీ మూడున్నరేళ్లు జైలు శిక్ష విధించారు' అని అన్నారు. దీనికి శివపాల్ సమాధానంగా, 'కానీ నువ్వు రిజిస్ట్రేషన్ నంబర్ సమర్పించలేదు. అందుకే నీకు మూడున్నరేళ్లు శిక్ష వేశాను' అని తెలిపారు. ఇంతకు ముందు కూడా లాలూ తనకు జైలులో చలిగా ఉందని చెప్పడంతో న్యాయమూర్తి చలేస్తే తబలా వాయించుకో అంటూ చురకలంటించిన విషయం తెలిసిందే. దాణా కుంభకోణంలో లాలూ జైలుకు వెళ్లడం ఇది ఎనిమిదో సారి. ప్రస్తుతం లాలూ ఝార్ఖండ్‌లోని హజారిబాగ్ ప్రాంతంలో ఉన్న ఓపెన్ జైలులో శిక్ష అనుభవిస్తున్నారు.

హాలీవుడ్ లైంగిక వేధింపుల నిర్మాతకు ఘోర అవమానం : చెంపదెబ్బలు

లాస్ ఏంజెలిస్ : దాదాపు 30 మంది నటీ మణులను లైంగికంగా వేధించిన హాలీవుడ్ నిర్మాత హార్వీ వీన్‌స్టీన్‌కు ఘోర అవమానం జరిగింది. ప్రస్తుతం రీహాబిలిటేషన్‌లో ఉన్న ఆయన మంగళవారం (9) రాత్రి సమయంలో అరిజోనాలో ఉన్న ప్యారడైజ్ రెస్టారెంట్‌కు భోజనం చేసేందుకు వచ్చారు. అక్కడ ఓ వ్యక్తి ఫోటో దిగాలని కోరాడు. అందుకు హార్వీ అంగీకరించకపోవడంతో అతని మీద రెండు సార్లు చేయి చేసుకున్నాడు. మహిళలను ఇబ్బంది పెట్టినందుకు ఈ శాస్తి అని ఆ వ్యక్తి అన్నాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఒకటి ఇంటర్నెట్‌లో ప్రత్యక్షమైంది. చెంప దెబ్బ కొట్టిన వ్యక్తి మరో వ్యక్తితో వీడియో తీయమని చెప్పడం, హార్వీతో వచ్చిన వేరే వ్యక్తి వీడియో తీస్తుండగా చేయి అడ్డం పెట్టడం, హార్వీని వాళ్లు బూతులు తిడుతుండడం ఇందులో చూడవచ్చు. ఈ వీడియోను మొదటిసారిగా టీఎంజెడ్ అనే వెబ్‌సైట్ విడుదల చేసింది. అయితే, హార్వీ ప్రతినిధులు దీనిపై స్పందిస్తూ, ఇందులో ఏమాత్రం వాస్తవం లేదని చెబుతుండడం గమనార్హం.

గుజరాత్ ఫార్ములాతోనే కర్నాటకలోకి
బిజెపి వ్యూహం



బెంగళూరు : గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల తుది ఘట్టంలో మతం ప్రాతిపదిక ఎన్నికల ప్రచారం చేయడం వల్ల ఫలితాలు కలసి వచ్చాయని భావిస్తున్న భారతీయ జనతా పార్టీ దక్షిణాదిలో అతి పెద్ద రాష్ట్రమైన కర్నాటకలో కాంగ్రెస్ నుంచి ప్రభుత్వాన్ని కైవసం చేసుకునేందుకు మతం ప్రాతిపదికన హిందూత్వ అస్త్రంతో ముందుకు వస్తోంది. అప్పుడే సంఘ్ పరివార్ సంస్థలు హిందూత్వ పేరిట వోట్ల సమీకరణకు కర్నాటక రాష్ట్రంలో తిష్ట వేశాయి. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా కర్నాటకలోకి అడుగు పెడుతూనే మతం ప్రాతిపదిక ప్రచారాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలో హిందువుల ప్రయోజనాలను పరిరక్షించడంలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య విఫలమయ్యారని, అసలు ఆయన హిందువే కాదని అమిత్ షా ఆరోపించారు. గో మాంసం గురించి మాట్లాడిన సిద్ధరామయ్య రాష్ట్రంలో గో మాంసాన్ని ఎందుకు నిషేధించడం లేదని యోగి ఆదిత్యనాథ్ ప్రశ్నించారు. ప్రతి అంశాన్ని హిందుత్వ వర్సెస్ ముస్లింలుగా చూసే సంఘ్ పరివార్ సంఘాలు రాష్ట్రంలో విద్వేషాలను రెచ్చగొడుతున్నాయి. ఫలితంగానే ఇటీవల మంగళూరులో మత ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. తాను ముస్లింలను ప్రేమిస్తానని 20 ఏళ్ల యువతి ఒకరు వ్యాఖ్యానించినందుకు హిందుత్వ శక్తులు ఆమెను తీవ్రంగా కొట్టాయి. ఆ అవమానాన్ని భరించలేక ఆమె ఆత్మహత్య చేసుకుంది. ఫలితంగా కర్నాటక ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అభివృద్ధి ఎజెండాను పక్కన పెట్టి మతం ప్రాతిపదికగానే ఎన్నికల ప్రచారంపై దృష్టి ఎక్కువ పెడితే ఎలాంటి పరిస్థితులు తలెత్తుతాయోనని రాష్ట్రానికి చెందిన బిజెపి నాయకులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అవినీతికి పాల్పడ్డ కేసులో నాలుగు వారాల్లో స్పందించాలి



న్యూఢిల్లీ : గతంలో జల విద్యుత్ ప్రాజెక్టుల ఆధునికీకరణ పనులు చేపట్టినప్పుడు ప్రస్తుత కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. అయితే, ఆయనను నిర్దోషి గా తేలుస్తూ కేరళ హైకోర్టు తీర్పు ఇచ్చి ఆయనకు ఊరట ఇచ్చింది. కాగా, ఈ కేసులో సుప్రీం కోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేయగా పినరయికి, మరి ఇద్దరు నిందితులకు దేశ అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో స్పందించాలని ఆదేశించింది. 1995లో సంకీర్ణ ప్రభుత్వంలో పినరయి విజయన్ విద్యుత్ శాఖ మంత్రిగా పని చేశారు. కెనడా కంపెనీ ఎస్ఎన్‌సీ- లావలీన్ కంపెనీకి అనుకూలంగా వ్యవహరించి, అవినీతికి పాల్పడ్డారని విజయన్‌పై ఆరోపణలు ఉన్నాయి.

సీబీఐ కోర్టులో లొంగిపోయిన శశికళ భర్త నటరాజన్



చెన్నై : బహిష్కృత అన్నా డీఎంకే జనరల్ సెక్రటరీ, తమిళనాడు దివంగత సీఎం జయలలిత సన్నిహితురాలు వీకే శశికళ భర్త ఎం. నటరాజన్ సీబీఐ కోర్టు ముందు లొంగిపోయారు. బ్రిటన్ నుంచి విలాసవంతమైన కారు దిగుమతికి సంబంధించి 1994లో సుంకం ఎగవేశారన్న కేసును ఆయన ఎదుర్కొంటున్నారు. గత విచారణలకు ఆయన హాజరు కాలేదు. ఆరోగ్యపరమైన కారణాలను చూపించి తప్పించుకు తిరుగుతున్నారు. ఇదే కేసులో చెన్నైలోని సీబీఐ ప్రత్యేక కోర్టు 2010లో నటరాజన్‌కు, మరిముగ్గురికి రెండేళ్ల జైలు శిక్ష విధించింది. గత నవంబర్‌లో మద్రాస్ హైకోర్టు ఈ తీర్పును సమర్థించింది. దీంతో ఆయన కోర్టు ముందు లొంగిపోయారు. 1994లో లెక్సస్ కారును దిగుమతి చేసుకున్న నటరాజన్ దాన్ని అప్పటికే వాడిన కారుగా పత్రాలను తారుమారు చేసి చూపించి పన్ను ఎగ్గొట్టారు.

హై స్పీడ్ ట్రైన్ డోర్ వద్ద నిలబడి నానా హంగామా చేసిన యువతి

- కదలడానికి సిద్ధంగా ఉన్న రైలు డోర్ వద్ద నిలబడ్డ యువతి
- తన భర్త వచ్చే వరకు రైలు స్టార్ట్ చేయవద్దని హల్‌చల్
- బలవంతంగా దింపేసి, చర్యలు తీసుకున్న రైల్వే అధికారులు
- తూర్పు చైనాలోని ఓ రైల్వే స్టేషన్‌లో ఘటన



బీజింగ్ : తూర్పు చైనాలోని ఓ రైల్వే స్టేషన్‌లో కదలడానికి సిద్ధంగా ఉన్న ఓ హై స్పీడ్ రైలు డోర్ వద్ద నిలబడి ఓ యువతి నానా హంగామా చేసింది. తన భర్త టిక్కెట్ కౌంటర్ దగ్గరే ఉన్నాడని ఆమె చెబుతూ, ట్రైన్‌ను అప్పుడే స్టార్ట్ చేయవద్దని కోరింది. రైల్వే అధికారులు ఆమె చర్యపై మండిపడ్డారు. రైల్వే స్టేషన్‌లో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించవద్దని ఆమెకు గట్టిగా చెప్పారు. ఒక్కరి కోసం వందలాది మంది ఎదురు చూడాలా అని నిలదీశారు. రైలులోకి వెళ్లాలని, లేదంటే రైలు దిగాలని సూచించారు. అయినప్పటికీ ఆమె వినిపించుకోలేదు. తన భర్త వచ్చే వరకు రైలును ఆపాల్సిందేనని, డోరు వేయడానికి వీలు లేదని డోరు పడకుండా అడ్డంగా నిలబడింది. చివరకు ఆమెను బలవంతంగా రైలు డోర్ నుంచి కిందకు దింపి తీసుకువెళ్లారు. ఆమె ప్రవర్తన కారణంగా రైలు కాస్త ఆలస్యంగా కదిలింది. ఆమెపై చర్యలు తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో అక్కడి సీసీ కెమెరాలకు చిక్కింది.

చెప్పుల్లో కెమెరా పెట్టి అమ్మాయిల ఫోటోలు తీసిన యువకుడు

- కేరళ కల్సోత్సవంలో పట్టుబడిన యువకుడు
- పదేపదే కాలు వైపుకి చూస్తుండడంతో అనుమానం
- ఇంత తెలివైన పని తమ కెరీర్‌లో చూడలేదన్న పోలీసులు



త్రిస్సూర్ : పైశాచిక బుద్ధికి టెక్నాలజీ తోడైతే ఎలా ఉంటుందో కేరళకు చెందిన ఓ యువకుడు చూపించాడు. అమ్మాయిల ఫోటోలను వారికి తెలియకుండా అశ్లీలంగా తీసేందుకు ఆ యువకుడు చేసిన పని చూసి పోలీసులే ఆశ్చర్యపోయారు. చెప్పులో సెల్ ఫోన్ పెట్టి, దాని కెమెరా ద్వారా అమ్మాయిల ఫోటోలను అసభ్య కోణంలో తీసేందుకు ప్రయత్నించిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. కేరళలోని త్రిస్సూర్‌లో జరుగుతున్న కేరళ కల్సోత్సవానికి వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. వారిలో బైజు కూడా ఉన్నాడు. ఇతడు పదే పదే కాళ్ల వైపు చూస్తుండడం, అమ్మాయిలు ఎక్కువగా ఉన్న చోట్ల తిరుగుతుండడం, కొన్ని సార్లు చెప్పులు అమ్మాయిలున్న చోట వదిలేసి, తను దూరంగా నిలబడి, అటు వైపే చూడడం చేస్తుండడంతో అక్కడ గస్తీ కాస్తున్న పోలీసులకు అనుమానం వచ్చి తమదైన శైలిలో విచారించారు. అప్పుడు బైజు చెప్పిన విషయం విని వారికి దిమ్మ తిరిగింది. తన కాలి చెప్పులో బైజు ఓ సెల్ ఫోన్‌ను ఉంచాడు. కెమెరా పైకి కనిపించేలా చెప్పు రంధ్రంలో దానిని ఇమిడ్చాడు. ఎవరైనా అనుకోకుండా తన కాలు తొక్కితే ఫోన్ పాడవకుండా ఉండేందుకు ఫోన్ చుట్టూ గట్టి స్టీల్ కవరింగ్ కూడా చేయించాడు. ఒకవేళ ఫోటోలు తీసే ఫోన్‌లో చార్జింగ్ అయిపోతే ప్రత్యామ్నాయంగా మరో ఫోన్‌ను సిద్ధంగా ఉంచుకున్నాడు. ఇంత తెలివిగా అమ్మాయిల ఫోటోలు తీసేందుకు బైజు చేసిన ప్రయత్నం చూసి అక్కడి పోలీసులు ఆశ్చర్యపోయారు. తమ కెరీర్‌లో ఇలాంటి పని చూడలేదని వారు చెప్పారు. పోలీసులు ఫోన్లు స్వాధీనం చేసుకుని బైజును అరెస్టు చేశారు.

బంధువు ఇంట్లో భోజనం చేసిన 9 మంది అనుమానాస్పద మృతి

లక్నో : ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలోని థాల్ ఖుర్ద్ గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది. బంధువు ఇంటికి భోజనానికి వెళ్లిన తొమ్మిది మంది వ్యక్తులు కడుపు నిండా తిని ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ తొమ్మిది మందిలో ఎనిమిది మంది అస్వస్థతకు గురై, ఒకరు గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోయారు. వారిని భోజనానికి పిలిచిన వ్యక్తి ఈ విషయాన్ని పోలీసులకు కూడా తెలపలేదు. ఆయన అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తుండగా ఈ విషయం గురించి పోలీసులకు అజ్ఞాత వ్యక్తి నుంచి సమాచారం అందింది. ఆ వ్యక్తే విషం పెట్టి హత్య చేశాడా అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. తొమ్మిది మంది మృతదేహాలను శవ పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

క్రికెట్.. ఓ బోరింగ్ గేమ్!

న్యూఢిల్లీ : క్రికెట్.. భారతదేశంతో పాటు చాలా దేశాల్లో ఈ క్రీడకు ఉండే క్రేజ్ అంతా ఇంతా కాదు. అలాంటిది ఓ సర్వేలో క్రికెట్ బోరింగ్ గేమ్‌ల జాబితాలో మూడో స్థానంలో నిలిచి ఆశ్చర్యపరిచింది. ఓ అంతర్జాతీయ ఇంటర్నెట్ బేస్డ్ మార్కెట్ రీసెర్చ్ అండ్ అనలిస్టిక్స్ సంస్థ చేపట్టిన తాజా అధ్యయంలో గోల్ఫ్, అమెరికన్ ఫుట్‌బాల్, క్రికెట్ మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. యువ్‌జీవోవీ అనే అధ్యయన సంస్థ తాజాగా ట్విటర్ ద్వారా ఏ క్రీడను చూసినప్పుడు బోర్‌గా ఫీలవుతారుఅన్న దానిపై సర్వే నిర్వహించింది. ఈ సర్వే గణాంకాలను పలువుర్ని ఆశ్చర్యపరిచాయి. అమెరికాలో ఫుట్‌బాల్‌కు, భారత్‌లో క్రికెట్‌కు ఉన్న క్రేజ్ తక్కువేం కాదు. కానీ, ఈ సర్వేలో 70 శాతం ఓట్లతో గోల్ఫ్ మొదటి స్థానంలో నిలవగా అమెరికన్ ఫుట్‌బాల్ (59), క్రికెట్ (59) ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. క్రికెట్ చూసే సమయంలో ఒక్కోసారి బోరింగ్‌గా ఫీలవుతాం లేదంటే ఒక్కోసారి ఆసక్తిగా ఎదురుచూస్తాం అన్న ఆప్షన్‌కు 17 శాతం ఓట్లు పడగా.. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తాం అన్న దానికి 22 శాతం ఓట్లు దక్కాయి. అథ్లెటిక్స్, టెన్నిస్, జిమ్నాస్టిక్స్ చూసేందుకు ఎక్కువమంది ఇష్టపడతారని ఈ అధ్యయనంలో తేలింది.



సెంచూరియన్‌లో భారత్ ప్రాక్టీస్



సెంచూరియన్ : ఆతిథ్య దక్షిణాఫ్రికాతో రెండో టెస్టు కోసం కోహ్లీ సేన కేప్‌టౌన్ నుంచి సెంచూరియన్ చేరుకుంది. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నిర్వహించిన ప్రాక్టీస్ సెషన్‌లో భారత ఆటగాళ్లు పాల్గొన్నారు. సెంచూరియన్‌లో నిర్వహించిన శిక్షణ శిబిరంలో కేప్‌టౌన్‌లో జరిగిన టెస్టులో ఆడని ఆటగాళ్లే ఎక్కువగా కనిపించారు. ఒక్క కోహ్లీ, పాండ్య, పుజారా తప్ప. దీంతో రెండో టెస్టులో కోహ్లీ కొన్ని మార్పులతోనే బరిలోకి దిగే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది.

జట్టులో జడేజా!

తొలి టెస్టు ప్రారంభానికి ముందు జ్వరంతో బాధపడిన రవీంద్ర జడేజా కోలుకున్నాడు. ఈ రోజు సాధనకు జడేజా కూడా హాజరవ్వడంతో అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకుని రెండో టెస్టుకు అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే రహానె, కేఎల్ రాహుల్, పాండ్య, పుజారా, కోహ్లీ కూడా సాధన చేసిన వారిలో ఉన్నారు.

మొదటి టెస్టు ఎంపిక సరిగా లేదంటూ పలువురు విమర్శలు చేయడంతో ఇప్పుడు రెండో టెస్టులో కోహ్లీ ఎవరికి తుది జట్టులో స్థానం కల్పిస్తాడన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. విదేశీ గడ్డలపై మంచి రికార్డున్న రహానెను తప్పించడం పట్ల దక్షిణాఫ్రికా సారథి డూప్లిసిస్‌తో పాటు ఎంతోమంది ఆశ్చర్యం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. శిఖర్ ధావన్‌ను తప్పించి కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకోవచ్చన్న ఊహాగానాలు వినపడుతున్నాయి. అలాగే రోహిత్ శర్మకు కోహ్లీ మరో అవకాశం ఇవ్వనున్నట్లు సమాచారం.





ద్రవిడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



న్యూఢిల్లీ : భారత మాజీ క్రికెటర్, ది వాల్ రాహుల్ ద్రవిడ్ ఈ రోజు 45వ పుట్టిన రోజు ఘనంగా జరుపుకున్నాడు. ఈ సందర్భంగా తాజా-మాజీ క్రికెటర్లు, అభిమానులు పెద్ద సంఖ్యలో ద్రవిడ్‌కు సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రాత్మక ఇన్నింగ్స్‌ల ద్వారా భారత్‌కు అద్భుతమైన విజయాలు అందించిన ద్రవిడ్‌కు సెహ్వాగ్.. స్పెషల్‌గా శుభాకాంక్షలు తెలిపాడు. మొదటి ఫొటో చైనా కోటను, రెండోది బైక్‌పై ద్రవిడ్ వెనుక కూర్చుని ఉన్న ఫొటో పోస్ట్‌చేసి వాటితో ద్రవిడ్‌ను పోల్చాడు. వెనుక కూర్చుంటే చాలు మన ప్రయాణం హాయిగా సాగిపోతుంది. హ్యాపీ బర్త్ డే ద్రవిడ్ అని సెహ్వాగ్ పేర్కొన్నాడు.

రహానె లేకపోవడం వాళ్లకు సంతోషమే



సెంచూరియన్ : దక్షిణాఫ్రికా పర్యటనలో ఆరంభ కేప్‌టౌన్ టెస్టులో స్పెషలిస్ట్ బ్యాట్స్‌మన్ అజింక్య రహానెను బెంచ్‌కే పరిమితం చేయడం కఠినమైన నిర్ణయమని మాజీ పేసర్ అలన్ డొనాల్డ్ అభిప్రాయపడ్డారు. టీమిండియా తుది జట్టులో అతడికి స్థానం లేకపోవడంతో ఆతిథ్య సఫారీ ఆటగాళ్లు ఎంతో సంతోషించి ఉంటారని అన్నారు. ఎందుకంటే భారత్ తరఫున ఇటీవలి కాలంలో విదేశాల్లో రాణించిన వారిలో రహానెనే అత్యుత్తమ బ్యాట్స్‌మన్. రహానె, రాహుల్‌ను కాదని ధావన్, రోహిత్‌శర్మను తొలి టెస్టుకు ఎంపికచేయడంపై చాలామంది ఆశ్చర్యంవ్యక్తం చేయడంతో పాటు విమర్శలు చేస్తున్నారు. ఈనేపథ్యంలో తదుపరి టెస్టు కోసం కోహ్లీసేన చేయాల్సిన మార్పులపై అలన్ పలు సూచనలు చేశారు. వాస్తవానికి రహానెను తొలి టెస్టుకు దూరంగా ఉంచడం కఠిన నిర్ణయమే. చివరిసారిగా ఇక్కడ పర్యటించినప్పుడు అతడు గొప్పగా రాణించాడు. నా దృష్టిలో, జట్టును స్థిరంగా నడిపించేవాళ్లలో రహానె సరైనోడు. అతనొక నమ్మకమైన, బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించే ఆటగాడు. రహానె బెంచ్‌కే పరిమితమై మైదానంలో తమ ఆటగాళ్ల కోసం డ్రింక్స్ తీసుకురావడం చూసి సఫారీ ఆటగాళ్లు ఆశ్చర్యపోయి ఉంటారు. వాళ్లు మాత్రమే కాదు మీరు కూడా అలానే వూహించి ఉంటారు. అతడు అంత ర్జాతీయస్థాయి బ్యాట్స్‌మన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. మరోవైపు శిఖర్‌ధావన్ దుకుడుగా ఆడే ఓపెనర్. ఒక వేళ అతన్ని దూరం పెట్టాలని టీమిం డియా భావిస్తే ఆ నిర్ణయం తమకు లాభమేనని దక్షిణాఫ్రికా సంబరపడిపోతుం దనడంలో కూడా ఎలాంటి ఆశ్చర్యంలేదు. ధాటిగా ఆడటంలో శిఖర్ నిఖార్స యిన ఓపెనర్ అతని ఎటాకింగ్ ఆటతో బౌలర్లు తమ లైన్ అండ్ లెంగ్త్‌లో వైవిధ్యం ప్రదర్శించాల్సి వస్తుందని అలన్ వివరించారు.

ప్రపంచకప్ కామెంటరీ ప్యానెల్‌లో గంగూలీ




దుబాయ్ : భారత మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీకి అరుదైన అవకాశం దక్కింది. ఈ నెల 13 నుంచి న్యూజి లాండ్ వేదికగా అండర్-19 ప్రపంచ కప్ పోటీలు జరగనున్నాయి. ఈ టో ర్నీకి కామెంటేటర్ బాధ్యతలు నిర్వహించే వారి జాబితాను ఐసీసీ తాజాగా విడుదల చేసింది. 14మందితో కూడి న జాబితాలో భారత్‌కు చెందిన మాజీ క్రికెటర్లు సౌరభ్ గంగూలీ, అంజుమ్ చోప్రా చోటు దక్కించుకున్నారు. గం గూలీ, అంజుమ్ చోప్రా ఇప్పటికే అప్పుడప్పుడూ కామెంటేటర్ బాధ్యత లు నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. వీరితో పాటు ఆస్ట్రేలియా, శ్రీలంక తది తర దేశాలకు చెందిన మాజీ క్రికెటర్లు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు.

కామెంటరీ ప్యానెల్‌లో చోటు దక్కించుకున్న వారి జాబితా

- ★ సౌరభ్ గంగూలీ(ఇండియా)
- ★ అంజుమ్ చోప్రా(ఇండియా)
- ★ టామ్ మూడీ (ఆస్ట్రేలియా)
- ★ ఇయాన్ బిషప్(వెస్టిండీస్)
- ★ సైమన్ డౌల్(న్యూజిలాండ్)
- ★ డానీ మారిసన్(న్యూజిలాండ్)
- ★ హెచ్‌డీ అకర్మన్(దక్షిణాఫ్రికా)
- ★ రాబ్ కీ(ఇంగ్లాండ్)
- ★ నిక్ నైట్(ఇంగ్లాండ్)
- ★ మార్క్ బుచర్(ఇంగ్లాండ్)
- ★ గ్రాంట్ ఇలియత (న్యూజిలాండ్)
- ★ క్రిస్ హారిస్(న్యూజిలాండ్)
- ★ రసూల్ ఆర్నాల్డ్(శ్రీలంక)
- ★ అలాన్ విలకిన్స్(ఇంగ్లాండ్)

ఈ నెల 13 నుంచి ప్రారంభం కానున్న టోర్నీ ఫిబ్రవరి 3తో ముగియనుంది. పృథ్వీ షా నాయకత్వంలోని భారత జట్టు ఈ టోర్నీలో బరిలోకి దిగనుంది. రెండు రోజుల క్రితం దక్షిణాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.



కోహ్లీ బ్యాట్ ఝుళిపిస్తేనే...

టెస్టు సీరీస్‌లో భారత్ విజయం సాధ్యం

సెంచూరియన్ : ఆతిథ్య దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న టెస్టు సిరీస్‌లో భారత్ విజయం సాధించాలంటే ఆ జట్టు సారథి విరాట్ కోహ్లీ పరుగులు చేయక తప్పదని అంటున్నాడు దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్, జింబాబ్వే బ్యాటింగ్ కోచ్ లాన్స్ క్లూసెనర్. సెంచూరియన్‌లో ఇరు జట్ల మధ్య శనివారం రెండో టెస్టు ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో క్లూసెనర్ మాట్లాడుతూ.. కేప్‌టౌన్ టెస్టులో భారత పరుగుల యంత్రం విరాట్ కోహ్లీ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 33 పరుగులు చేశాడు. అతనితో పాటు మిగతా బ్యాట్స్‌మెన్లు పూర్తిగా విఫలమయ్యారు. తదుపరి రెండు టెస్టులో భారత్ విజయం సాధించాలంటే కోహ్లీ పరుగులు చేయక తప్పదు. కోహ్లీ పరుగులు చేయలేకపోతే మిగతా జట్టు సభ్యుల్లో ఆందోళన మొదలౌతుంది. జట్టులో గొప్ప ఆటగాడే పరుగులు చేయలేకపోయాడు.. ఇక మేమేం చేస్తాం అన్న ఆలోచన వారి మెదడులో తిరుగుతుంది. ఈ కారణంతోనే వారు ఆడలేకపోతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని కోహ్లీ మిగతా రెండు టెస్టుల్లో జట్టును ముందుకు నడిపించాల్సి ఉంది. ఇందులో కోహ్లీ విజయం సాధిస్తాడన్న నమ్మకం నాకుంది అని క్లూసెనర్ తెలిపాడు.

13న జల క్రీడల అకాడమీకి శంకుస్థాపన

విజయవాడ, సూర్య బ్యూరో : పడవల పోటీల సందర్భంగా నాగాయలంక పుష్కరఘాట్ సమీపంలో జలక్రీడల అకాడమీకి ఈ నెల 13వ తేదీ ఉదయం 9 గంటలకు శంకుస్థాపన జరగనుంది. ఈ విషయాన్ని శాప్ డీఈఈ స్వామి, టెక్నికల్ అడ్వయిజర్ వాసుదేవరావు తెలిపారు. వారు స్థానిక నాయకులతో కలిసి అకాడమీకి అధికారులు కేటాయించిన స్థలాన్ని పరిశీలించి శంకుస్థాపన ఏర్పాట్లపై చర్చించారు. డీఈఈ మాట్లాడుతూ నాగాయలంకలో జలక్రీడల అకాడమీకి ప్రభుత్వ నిధులు మంజూరు చేసిందన్నారు. అకాడమీని మంత్రులు, జిల్లా అధికారులతో శంకు స్థాపన చేయిస్తామన్నారు. అనంతరం రెండు ఈవెంట్లలో క్రీడా విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ మండవ బాలవర్ధిరావు, మత్స్యకార నాయకులు తిరుమలశెట్టి మస్తానరావు, లంకే శ్రీనివాస ప్రసాద్, తలశిల శివ రామకృష్ణ, బోయపాటి రాము తదితరులు పాల్గొన్నారు.

13, 14 తేదీల్లో పడవల పోటీలు

కృష్ణా జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ, సూర్య బ్యూరో : తెలుగు సంస్కృతి ప్రతిబింబించే విధంగా ఈ నెల 13, 14 తేదీలలో నాగాయలంకలో పడవల పోటీలు నిర్వహించనున్నట్టు కలెక్టర్ లక్ష్మీకాంతం చెప్పారు. క్యాంప్ కార్యాలయంలో ఆయన పడవల పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. మహిళల క్రీడల పోటీలలో ముగ్గుల పోటీలు, లెమన్ అండ్ స్పూన్, టగ్ ఆఫ్ వార్, భోగి మంటలు, మ్యూజికల్ ఛైర్, డార్జ్ బాల్, పాస్ ది బాల్ ఉంటాయన్నారు. సంగీత కార్యక్రమాలలో భాగంగా ప్రముఖ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్ కచేరి ఉంటుందన్నారు. వర్ధమాన గాయని, గాయకులు మాళవిక, ఉష, ధనుంజయ్‌లు పాల్గొంటారని తెలిపారు.

టీ-20 సౌత్ లీగ్ పోటీల్లో గందరగోళం

మ్యాచ్‌ను ఆపేయాలని నిరసన

విశాఖపట్నం, సూర్యబ్యూరో: నగరంలోని వైఎస్ఆర్ స్టేడియం వేదికగా జరుగుతున్న సైయ్యద్ ముస్తాక్ అలీ టీ-20 సౌత్ లీగ్ పోటీల్లో గందరగోళ వాతావరణం నెలకొంది. గురువారం మధ్యాహ్నం ఆంధ్ర, కేరళ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌ను హైదరాబాద్ జట్టు ఆటగాళ్లు అడ్డుకున్నారు. పిచ్‌పైకి వచ్చి మ్యాచ్ నిలిపివేయాలంటూ నిరసన తెలిపారు. అంపైర్ తప్పుడు నిర్ణయం వల్లే ఉదయం కర్ణాటకతో జరిగిన మ్యాచ్‌లో తమ జట్టు ఓడిపోయిందంటూ హైదరాబాద్ ఆటగాళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే మ్యాచ్ నిర్వహకులు కలగజేసుకొని హైదరాబాద్ జట్టు సభ్యులను నచ్చజెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది.

యూకీ, రామ్‌కుమార్ ముందంజ



మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్ స్లామ్ టెన్నిస్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్‌లో భారత క్రీడాకారులు యూకీ బాంబ్రీ, రామ్‌కుమార్ రామనాథన్ శుభారంభం చేశారు. మెల్‌బోర్న్‌లో బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో యూకీ 16, 63, 64తో బ్రాడ్లీ షునెర్ (కెనడా)పై, రామ్‌కుమార్ 67 (8/10), 76 (7/3), 62తో బ్రాడ్లీ క్లాన్ (అమెరికా)పై గెలిచారు. భారత్‌కే చెందిన ప్రజ్నేశ్ గుణేశ్వరన్ 61, 16, 26తో తొబియాస్ కామ్కే (జర్మనీ) చేతిలో... సుమీత్ నాగ ల్ 67 (5/7), 63, 36తో గియానెస్సి (ఇటలీ) చేతిలో ఓడిపోయారు.

లాజిక్ లేదు... మ్యాజిక్ శూన్యం!

- అభిమానులను నిరాశపరచిన అజ్ఞాతవాసి
- త్రివిక్రమ్‌పై ఎడతెగని విమర్శల వర్షం
- స్క్రిప్ట్‌లో పవన్ కళ్యాణ్ వేలు పెట్టడంతోనే?
- నైజాం డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజుకు టెన్షన్?
- పవన్ రాజకీయ జీవితంపై అజ్ఞాతవాసి ప్రభావం
- దురదృష్టం కొద్దీ ఈ కథ నాకు బాగా తెలిసిందే!
- వ్యాఖ్యానించిన ఫ్రెంచి దర్శకుడు జరోమ్ సల్
- కామెడీ కథనంతో చికాకుపెట్టారని కత్తి మహేష్ వ్యాఖ్య

హైదరాబాద్ : హీరో పవన్ కల్యాణ్- త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వచ్చిన అజ్ఞాతవాసి సినిమా ప్రేక్షకులను, అభిమానులను తీవ్రంగా నిరాశపరిచిందనడంలో సందేహం లేదు కొంతమంది పవన్ అభిమానులు హాల్ లోనే కన్నీళ్లు పెట్టుకున్నారట. అంతేకాదు త్రివిక్రమ్ సినిమాని చెడగొట్టాడు..పక్కనే ఉంటూ త్రివిక్రమ్ ఇలా చేయడం ఏమిటి అంటూ ఫ్యాన్స్ నోటికొచ్చిన పదాలు త్రివిక్రమ్ పై ప్రయోగిస్తున్నారు త్రివిక్రమ్ తీసిన గత సినిమాలకు అజ్ఞాతవాసి సినిమాకు చాలా వ్యత్యాసం కనబడుతోంది. అంటున్నారు. అందరి టార్గెట్ ఈ సినిమా లో త్రివిక్రంపైనే ఉంది పవన్ కళ్యాణ్ విశ్వరూపం చూపిస్తాను అన్న వాడు..పవన్ ని నిలువునా ముంచేశాడు అంటున్నారు. అయితే సినిమాలో త్రివిక్రమ్ తాలూకు షేడ్ ఎక్కడా కనిపించలేదు. అలాంటి పవన్‌తో తిక్క తిక్క వేషాలు వేయించడం ఎంతవరకూ సమంజసం అల్లరి వేషాలు వేయించడం, అమ్మాయిలా ఫోన్లో మాట్లాడించడం ఇలా అన్నీ ఓవర్‌గా అనిపిస్తున్నాయి. సినిమా చూసే సగటు ప్రేక్షకుడికే ఇవి అర్థం అయ్యినపుడు..సినిమాని కాచి వడపోసే వాళ్ళకి ఎందుకు అర్థం కాదు అంటున్నారు..అయితే త్రివిక్రమ్ వర్గం మాత్రం ఈ ఫ్లాప్ ఎఫెక్ట్ అంతా పవన్ కళ్యాణ్ దే అంటున్నారు. ఖచ్చితంగా ఈ సినిమా స్క్రిప్ట్‌లో పవన్ కళ్యాణ్ వేలు పెట్టాడు అని అంటున్నారు. ఎందుకంటే త్రివిక్రమ్‌కి సినిమా మీద ఉన్న అంచనాలు, తన కథలో దమ్ము అన్నీ తెలుసు..అయితే పవన్ కళ్యాణ్ మధ్యలో వేలు పెట్టి సినిమాని చెడగొట్టి త్రివిక్రమ్‌కి చెడ్డ పేరు తెచ్చాడు అంటున్నారు. ఏది ఏమైనా త్రివిక్రమ్ పవన్ ఇద్దరు ఎంతో మంది అభిమానులని నిరాశపరిచారు అనేది మాత్రం వాస్తవం. ఇదిలావుండగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తాజా సినిమా అజ్ఞాతవాసి కలెక్షన్లపై ట్రేడ్ ఎనలిస్టుల విశ్లేషణలు పరిపరి విధాలుగా సాగుతున్నాయి. ఈ సినిమా విడుదలతో మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రధానంగా క్రిటికల్ రివ్యూలను ఎదుర్కొంటోంది. త్రివిక్రమ్ మ్యాజిక్ పూర్తిగా మిస్ అయ్యింది, అన్నీ ఉండి కూడా సరైన సినిమా తీయాలేకపోయారు.. అనే విశ్లేషణలు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే.. ఓపెనింగ్స్ పై వీటి ప్రభావం ఏమీ లేదు. తొలి రోజు ఈ సినిమా ఇటు తెలుగు రాష్ట్రాల్లో, అటు ఓవర్సీస్ లోని తెలుగు వారి మధ్య భారీ వసూళ్లనే సాధించుకుంది. అయితే రేపటి నుంచి మరిన్ని సినిమాలు రంగంలోకి దిగుతున్నాయి. అటు బాలయ్య జై సింహా, అనువాద సినిమా గ్యాంగ్‌లు రేపు విడుదల కానున్నాయి. ఇక ఆ తర్వాత రంగులరాట్నం ఉండనే ఉంది. ఈ నేపథ్యంలో రేపటి నుంచి కథ ఎలా ఉంటుందో ఇప్పుడప్పుడే చెప్పలేని పరిస్థితి. అజ్ఞాతవాసి కలెక్షన్ల విషయానికి వస్తే.. ప్రీ రిలీజ్ బిజినెస్ ను భారీ స్థాయిలో చేసుకున్న ఈ సినిమాకు కొన్ని ప్రాంతాల్లో కొన్ని అవాంతరాలు తప్పడం లేదనే మాట వినిపిస్తోంది. ప్రత్యేకించి నైజాం విషయంలోనే ఇలాంటి విశ్లేషణలు వినిపిస్తున్నాయి. నైజాంలో ఈ సినిమాను ప్రముఖ నిర్మాత దిల్ రాజు డిస్ట్రిబ్యూట్ చేశారు. భారీ ఎత్తున దాదాపు ముప్పై కోట్ల రూపాయల వరకూ వెచ్చింది ఈ సినిమాను కొనుగోలు చేశారట ఆయన. అయితే.. తెలంగాణలో ఈ సినిమా జోష్ అంతగా కనిపించడం లేదు. ప్రత్యేకించి ప్రీమియర్ షోలకు ప్రభుత్వం నుంచి పరిమితులు రాకపోవడం, అలాగే అదనపు షోలకూ ఛాన్సులు లేకపోవడం, టికెట్ ధరను పెంచుకోవడానికి కూడా ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోవడం.. వంటి రీజన్లు అజ్ఞాతవాసి వసూళ్లపై ప్రభావం చూపిస్తున్నాయనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. నైజాంలో ఈ సినిమా ఫస్ట్ డేకి ఐదున్నర కోట్ల రూపాయల మొత్తాన్ని రాబట్టిందని.. ఇంకా రాబట్టుకోవాల్సింది చాలా ఉందని.. మరోవైపు పోటీలోకి వస్తున్న ఇతర సినిమాలతో ఇక్కడ డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజుకు టెన్షన్ మొదలవుతోందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి ట్రేడ్ పండితుల నుంచి. పవన్ కల్యాణ్ సినిమా అజ్ఞాతవాసి నెగిటివ్ టాక్ ను ఎదుర్కొంటోంది. సినిమా అంచనాలను అందుకోలేకపోయింది. 120 కోట్ల రూపాయల ప్రీరిలీజ్ మార్కెట్ ను చేసిన ఈ సినిమా ఆ రేంజ్ ను అందుకోవడం కష్టమే అని స్పష్టం అవుతోంది. సినిమా ఆఖరికి అభిమానులను కూడా అలరించలేదని స్పష్టం అవుతోంది. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ కు వరసగా మూడో ఫ్లాప్ ఎదురయినట్టే. రెండేళ్ల కిందట వచ్చిన సర్దార్ గబ్బర్ సింగ్, ఆ తర్వాత వచ్చిన కాటమరాయుడు, ఇప్పుడు వచ్చిన అజ్ఞాతవాసి వరసగా మూడూ కోట్ల రూపాయల సొమ్ములను లాస్ అయ్యాయి. ఇప్పటికీ సర్దార్ గబ్బర్ సింగ్ డిస్ట్రిబ్యూటర్లు బాధితులుగానే ఉన్నారు. ఇక కాటమరాయుడు బాధితులు మరోవైపు, ఇప్పుడు అంతిమంగా ఎంత లాస్ మిగులుతుంది? అనేది ప్రశ్నార్థకం. మరి పవన్ రాజకీయం అంతా సినీ అభిమానాన్ని పునాదిగా వేసుకుని నిర్మించుకున్న కోట.. ఇప్పుడు వరసగా సినిమాలన్నీ పోతుండటంతో పవన్ రాజకీయంపై కూడా ఈ ప్రభావం గట్టిగా పడే అవకాశాలు లేకపోలేదు. ఈ సినిమా ఒక ఇంగ్లీష్ మూవీ కాపీ అని డిసెంబర్‌లోనే పలు వార్తలు వచ్చాయి. కాగా ఇప్పుడు వాటికి ఊతమిస్తున్నట్లు ఫ్రెంచ్ మూవీ దర్శకుడు ట్విట్టర్ వేదికగా ప్రశ్నిస్తున్నాడు కొన్ని సీన్లు కాపీ చేశారనో కొన్ని ట్యూన్లు దించారనో ఆరోపణలు, విమర్శలు సాధారణంగా వస్తుంటాయి. అదీ కొందరు ప్రేక్షకులు మాత్రమే ఇలా ఆరోపణలు చేస్తుంటారు. కానీ అజ్ఞాతవాసి విషయంలో జరుగుతోంది వేరు. ఏకంగా ఒక సినిమా దర్శకుడే ఆ అర్థం వచ్చేలా మాట్లాడారు. అయితే ఆ దర్శకుడు ఎవరో కాదు జరోమ్ సల్.. ఫ్రెంచి దర్శకుడు. ఆయన తీసిన సినిమా లార్గో వించ్. 2008 డిసెంబర్ 17వ తేదీన ఫ్రెంచ్, ఇంగ్లీషు భాషల్లో ఇది విడుదలైంది. గత ఏడాది డిసెంబర్లోనే అజ్ఞాతవాసి సినిమా కాపీ అన్న ఆరోపణలు ప్రారంభమయ్యాయి. విడుదలకు ముందే ఈ వివాదంపై జరోమ్ స్పందించారు. తాను ఇంగ్లీష్ సబ్ టైటిల్స్ సహాయంతో అజ్ఞాతవాసి ట్రైలర్ చూశానని, తప్పకుండా సినిమా చూస్తానని ట్వీట్ చేశారు. నేను తప్పకుండా టికెట్ కొంటాను.. సినిమా టికెట్ కంటే ముందు విమానం టికెట్ అంటూ ఆ సమయంలో ఆయన ట్వీట్ చేశారు. ఇది అనేక సందేహాలను రేకెత్తించింది. ఆ తరువాత బుధవారం (జనవరి 10న) విడుదలైన అజ్ఞాతవాసి సినిమాను చూసినట్లు జరోమ్ ట్వీట్ చేశారు. పారిస్ నగరంలోని లా బ్రడే థియేటర్‌లో జనవరి 10వ తేదీన ఈ సినిమా చూసినట్లు, టికెట్‌ను ఫొటో తీసి ట్వీట్ చేశారు. (థియేటర్‌లో) గొప్ప వాతావరణం.. ప్రేక్షకులకు కృతజ్ఞతలు. సినిమాను బాగా ఇష్టపడేవాడినే.. దురదృష్టం కొద్దీ ఈ కథ నాకు బాగా తెలిసిందే అని ట్వీట్‌లో పేర్కొన్నారు. ఫిలిం క్రిటిక్ కత్తి మహేష్ ఈ సినిమాపై ట్విట్టర్ ద్వారా స్పందించారు. సీరియస్‌గా ఉన్న కథకి కామెడీ కథనంతో చికాకుపెట్టారని మహేష్ అన్నారు. సినిమాను అపహాస్యం చేసిన చిత్రం అజ్ఞాతవాసి అని తెలిపారు. పవన్ కల్యాణ్, త్రివిక్రమ్ కాంబినేషన్లో వచ్చిన అత్యంత దారుణమైన సినిమా ఇది అంటూ విమర్శించారు. రిస్క్ చేసి చూస్తే టైమేమో (ఈ సినిమాలో ఓ పాట ఈ ట్యూన్ లో ఉంది) అంటూ కామెంట్ చేశారు. ఇప్పటికే హైపర్ ఆది, కోన వెంకట్ కత్తికి దిమ్మతిరిగే కౌంటరిచ్చిన విషయం తెలిసిందే.





PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·